*సంపాదకీయం:*

**నిజమైన వాగ్దానము నలువైపుల నుండి ప్రకాశించును.**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతపై ఎంత సంభాషించినను తక్కువే అవుతుంది. నేడు కూడ ప్రపంచపు ఒక భాగము, అధికులతో కూడిన ఒక వర్గము వారి (అ)ని విశ్వసించు భాగ్యమును కోల్పోయినది. ఇందుకు బాధ పడవలసిన పని లేదు. సాక్ష్యాలతో, ఆరాధాలతో మనం ప్రపంచాన్ని ఎప్పుడో జయించాము. గత 125 సంవత్సరాలుగా ఈ విజయ ప్రాంతం మన ఆధినంలోనే ఉన్నది, ఇకపై కూడ ఎల్లప్పుడు మన వద్దనే ఉండును. ఇక సంఖ్యాపరమైన విజయమును చూసినచో అది కూడ దూరంగా లేదు. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంఖ్యా పరమైన జమాఅత్ విజయమును గూర్చి కూడ భవిష్యవాణి చేశారు. వారిట్లనిరి. అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను అన్ని దేశాలలో వ్యాపింపజేయును. ఆధారాలు, నిదర్శనాల దృష్ట్యా అందరిపై విజయమును ప్రసాదించును. ఆధారాలు, నిదర్శనాల విజయం నేను ముందుగా తెల్పినట్లు నేడు కూడ మన ఆధినంలోనే ఉన్నది. అదే విధముగా సంఖ్యపరమైన విజయం ఎప్పుడు సిద్దిస్తుంది? అని సమయం, ప్రామాణికంను చూసినచో ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా భవిష్యవాణి చేసిరి. వారిట్లనిరి:

" నేటి నుండి మూడవ శతాబ్దం పూర్తి గాకముందే ఏసుక్రీస్తు కోసం ఎదురుచూసే ముసల్మానులు, క్రైస్తవులు పూర్తిగా నిరాశ, నిస్పృహ చెంది, వారి అసత్య సిద్దాంతమును వదలివేయుదురు. ప్రపంచములో ఒకే ధర్మముండును, ఒక మార్గదర్శకుడు ఉండును. నేను విత్తడం కోసం వచ్చాను, కావున నా హస్తాల ద్వారా విత్తడం జరిగింది. ఇకపై అది పెరుగును, పుష్పములు వచ్చును, ఫలము లిచ్చును. దానిని అడ్డుకునేవారు ఎవరు లేరు." (తజ్‌కురతు ష్షహాదతైన్, రూహానీ ఖజాయిన్ సంపుటి20, పుట 67).

తజ్‌కురతు ష్షహాదతైన్‌ను 1903లో రచించారు, ఈ భవిష్యవాణి చేసి నేటికి 115 సంవత్సరాలు గడిచినది. మూడవ శతాబ్దం పూర్తి అవడానికి 185 సంవత్సరాలు మిగిలియున్నవి. 185 సంవత్సరాల తరువాత ప్రపంచము మొత్తంమీద అహ్మదియ్యత్ విజయము సాధించును. అల్లాహ్ కోరుకున్నచో అంతకన్న తక్కువ సమయంలో కూడ అహ్మదియ్యత్ ప్రపంచముపై విజయం సాధించవచ్చును. ఇలా జరుగునని మనం అల్లాహ్‌పై నమ్మకాన్ని కల్గి యున్నాము, ఓ అల్లాహ్! అతి తొందరలో ఇస్లాం, అహ్మదియ్యత్‌కు విజయంను ప్రసాదించుము. (ఆమీన్).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనపు ఆధారాలు అనేకముగా ఉన్నాయి. మేము వాటిలో నుండి వేటిని ప్రస్తావించాలి, వేటిని ప్రస్తావించకూడదు. ఏ కోణంలో చూసిన మనపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత బహిర్గతమగును. ఖాదియాన్ అనబడే ఒక చిన్న గ్రామము నుండి వెలువడిన ఒక చిన్న పిలుపు నేడు ప్రపంచములోని 212 దేశాలలో మారుమ్రోగుతుంది. ప్రపంచము నేడు జమాఅత్‌ను గుర్తిస్తుంది. పైగా ఎంతో గౌరవ, మర్యాదలనిస్తుంది. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బిన్రస్రిహిల్ అజీజ్ వివిధ దేశాల పార్లమెంటు సభలలో ఇస్లాం యొక్క మహత్తరమైన, శాంతి ప్రదమైన బోధనలను పరిచయం చేస్తూ ప్రసంగిస్తున్నారు. ప్రపంచము వారిని శాంతిదూతగా గుర్తిస్తుంది. నేడు ప్రపంచానికి వారి నాయకత్వం, వారి బోధనలు, వారి మార్గదర్శకం కావాలని అంగీకరిస్తున్నారు.

హుజూర్ అన్వర్ అక్టోబర్ 2018లో అమెరికా మరియు గోయిటేమాలాలో పర్యటించారు. దివి. 21 అక్టోబర్ 2018, ఆదివారం రోజు హుజూర్ వాషింగ్‌టన్ నుండి హ్యూస్టన్‌కు ప్రయాణించిరి. 2:35 నిమిషాలకు యునెటైడ్ ఎయిర్ లైన్ విమానం యుఏ484 వాషింగ్‌టన్ దుల్లాస్ విమానశ్రయం నుండి హ్యూస్టెన్‌లో గల జార్జిబుష్ అంతర్జాతీయ విమానశ్రయం వైపు ప్రయాణించినది. గగనతలంలోకి ఎగిరిన కొద్ది సేపటికే పైలెట్ కేబిన్ నుండి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ మన విమానంలో ప్రయాణం చేస్తున్నారు. మేము వారికి స్వాగతం పలుకుచున్నామని ప్రకటించారు. ఆపై హుజూర్ అంతర్జాతీయ శాంతిదూతయని, ప్రపంచములో మత స్వాతంత్రము, సామరస్యం, శాంతి స్థాపన కొరకు ప్రయత్నిస్తు న్నారని కూడ పరిచయం చేయడం జరిగింది.

మేము ఇక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనల సత్యతను గూర్చి ప్రస్తావిస్తూ వారి సత్యతకు అసంఖ్యాక ఆధారాలున్నాయని తెల్పినాము. ఖుర్ఆన్ మరియు హదీస్‌లలో పొందుపర్చిన భవిష్యవాణుల దృష్ట్యా, ఈ సమాజపు మహాత్ముల భవిష్యవాణుల దృష్ట్యా, స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పూర్తి అయినా భవిష్యవాణుల దృష్ట్యా, వారి ద్వారా బహిర్గతమైన అద్భుతాలు, సంకేతాల దృష్ట్యా, వారి తరువాత కొనసాగుచున్న ప్రవక్తృత్వ విధానపు ఖిలాఫత్ వ్యవస్థ దృష్ట్యా, వారి ఖలీఫాల ద్వారా పూర్తి గావించబడిన భవిష్యవాణుల దృష్ట్యా, అద్భుతాలు, సంకేతాల దృష్ట్యా, జమాఅత్ అభివృద్ధి, ప్రగతి దృష్ట్యా, జమాఅత్ ఉపశాఖల దృష్ట్యా, ప్రచారం, ప్రచురణల దృష్ట్యా, ఒకే ఖిలాఫత్ ఆధినంలో ఏకమయ్యే విధానపు దృష్ట్యా, ముబల్లిఘీన్, ముఅల్లిమీన్, ప్రచారకర్తల దృష్ట్యా, ప్రపంచములో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభల ప్రగతి, ప్రభావాల దృష్ట్యా, ఇస్లాం కొరకు తమను తాము అర్పించుటకై వక్ఫే నౌ వంటి గొప్ప సైన్యం దృష్ట్యా, చందాలు, ధన త్యాగాల దృష్ట్యా, శత్రువుల వినాశనం, అవమానం, అపజయంల దృష్ట్యా వారి (అ) సత్యత ప్రకాశవంతమైన సూర్యుని వలే నిరూపితమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువుల అపజయాలు, అవమానాలు, వినాశనంలకు చెందిన కొన్ని విశ్వాసభరిత ఉపదేశములను ఈ క్రింద పేర్కొనడం జరుగుతుంది.

**మసీహ్ మౌవూద్ మరణంను గూర్చి దైవవాణి ప్రచురించిన వారే ముందుగా మరణించారు:-**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

"కొన్ని మస్జిద్‌లలో నేను మరణించాలని తమ ముక్కులను రాసుకున్నారు, (పదే పదే నమాజ్‌లు చేసేవారు). కొందరు అనగా

**(34వ పుటలో చదువుము).**

# విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 1 |
| పవిత్ర ఖుర్ఆన్ | 2 |
| హదీస్ | 3 |
| ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 4 |
| జుమా ప్రసంగం (23 మార్చి 2018) హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ . | 6 |
| " చందాల ప్రామాణికం మరియు వసియ్యత్ వ్యవస్థ ప్రాధాన్యత, శుభములు. " (ఉపన్యాసకులు: కే. తారీఖ్ అహ్మద్, అధ్యకులు అహ్మదియ్య జమాఅత్ జాతియ్య యువకుల సంస్థ, ఖాదియాన్.) | 14 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపణ, దైవ నిదర్శనముల ఆధారముగా. | 20 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యత, సమయానుకూలత, ఆకాశ నిదర్శనల వెలుగులో. (ఉపన్యాసం : మన్సూర్ అహ్మద్ మస్రూర్, బదర్ వార పత్రిక సంపాదకులు ,ఖాదియాన్.) | 26 |
| అల్లాహ్ వైపు ఆహ్వానితుని వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరితము | 32 |

**అతడు అబద్ధమాడువాడే అయినచో, నిశ్చయముగా అతని అబద్ధము అతనిపైనే పడును. అతడు సత్యవంతుడే అయినచో అతడు మిమ్ము భయపెట్టు వాటిలో నుండి కొన్ని తప్పక మిమ్ము బంధించును. హద్దులు మీరి, పెద్ద అబద్ధములాడు వానికి అల్లాహ్ నిశ్చయముగా మార్గదర్శనము చూపడు.**
**(పవిత్ర ఖుర్ఆన్ వెలుగులో.....)**

۞ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِى الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۖ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِى ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ۗ يَعْبُدُوْنَنِىْ لَا يُشْرِكُوْنَ بِىْ شَيْـًٔا ۗ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ○

**అనువాదం:** మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసి యున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. **(అన్నూర్: 56)**

**హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:-**

" ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్ధతిని విడిచి పెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయము గూర్చి మీరు దుంఖించకుడు. మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకుండునది. నేను వెళ్ళే వరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వీతియ సృష్టిని మీ కొరకు పంపిస్తారు. అది ఎల్లప్పుడు మీతో వుండును."
**(అల్ వసియ్యత్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 305)**

۞ وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْاَقَاوِيْلِ○ لَاَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ○ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ○ فَمَا مِنْكُمْ مِّنْ اَحَدٍ عَنْهُ حٰجِزِيْنَ○

**అనువాదం:** " కొన్ని విషయములను అతడు మా వైపు అంటగట్టి వుండినచో.... మేమతనికి తప్పక కుడి చేతిలో బంధించు వారము. తరువాత నిశ్చయముగా మేము అతని ప్రాణధమనిని కోసి వేయుదుము. మీలో నుండి ఏ ఒక్కడు కూడ దానితో (మమ్ములను) ఆపువాడు లేడు. " **(అల్ హాఖ్ఖాహ్: 45-48)**

**హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:-**

"అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తేటతెల్లముగా ఈ విధముగా హెచ్చరించెను. ఈ ప్రవక్త ఒకవేళ నాపై అసత్యమును అంట గట్టినచో, మరేదేని విషయంలో నాపై అభాండమును మోపినచో వెంటనే నేను అతని ప్రాణ ధమనిని కోసివేయుదును. ఇంతకాలం అతనికి జీవించు అవకాశమును కల్పించేవాడిని కాదు. కావున ఈ ప్రామాణికములో మనము మన మసీహ్ మౌవూద్‌ను సరిచూచుకున్నచో, బరాహీనే అహ్మదియ్యలో పేర్కొన్న ప్రకారం తాను దైవ సందేశహరుడనని, దైవ సంభాషణల పరంపర కొనసాగుచున్నదని ప్రకటించి సుమారు 30 సంవత్సరములు గడుస్తున్నాయి. బరాహీనే అహ్మదియ్య ప్రచురించి కూడ 21 సంవత్సరాలు గడుస్తున్నది. ఇలాంటి పరిస్థితులలో ఈ మసీహ్ వినాశం చెందకుండా ఇంతకాలం క్షేమముగా ఉండడం అతని సత్యతకు నిదర్శనం కాదా?. (ఒకవేళ ఈ ప్రామాణికమును తిరస్కరిస్తూ, అసత్యుడని వాదిస్తున్నచో) ఇక్కడ తలెత్తు అంశమేమనగా నవూజు బిల్లాహ్ ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం 23 సంవత్సరములు మరణం లేకుండా సురక్షితముగా జీవించడం కూడ వారి సత్యతకు నిదర్శనంగా నిలువదు. ఎందుకనగా అల్లాహ్ తాలా ఇక్కడ ఒక అసత్యవాగ్దానుడికి 30 సంవత్సరముల కాలంను గడువుగానిచ్చెనని. అంతేగాక **వలౌ తఖవ్వల అలైన** అనే వాగ్దానాన్ని విస్మరించడం జరిగిందని, ఆపై నవూజ్ బిల్లాహ్ ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అసత్యుడైనను వారికి అంతకాలం గడువు ఇవ్వడం జరిగిందని భావించవలసి యుండును. కాని వాస్తవానికి ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అసత్యులు కారు. కావున ఎవరైతే అభాండము వేయుదురో వారు కూడ దాని క్రిందికే వచ్చెదరు. కావున అల్లాహ్ తాలా తన ప్రాణకోటిని మార్గభ్రష్టులను చేయునట్టి ఒక మోసగాడికి అతడు అవతరుడినని ప్రకటించుకున్నచో ఏ మాత్రం గడువు ఇవ్వదని భావించినప్పుడే ఈ ఖుర్ఆన్ యొక్క ప్రామాణికము సరైనదని భావించబడుతుంది. ఎందుకనగా అలా కానిచో అతని చక్రవర్తిత్వంలోనే ప్రకంపణాలు వచ్చును. ఆపై సత్యాన్ని, అసత్యాన్ని గుర్తించడంలో ప్రమాణికం రద్దవును. " **(జమీమా తోహ్ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 42)**

۞ وَقَالَ رَجُلٌ مُّؤْمِنٌ ۖ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَكْتُمُ اِيْمَانَهٗٓ اَتَقْتُلُوْنَ رَجُلًا اَنْ يَّقُوْلَ رَبِّيَ اللّٰهُ وَقَدْ جَآءَكُمْ بِالْبَيِّنٰتِ مِنْ رَّبِّكُمْ ۗ وَاِنْ يَّكُ كَاذِبًا فَعَلَيْهِ كَذِبُهٗ ۚ وَاِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ بَعْضُ الَّذِىْ يَعِدُكُمْ ۗ اِنَّ اللّٰهَ لَا يَهْدِىْ مَنْ هُوَ مُسْرِفٌ كَذَّابٌ○ (المؤمن:29)

**అనువాదం:-** " ఫిర్ఔన్ సంతతిలోని తమ విశ్వాసమును బహిర్గతము చేయని ఒక విశ్వాస పురుషుడిట్లనెను. ఒక వ్యక్తి కేవలం " నా ప్రభువు అల్లాహ్ అని అనినందులకే " మీరతనిని చంపుదురా?. అతడు మీ వద్దకు మీ ప్రభువు వైపు నుండి స్పష్టమైన సంకేతములతో వచ్చియున్నాడు. అతడు అబద్ధమాడువాడే అయినచో, నిశ్చయముగా అతని అబద్ధము అతనిపైనే పడును. అతడు సత్యవంతుడే అయినచో అతడు మిమ్ము భయపెట్టు వాటిలో నుండి కొన్ని తప్పక మిమ్ము బంధించును. హద్దులు మీరి, పెద్ద అబద్ధములాడు వానికి అల్లాహ్ నిశ్చయముగా మార్గదర్శనము చూపడు. **(అల్ మోమిన్:29).**

**హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:-**

" దేవుని సత్య దూతలు, సంస్కర్తలను బలహీన పర్చుటకు వారికి వ్యతిరేకముగా ఎన్నో రకాల పన్నాగాలు వేయుదురు. కాని అల్లాహ్ తాలా ఎల్లప్పుడు వారి వెంటనే యుండును. వారి ప్రయత్నాలన్ని మట్టిలో కలసిపోవును. ఇలాంటి సందర్భములో కొందరు సత్య స్వభావులు, సజ్జనులు وَاِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ بَعْضُ الَّذِىْ يَعِدُكُمْ అని అందురు. అనగా సత్యవంతుని సత్యతయే అతని నిజాయితికి ఒక నిర్దిష్టమైన సాక్ష్యం. అసత్యుని అసత్యమే అతని నాశనానికి కారణమవుతుంది. కావున ఈ ప్రజలు నన్ను వ్యతిరేకించుటకు ముందు దేవుడు తన దైవ గ్రంథములో సత్యవంతున్ని గుర్తించుటకు ఒక ప్రామాణికమును నిర్ణయించాడనే విషయంను గుర్తించినచో ఎంత బాగుండును!. విచారమేమనగా వీరు పవిత్ర ఖుర్ఆన్ పారయణం చేస్తుంటారు కాని దాని భావాన్ని అర్థం చేసుకోలేక పోతున్నారు."

**(తఫ్సీర్ హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, సంపుటి 3, తఫ్సీర్ మోమిన్ అధ్యాయ, పుట 199).**

**మీలో సజీవంగా ఉన్నవారు (ఇన్షా అల్లాహ్ తాలా) ఈసా ఇబ్నే మరియం కాలంను పొందెదరు. వారే ఇమాం మహ్ది, న్యాయాధికారి, న్యాయనిర్ణేత. సిలువను పగల గొట్టును, పందులను సంహరించును.**

**ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:-**

❁ عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ : کَیْفَ اَنْتُمْ اِذَا نَزَلَ ابْنُ مَرْیَمَ فِیْکُمْ وَاِمَامُکُمْ مِنْکُمْ وَفِیْ رِوَایَةٍ فَاَمَّکُمْ مِنْکُمْ

**అనువాదం:** హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. మీలో ఇబ్నే మరియం (మసీహ్‌ను పోలినవారు) అవతరించు సమయంలో మీ స్థితి ఎంత దయనీయముగా నుండునో!. అతడు మీ వాడై యుండి, మీ నాయకుడగును. మరొక కథనములో ఈ విధముగా గలదు. అతడు మీకు చెందినవాడై నందునే మీ నాయకత్వ బాధ్యతలను నిర్వహించును. **(బుఖారి కితాబుల్ అన్బియా, బాబ్ నూజూలే ఇసా ఇబ్నే మరియం) హదీఖతుస్సలహీన్ పుట 898).**

❁ عَنْ نَافِعٍ قَالَ : ذَکَرَ النَّبِیُّ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ ...... أَرَانِیْ اللَّیْلَةَ عِنْدَ الْکَعْبَةِ فِی الْمَنَامِ فَاِذَا رَجُلٌ اٰدَمُ کَاَحْسَنِ مَا یُرٰی مِنْ اُدْمِ الرِّجَالِ تَضْرِبُ لِمَّتُهٗ بَیْنَ مَنْکِبَیْهِ رَجِلُ الشَّعْرِ یَقْطُرُ رَأْسُهٗ مَاءً وَاضِعًا یَدَیْهِ عَلٰی مَنْکِبَیْ رَجُلَیْنِ وَهُوَ یَطُوْفُ بِالْبَیْتِ فَقُلْتُ مَنْ هٰذَا فَقَالُوْا هٰذَا الْمَسِیْحُ ابْنُ مَرْیَمَ ثُمَّ رَاَیْتُ رَجُلًا وَرَاءَهٗ جَعْدًا قِطَطًا اَعْوَرَ عَیْنِ الْیُمْنٰی کَاَشْبَهِ مَنْ رَأَیْتُ بِابْنِ قَطَنٍ وَاضِعًا یَدَیْهِ عَلٰی مَنْکِبَیْ رَجُلٍ یَطُوْفُ بِالْبَیْتِ فَقُلْتُ مَنْ هٰذَا فَقَالُوْا هٰذَا الْمَسِیْحُ الدَّجَّال

**అనువాదం:-** హజ్రత్ నాఫిఅ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఒక రాత్రి నేను చూసిన స్వప్నంలో పవిత్రమైన కాబఅ వద్ద గోదమ రంగు గల ఒక అందమైన వ్యక్తిని చూశాను. అతని వెంట్రుకలు భుజాలను తాకుచుండెను. వెంట్రుకలు చక్కగా, పొడువుగా గలవు. వాటి నుండి నీటి బింధువులు రాలుచుండెను. అతడు తన రెండు చేతులను ఇద్దరు వ్యక్తుల భుజాలపై వేసి ఖానా కాబఅ చుట్టూ ప్రదక్షణలు చేయుచుండెను. ఇతడెవరిని నేను అడుగగా, ఇతడు మసీహ్ ఇబ్నే మరియం అని ప్రజలు సమాధానమిచ్చిరి. మరల నేను అతని వెనుకాల మరొక వ్యక్తిని చూశాను. అతని వెంట్రుకలు మెలికలు తిరిగి గలవు. గట్టి శరీరం. కుడి కన్ను గ్రుడ్డిగా, ఇబ్నే ఖతన్‌ను పోలిన రూపు రేఖలు గలవు. ఇతడు మరొ వ్యక్తి రెండు భుజాలపై తన రెండు చేతులను వేసి ఖానా కాబఅ చుట్టు ప్రదక్షణలు చేయుచుండెను. ఇతడెవరని నేను అడుగగా ఇతడు మసీహ్ దజ్జాల్ అని ప్రజలు తెల్పిరి. (హుజూర్ (స)కు స్వప్నంలో చూపించబడిన దృశ్యంలో కాబఅ చుట్టు ప్రదక్షణలు చేయడమనగా, మసీహ్ బైతుల్లాహ్‌ను కాపాడుతూ, దాని వైభవాన్ని పెంచుటకై కృషి చేయుచున్నాడు, దజ్జాల్ మాత్రం కాబఅ వైభవాన్ని పోగోట్టుటకు ప్రయత్నిస్తుంది). **(బుఖారి కితాబుల్ అన్బియా, బాబ్ వజ్‌కురూ ఫిల్ కితాబి మర్‌యమ ఇజిన్ తబజత్ ఇలా అహ్‌లిహా మరియు మస్నద్ అహ్మద్, సంపుటి 2, పుట 39). (హదీఖతుస్సాలిహీన్ పుట 894).**

❁ عَنْ اَنَسِ بْنِ مَالِکٍ رَضِیَ اللهُ عَنْهُ اَنَّ رَسُوْلَ اللهِ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ قَالَ : لَا الْمَهْدِیُّ اِلَّا عِیْسَی بْنُ مَرْیَمَ ۔

**అనువాదం:-**హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. ఈసా కాకుండా మరెలాంటి మహ్ది లేడు. (అనగా మసీహ్‌యే మహ్దిగా బాధ్యతలు నిర్వహించును. ఎందుకనగా మహ్ది అనే మరొక ఉనికి రాదు.) **(ఇబ్నే మాజా, బాబ్ షిద్దతుజ్జమాన్, పుట 257, మిస్రి, ప్రచురణ ఇల్మియ 1313 హిజ్రి సం॥,కన్జులుల్ ఆమాల్ సంపుటి7, పుట 186).**

❁ یُوْشِكُ مَنْ عَاشَ مِنْکُمْ اَنْ یَّلْقٰی عِیْسَی بْنَ مَرْیَمَ اِمَامًا مَهْدِیًّا حَکَمًا عَدْلًا یَکْسِرُ الصَّلِیْبَ وَیَقْتُلُ الْخِنْزِیْرَ (مسند احمد، جلد2، صفحہ156)

**అనువాదం:-** మీలో సజీవంగా ఉన్నవారు (ఇన్షా అల్లాహ్ తాలా) ఈసా ఇబ్నే మరియం కాలంను పొందెదరు. వారే ఇమాం మహ్ది, న్యాయాధికారి, న్యాయనిర్ణేత. సిలువను పగల గొట్టును, పందులను సంహరించును. **(మస్నద్ అహ్మద్, సంపుటి 2, పుట 156)**

❁ عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللهُ عَنْهُ عَنِ النَّبِیِّ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ قَالَ : لَا تَقُوْمُ السَّاعَةُ حَتّٰی یَنْزِلَ عِیْسَی بْنُ مَرْیَمَ حَکَمًا مُقْسِطًا وَاِمَامًا عَدْلًا فَیَکْسِرُ الصَّلِیْبَ وَیَقْتُلُ الْخِنْزِیْرَ وَیَضَعُ الْجِزْیَةَ وَیَفِیْضُ الْمَالَ حَتّٰی لَا یَقْبَلَهٗ اَحَدٌ۔

**అనువాదం:** హజ్రత్ అబూ హురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. సమానత్వ స్వభావం, న్యాయ నిర్ణయేత, న్యాయాధికారి అయిన ఈసా ఇబ్నే మరియం అవతరించనంత వరకు ప్రళయకాలం సంభవించదు. (వారు అవతరించిన తరువాత) వారు సిలువలను పగల గొట్టెదరు, పందులను సంహరించెదరు, పన్నుల విధానంను రద్దు చేయుదురు. వారు ధనమును పంచిపెట్టును కాని ప్రజలు దానిని స్వీకరించుటకు సిద్ధముగా ఉండరు. **(సునన్ ఇబ్నే మాజ, బాబ్ ఫితనుద్దజల్ వ ఖురూజ్ ఈసా ఇబ్నే మరియం, వ ఖురూజ్ యాజూజ్ వ మాజూజ్)**

❁ عَنْ حُذَیْفَةَ رَضِیَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ : تَکُوْنُ النُّبُوَّةُ فِیْکُمْ مَا شَاءَ اللهُ اَنْ تَکُوْنَ ثُمَّ یَرْفَعُهَا اللهُ تَعَالٰی ثُمَّ تَکُوْنُ خِلَافَةٌ عَلٰی مِنْهَاجِ النُّبُوَّةِ مَا شَاءَ اللهُ اَنْ تَکُوْنَ ثُمَّ یَرْفَعُهَا اللهُ تَعَالٰی ثُمَّ تَکُوْنُ مُلْکًا عَاضًّا فَتَکُوْنُ مَا شَاءَ اللهُ اَنْ تَکُوْنَ ثُمَّ یَرْفَعُهَا اللهُ تَعَالٰی ثُمَّ تَکُوْنُ مُلْکًا جَبْرِیَّةً فَیَکُوْنُ مَا شَاءَ اللهُ اَنْ یَکُوْنَ ثُمَّ یَرْفَعُهَا اللهُ تَعَالٰی ثُمَّ تَکُوْنُ خِلَافَةٌ عَلٰی مِنْهَاجِ النُّبُوَّةِ ثُمَّ سَکَتَ (مسند احمد، جلد4، صفحہ273، مشکوۃ باب الانذار والتحذیر، حدیقۃ الصالحین، صفحہ928)

**అనువాదం:-** హజ్రత్ హుజైఫా (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. అల్లాహ్ కోరుకన్నంత కాలం మీలో ప్రవక్తృత్వం ఉండును, ఆ తరువాత అది అంతమగును, అందుకు ప్రతీకగా ప్రవక్తృత్వ విధానంలో కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ఆవిర్భవించును, అల్లాహ్ కోరిక మేరకు ఈ అనుగ్రహము కూడ అంతమగును, మరల అతని కోరిక మేరకు బాధలు కల్గించు రాజరికములు ఏర్పడును. (వీటి వలన ప్రజలు మనోవేదన చెందుదురు, ఇబ్బందిగా భావించెదరు) అతని కోరిక మేరకు ఇది అంతమొంది, ఆ తరువాత ఇంతకన్న ఎక్కువగా దౌర్జన్యములు చేయు పరిపాలకులు వచ్చెదరు, చివరికి దేవుని కరుణా ఉప్పొంగును, ఫలితముగా ఆ దుష్ట దౌర్జన్య కాలములు అంతమగును. మరల ప్రవక్తృత్వ విధానంలో కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ఆవిర్భవించును. ఈ విషయము వరకు తెల్పి హుజూర్ (స) మౌనం వహించిరి. **(మస్నద్ అహ్మద్ సంపుటి 4, పుట 273, మిష్కాత్ బాబ్ అల్ ఇన్జార్ వత్తహ్‌జీర్ హదీఖతుస్సాలహీన్ పుట 928).**

❁ عَنْ حُذَیْفَةَ بْنِ یَمَانٍ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صَلَّی اللهُ عَلَیْهِ وَسَلَّمَ : اِذَا مَضَتْ اَلْفٌ وَ مِائَتَانِ وَاَرْبَعُوْنَ سَنَةً یَبْعَثُ اللهُ الْمَهْدِیَّ (النجم الثاقب، جلد2، صفحہ209)

అనువాదం: హజ్రత్ హుజైఫా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. 1240 (సం॥) ల తరువాత అల్లాహ్‌తాలా మహ్దిని అవతరింపజేయును. **(నజిముస్సాఖిబ్ 2, పుట 209).**

**" వైభవోపేతుడైన అల్లాహ్ ప్రమాణం, నేను అవిశ్వాసుడను కాను. లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్ యే నా అభిమతం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో నాకు వలా కిన్ రసూలల్లాహి వ ఖాతమన్నబీయ్యీన్ పైనే విశ్వాసం గలదు."**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

### నా ఏ అభిమతం కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త బోధనలకు భిన్నముగా లేదు.

" వైభవోపేతుడైన అల్లాహ్ ప్రమాణం, నేను అవిశ్వాసుడను కాను. **లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్** యే నా అభిమతం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో నాకు **వలా కిన్ రసూలల్లాహి వ ఖాతమన్నబీయ్యీన్** పైనే విశ్వాసం గలదు. నేను ప్రకటించిన ఈ నా అభిమతంపై దేవునికి ఉన్నటువంటి పవిత్ర నామములను అనుసరించి, పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నటువంటి అక్షరాల సంఖ్య ననుసరించి, దేవుని దృష్టిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహత్యముల సంఖ్య ననుసరించి నేను ప్రమాణం చేయుటకు సిద్ధంగా ఉన్నాను. నా ఏ అభిమతం కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త బోధనలకు భిన్నముగా లేదు. ఒకవేళ ఎవరైన అలా భావించుకున్నచో అది వారి తప్పిదము. నేడు కూడ నన్ను ఏ వ్యక్తి అయినా అవిశ్వాసుడిగా భావించినచో మరియు నా విషయంలో అవిశ్వాస చర్యల నుండి తప్పుకొననిచో మరణించిన తరువాత అతడు తప్పకుండా ప్రశ్నించబడుననే విషయంను వారు గుర్తుంచుకోవాలి. మరల నేను వైభవోపేతుడైన అల్లాహ్ ప్రమాణంగా తెల్పుచున్నాను, అల్లాహ్ అతని ప్రవక్త పట్ల నాకు ఎంతగా విశ్వాసం ఉందనగా, ఒకవేళ ఈ కాలపు విశ్వాసులందరి విశ్వాసంను ఒక పల్లెములో, నా విశ్వాసమును మరొక పల్లెములో పెట్టి తూకం వేసినచో దేవుని అనుగ్రహం వలన నా విశ్వాసమే భారముగా ఉండును. " (కరామతే స్వాదిఖీన్, రూహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 67)

### దేవుని ప్రమాణముగా తెల్పుచున్నాను, నేను, నా జమాఅత్ సభ్యులందరు ముసల్మానులము.

" నేను నిజాన్ని తెల్పుచున్నాను, దేవుని ప్రమాణముగా తెల్పుచున్నాను, నేను నా జమాఅత్ సభ్యులందరం ముసల్మానులం. ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు విశ్వసించునట్లుగానే నా సమాజీకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ గ్రంథంను విశ్వసించుదురు. ఇస్లాం (సిద్ధాంతాల) నుండి ఒక అణువంత బయటికి పాదము మోపినను వినాశనంకు మూలమని విశ్వసించెదము. అసంఖ్యాక శుభములు, అనుగ్రహములు, అమితమైన దైవానుగ్రహమును కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రదర్శించు స్వచ్ఛమైన ప్రేమాభిమానాలతోనే పొందగలమని, లేనిచో పొందలేమని, హుజూర్ (స) కాకుండా మరెవరు కూడ సన్మార్గమును చూపు వారు లేరను పటిష్ట అభిమితంను కల్గి ఉన్నాము." (లెక్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 260).

### అల్లాహ్ తాలా ఈ భవదీయుడిని 14వ శతాబ్ధము ప్రారంభములో అవతరింప జేశాడు.

"అజ్ఞానము, అంధాకారములు నిండియున్న ఈ కాలంలో అల్లాహ్ తాలా తన ప్రాణకోటి సంస్కరణ కొరకు ఈ భవదీయుడిని 14వ శతాబ్ధము ప్రారంభములో ఒక సంఘ సంస్కర్తగా అవతరింప జేశాడు. ఈ శతాబ్ధములో క్రైస్తవ ఫాద్రిల విపత్తు అన్నిటి కన్న ఎక్కువగా ఇస్లాంకు నష్టం చేకూర్చింది. అందుకే అల్లాహ్ తాలా ఈ భవదీయుడికి మసీహ్ మౌవూద్ అని నామకరణం చేశాడు. ఈ నామమును అనగా మసీహ్ మౌవూద్‌ను గూర్చి మన ప్రియతమ నాయకుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ తెలుపడం జరిగింది. అంతేగాకా క్రైస్తవ ధర్మ ఆధిపత్య కాలంలో ఈ నామముతో ఒక సంస్కర్త అవతరించి తన హస్తాలతో సిలువను తునాతునుకలు చేయునను వాగ్దానమును కూడ అల్లాహ్ చేసియున్నాడు. అందుకే ఈ సంస్కర్తను గూర్చి సహి బుఖారిలో ముహమ్మదియ్య సమాజంలో నుండే వారి కొరకు ఒక ఇమాం(నాయకుడు) వచ్చునని, అతడు సిలువను ముక్కలు ముక్కలు చేయునని పరిచయం చేయడమైనది. అతడు క్రైస్తవ ధర్మము ఆధిపత్యంలో ఉన్న సమయంలోనే అవతరించునని ఈ పరిచయం సూచిస్తున్నది. కావున అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారం ఈ భవదీయుడిని 14వ శతాబ్దపు ప్రారంభములో అవతరింప జేసెను. ఆపై సిలువ సిద్ధాంతమును అంతమొందించుటకు ఆకాశ ఆయుధమును నాకు అందించెను." (కితాబుల్ బరియ్యా, రూహాని ఖజాయిన్ సంపుటి13, పుట 358) .

### దేవుని నుండి ధర్మ సంస్థాపన కొరకు అవతరించు వాడను నేనే

" దేవుడు ఈ కాలపు దుస్థితిని, భూమండలం రకరకాల విపత్తులతో, పాపములతో, మార్గ భ్రష్టత్వంతో నిండియుండడంను చూసి నన్ను సంస్కర్తగా, సత్యదూతగా అవతరింపజేశాడు. నేటి కాలము కాలము కూడ అదే విధముగా ఉన్నది...... ఈ భూమండలపు జనులు 13వ శతాబ్ధమును ముగించుకొని 14వ శతాబ్ధములోకి ప్రవేశించు చుండిరి. అప్పుడు నేను అతని ఆదేశము ననుసరించి సాధారణ ప్రజానికంలో వ్రాత ప్రకటణలు, ఉపన్యాసముల ద్వార ఈ శతాబ్దపు ప్రారంభములో దేవుని నుండి ధర్మ సంస్థాపన కొరకు అవతరించు వాడను నేనే అని ప్రకటించుకున్నాను. ఫలితముగా ఈ భూమండలంపై కనుమరుగైన విశ్వాసంను పున:స్థాపించి, దేవుని నుండి శక్తిని పొంది, అతని హస్తాకర్షణతోనే ప్రపంచీకులను సంస్కరిస్తూ నిష్టాపరత, సన్మార్గములను అవలంబింప జేయుదును. మరియు వారి సిద్ధాంతిక, ఆచరణాత్మక తప్పిదాలను వారి నుండి దూరం చేయుదును. ఇలా ప్రకటించుకున్న కొన్ని సంవత్సరాలకు ఈ సమాజం కొరకు ఏ మసీహ్‌ని గూర్చి ఆరంభములో వాగ్దానం చేయబడిందో, ఇస్లాం క్షీణదశలో ఉన్నప్పుడు, మార్గభ్రష్టత్వం నలువైపుల వ్యాపించునప్పుడు ప్రత్యక్షముగా దేవుని నుండి మార్గదర్శనంను పొందుతూ ఆ ఆకాశ ఆహారమును నూతనముగా మానవులకు పంచువాడని ఎవరిని గూర్చి దైవాజ్ఞలో నిర్ణయించబడి యున్నదో, ఎవరిని గూర్చి నేటి నుండి 1300ల సంవత్సరాల క్రితమే రసూలుల్లాహ్ సల్లల్లాహు

అలైహి వసల్లం శుభవార్తల నందించారో అతడిని నేనే అని దైవవాణి ద్వారా నాపై స్పష్టముగా బహిర్గతపర్చడం జరిగింది. ఈ విషయంలో దైవ సంభాషణలు, కరుణా ప్రసంగాల పరంపరలు ఏ స్థాయిలో స్పష్టముగా కొనసాగినవనగా చివరికి ఎలాంటి అనుమానంనకు, అపోహకు చోటు లేకుండా పోయింది. అవతరించు ప్రతి దైవవాణి ఒక మందపు మేకు వలే నా హృదయములో నాటుకపోయినది. ఈ దైవ సంభాషణలు ఎంతటి వైభవోపేతమైన భవిష్యవాణులతో నిండియున్నవనగా అవి ప్రకాశించు రోజువలే పూర్తి అవుచూ ఉండేవి. వాటి క్రమక్రమము, అధికత, విశిష్ట అద్భుత శక్తులను చూసిన తరువాత పవిత్ర ఖుర్ఆన్‌ను ఏ దైవం అవతరింప జేసినదో ఆ ఏకేశ్వర దైవం నుండే ఇవి కూడ అవతరిస్తున్నాయనే ఒక గట్టి నమ్మకం నాలో కలుగజేశాయి. నేను ఈ చోట తౌరాత్, ఇంజీల్ గ్రంథాల పేర్లను ప్రస్తావించను. ఎందుకనగా తౌరాత్, ఇంజీల్ గ్రంథాలు మార్పిడి చేయు వారి చేతిలో నేడు వాటిని దైవ గ్రంథాలని చెప్పలేనంతగా మార్పులు, చేర్పులు జరిగినవి. మొత్తానికి నాపై అవతరించిన దైవవాణి ఎంతటి నమ్మకమైనదనగా చివరికి వాటి ఆధారముగానే నేను నా ఆరాధ్యదైవంను చేరుకున్నాను. ఆ దైవవాణులు కేవలం ఆకాశ సంకేతాలను సత్య నిదర్శనాల స్థాయికి చేర్చడమే గాకుండా వాటిలోని ప్రతి భాగంను దైవ గ్రంథమైన పవిత్ర ఖుర్ఆన్‌తో పోల్చి చూసినప్పుడు అందుకు అనుకూలముగానే నిరూపించబడ్డాయి. వాటిని బలపర్చుట కొరకు ఆకాశం నుండి వర్షం వలే సంకేతములు కురిసినవి. మహ్దీ కొరకు రమజాన్ మాసంలో సూర్యచంద్రులకు గ్రహణం పట్టునని లిఖించబడినట్లే ఆ రోజులలోనే రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టాయి. ఆ రోజులలోనే పంజాబ్‌లో ప్లేగ్ వ్యాధి అధికముగా ప్రభలింది. దీనిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ భవిష్యవాణి గలదు. ఆ కాలంలో గత్తర అధికముగా వ్యాపించునని,ఏ గ్రామము, ఏ నగరం గత్తర రహితముగా ఉండదని గత ప్రవక్తలు కూడ భవిష్యవాణి చేశారు. కావున అలానే వ్యాపించింది, వ్యాపిస్తుంది."

**(తజ్‌కిరతు ష్షహాదతైన్ , రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 3-4).**

నిస్సహాయ సోదరులకు సహాయం చేస్తూ, వారికి చేయుత నిచ్చుట ఆనవాయితి కావలెను. ఇది ఎంతటి విచారకర విషయం అనబడును. ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు ఒకరి ఈత కొట్టడం వచ్చును, రెండవ వాడికి ఈత కొట్టడం రాదు, అలాంటప్పుడు మునిగిపోతున్న రెండవ వాడిని కాపాడడం మొదటి వాడి బాధ్యత కాదా? రెండవ వాడు మునిగిపోకుండా కాపాడడం మొదటి వాడి బాధ్యత. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా పేర్కొనెను. **తఆవను అలల్ బిర్రి వ త్తఖ్వా** (మా ఇయిదా: 3) బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు. అందుకు సరైన మార్గం వారి బలహీనతలను కప్పి పుచ్చడం. నూతన ముసల్మానుల బలహీనతలను చూసి హేళన చేయకుము అని అనుచర వర్గమునకు బోధించడం జరిగింది. ఎందుకనగా పూర్వంలో మీరు కూడ బలహీనులుగానే ఉండేవారు. అదే విధముగా అనుభవజ్ఞులు అనుభవం లేని వారికి సేవలందించ వలెను. ప్రేమతో, సున్నితత్వంతో వ్యవహరించవలెను. ఒకరు ఇతరులను నాశనం చేయాలని చూచు వారు, నలుగురు కూర్చున్నప్పుడు బలహీన సోదరుని బలహీనతల గూర్చి చర్చించుకొను వారు, వారి లోపాలను ఎత్తి చూపేవారు, పేదవారిని హేళన చేయువారు, తక్కువ చేసి చూసేవారు, ద్వేషించుకునే వారు అందరు కలసి ఒక సమాజం వారిగా ఉండలేరు. కావున ఇలా వ్యవహరించకూడదు.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 263, ముద్రణ :2003)**

వాస్తవమేమనగా నాతో నా మిత్రుల వ్యవహారము అవయవాలను పోలినట్లు ఉండును. ఈ విషయం నా రోజువారి కార్యక్రమముల వలన నిరూపించ బడుతుంది. ఉదా॥ ఒక చిన్నపాటి వ్రేలుకు నొప్పి పుట్టినప్పుడు శరీరమంతయు ఆందోళన కరముగా, అస్వస్థతగా ఉంటుంది. సరిగా ఇదే విధముగా నా మిత్రులందరు సౌకర్యవంతముగా, క్షేమముగా ఉండాలని అన్ని వేళల, అన్ని సమయాలలో ఆలోచిస్తూ, విచారిస్తూ ఉంటాను. ఈ సానుభూతి ఈ అవేధన ఏదేని బాధతో గాని, కల్పితముగా గాని చూపడం లేదు. కేవలం ఒక తల్లి, తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తన పిల్లలందరు సౌకర్యంగా, క్షేమముగా ఉండాలని కోరుకుంటుందో అదే విధముగా నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఈ బాధను, ఆవేధనను నా మిత్రుల కొరకు నా హృదయంలో అనుభవిస్తున్నాను. వారి పట్ల గల ఈ సానుభూతి ఎంత ఆందోళన కరముగా ఉండుననగా, నా మిత్రులలో ఎవరైన ఒకరు తాను ఏదేని బాధలో చిక్కుకున్నానని లేదా అనారోగ్యమునకు గురి అయ్యానని నాకు ఉత్తరము వ్రాసినచో నా మనసంత ఆవేధన చెందుతూ, భయాన్ని కల్గిస్తుంది. అలా ఆవేధన తోడవుతుంది. క్రమేణా సభ్యుల సంఖ్య పెరిగిన కొలది, ఆవేధన కూడ పెరుగుతుపోతుంది. అప్పుడు ఏ సమయం కూడ నన్ను ఆవేధన, బాధ లేకుండా వదిలివేయదు. ఎందుకనగా ఇంత మంది సభ్యులలో ఎవరో ఒకరు, ఏదో ఒక రకమైన తీవ్ర ఇబ్బందికి గురి అయ్యి ఉంటారు. ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేధనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేధనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో నమ్మకం ఏర్పడుతుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 66, ముద్రణ 2003).**

# జుమా ప్రసంగము

నేడు మార్చి 23వ తేది. ఈ రోజును జమాఅత్ సభ్యులు మసీహ్ మౌవూద్ దినోత్సహముగా జరుపుకుంటారు. మసీహ్ మౌవూద్ దినోత్సహము పేరున ఈ రోజు జమాఅత్ సభ్యులు సభలు నిర్వహిస్తారు. రేపు, ఎల్లుండి శని, ఆదివారములు. అనేక చోట్ల జమాఅత్ ఈ రోజులలో సభలు నిర్వహిస్తుంది. ఆయా సభలలో ఆ రోజు ప్రాముఖ్యతను, విశిష్టతను గూర్చి ఉపన్యసించడం జరుగుతుంది.

"నన్ను తిరస్కరించడం, నన్ను తిరస్కరించినట్లు కాదు. నిజానికి అది అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లగుదురు. ఎందుకనగా నన్ను తిరస్కరించు వారు నాన్ను తిరస్కరించుటకు ముందుగా మఆజల్లాహ్ అల్లాహ్‌ను అసత్యడని బావించినట్లగును. అంతర్గతముగా, బాహ్యాముగా అలజడులు అధికమవ్వటాన్ని కూడ వారు చూస్తూనే ఉంటారు. అయినా కూడ అల్లాహ్ తాలా తన వాగ్దానము **ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌ర,వ ఇన్నా లహు ల హాఫిజూన్** (అల్ హజర్ :10)ను చేసినప్పటికి వారి సంస్కరణ కోసం ఎలాంటి ఏర్పాటు చేయలేదా?.

"నేను అల్లాహ్‌పై ప్రమాణము చేసి చెబుతున్నాను. నా సత్యము కొరకు వేలాది సంకేతములు బహిర్గతమైనవి. అగుచున్నవి. భవిష్యత్తులో కూడ అగును. ఒకవేళ ఇది మానవ కల్పితమైనచో ఇందుకు ఇంతటి సహాయ సహకారములు ఏనాడు అందేవి కావు."

మనం కేవలం నామ మాత్రముగా మసీహ్ మౌవూద్ దినోత్సవంను జరుపుకొను వారలము గాకుండా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించిన హక్కును నెరవేర్చు వారముగా అల్లాహ్ తాలా మనలను తీర్చిదిద్దుగాకా!, అన్నిరకాల అంతర్గత, బహిర్గత అలజడల నుండి తమను తాము రక్షించుకొను వారలగుదుము గాకా!. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు మనలను తన అభయంలో ఉంచుకొనును గాకా!, అన్నికష్టాల నుండి సమస్యల నుండి కాపాడుగాకా!. (ఆమీన్).

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్
(క్రీ.శ. 23, మార్చి 2018 ( 23, అమాన్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

నేడు మార్చి 23వ తేది. ఈ రోజును జమాఅత్ సభ్యులు మసీహ్ మౌవూద్ దినోత్సహముగా జరుపుకుంటారు. మసీహ్ మౌవూద్ దినోత్సహము పేరున ఈ రోజు జమాఅత్ సభ్యులు సభలు నిర్వహిస్తారు. రేపు, ఎల్లుండి శని, ఆదివారములు. అనేక చోట్ల జమాఅత్ ఈ రోజులలో సభలు నిర్వహిస్తుంది. ఆయా సభలలో ఆ రోజు ప్రాముఖ్యతను, విశిష్టతను గూర్చి ఉపన్యసించడం జరుగుతుంది.

ప్రస్థుతం నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెల్పినట్లుగా మసీహ్ మౌవూద్ అవతరణ అవశ్యకత, లక్ష్యము, స్థాయిని గూర్చి కొన్ని పంక్తులను వారి పదాలలో ప్రవేశపెట్టుదును. వారి(అ) ప్రకటన తరువాత నామ మాత్రపు ముస్లిం ధర్మ పండితులు వారి(అ)కి వ్యతిరేకముగా సామాన్య ముస్లిములను రెచ్చగొట్టుటకు శతవిధాలుగా ప్రయత్నించారు. వారికి సాధ్యమైనంత వరకు ప్రయత్నించారు, అన్ని మార్గాలను ఎంచుకున్నారు. కాని అల్లాహ్ తాలా సహాయ సహకారములతో వారి జమాఅత్ రోజురోజుకు అభివృద్ధి చెందుచున్నది. సత్యస్వభావికులు వారి జమాఅత్‌లో ప్రవేశించుచున్నారు.

అల్లాహ్ తాలా వాగ్దానముల మేరకు నేనే మసీహ్ మౌవూద్‌నని ప్రకటించుచు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం తమ రాకను గూర్చి ఇట్లు తెలిపిరి.

"దైవ ఏకత్వముపై, మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవమర్యాదలపై, సత్యముపై, ఖుర్‌ఆన్ గ్రంథము అల్లాహ్ తాలా వైపునుండి అవతరించినందున అన్నింటిపై హింస, దౌర్జన్యముతో దాడులు చేయబడెను. అలాంటప్పుడు అల్లాహ్ ప్రకోపము శిలువను విరగ్గొట్టు వారిని ఆశించదా? (ఆ కాలంలో క్రైస్తవులు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిపై దాడులు చేయుచుండిరి.) అల్లాహ్ తాలా తన వాగ్దానము **ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌ర,వ ఇన్నా లహు ల హాఫిజూన్** (అల్ హజర్ :10)ను మరచిపోయాడా?. అల్లాహ్ తాలా వాగ్దానములన్నియు సత్యమైనవే నని నిశ్చయముగా గుర్తుంచుకొనుము. అతడు తన వాగ్దానముల మేరకు ప్రపంచములో ఒక భయపెట్టు వానిని పంపెను. కాని ప్రపంచము అతన్ని స్వీకరించలేదు. కాని అల్లాహ్ అతన్ని తప్పక స్వీకరించును. అతి శక్తివంతమైన దాడులతో అతని సత్యాన్ని బహిర్గతము చేయును. నేను అల్లాహ్ తాలా సత్యమైన వాగ్దానముల మేరకు మసీహ్ మౌవూద్‌గా అవతరించినాని నేను నిజాన్ని తెలుపుచున్నాను. మీరు కోరినచో స్వీకరించవచ్చును లేదా తిరస్కరించవచ్చును. కాని మీరు తిరస్కరించినచో జరిగే నష్టమేమి లేదు. అల్లాహ్ తాలా సంకల్పించినది తప్పక నెరవేరును. ఎందుకనగా అల్లాహ్ తాలా ముందుగానే బరాహీనే అహ్మదియ్యాలో ఇట్లు తెలిపెను." **సదకల్లాహు వ రసూలహు వకాన వాఅదన్ మఫ్ఊలా.** (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 206, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్.) అనగా అల్లాహ్ తాలా, అతని ప్రవక్త వాక్కు నిజమయ్యేను. అల్లాహ్ వాగ్దానము పూర్తి అయ్యెను.

మరో సందర్భమున వారిట్లనిరి.

"ప్రవకృత్వ విధానములో ఈసంస్థను పరీక్షించి చూడుము. అనంతరం సత్యము ఎవరి వైపు ఉన్నదో ఆలోచించుము. భావరూప సూత్రములు, ప్రతిపాదనలతో ఏమియును కాదు. నేను భావరూప మాటలతో నన్ను నేను ధృవీకరించుకోను. నేను నా ప్రకటనను ప్రవకృత్వ విధానపు ప్రామాణికము ముందు ప్రవేశపెట్టుచున్నాను. ఈ సూత్రమును అనుసరించే మరి ఎందుకు అతని సత్యమును పరీక్షించడం లేదు." ఇట్లనిరి. "మనస్ఫూర్తిగా నా మాటలు వినేవారు తప్పక లబ్ది పొందెదరు. చివరికి వారు స్వీకరించెదరు. కాని ఎవరైతే తన మనస్సులో స్వార్థం, కపటమును కల్గి ఉందురో వారికి నా మాటల వలన ఎలాంటి ప్రయోజనముండదు. వారిది మసకభారిన జీవిత

మవును. (మసకభారిన జీవితమనగా, ఒక వస్తువు రెండు లాగా కనిపించును). ఎవరైతే ఒకటిని రెండుగా చూసెదరో ఇవి రెండు కావు ఒకటే అని నమ్మించుటకు వారికి ఎన్ని ఆధారములను చూపినను వారు నమ్మలేరు. (వారు (అ) ఒక ఉదాహరణను ప్రస్తావించిరి). ఒక కథనము ఇలా గలదు. ఒక సేవకుడు ఉండేవాడు. (మసకభారిన వ్యక్తి ఒక చోట పనికి నియమితుడయ్యెను). యజమాని అతనిని లోపలికి వెళ్ళి అద్దము తీసుకరమ్మని ఆదేశించెను. అతడు లోపలికి వెళ్ళి తిరిగి వచ్చి లోపల రెండు అద్దాలు గలవు, వాటిలో ఏ అద్దమును తీసుకరావాలి? అని ప్రశ్నించెను. అందుకు యజమాని ఒకటే ఉన్నది రెండు లేవని సమాధానం ఇచ్చెను. అందుకు ఆ సేవకుడు నేను అబద్ధము ఆడుచున్నానా? అని ఎదురు ప్రశ్నించెను. అందుకు యజమాని మంచిది, ముందు అందులో ఒక అద్దమును పగల గొట్టుమని సలహా ఇచ్చెను. దానిని పగలగొట్టినప్పుడు వాస్తవానికి తాను పొరబడ్డానని గ్రహించాడు." మరల ఇట్లనిరి. " కాని నాకు వ్యతిరేకముగా నిలబడిన ఈ మసకకన్నుల వారికి నేను ఏ విధముగా సమాధానము నివ్వగలను." మరల ఇట్లనిరి. " మొత్తానికి వీరు ఏదేని ప్రవేశపెట్టునచో అది కేవలం పదేపదే హదీస్‌లు మాత్రమే, పైగా వాటిని గూర్చి అవి తరువాత కాలంలో సమకూర్చబడ్డాయి కదా అనే అనుమానపు ఆలోచనలను కల్గి ఉంటారు. వాస్తవానికి వారు ప్రవేశపెట్టు ఈ అంశాలను, అభిప్రాయాలను చూసి ప్రజలు ఒకరోజు నవ్వుకొందురనే విషయాన్ని వారు గ్రహించలేక పోవుచున్నారు. " (అర్థం పర్థం లేని కథనాలు అల్లుతుంటారు, వాటిని విని ప్రజలు నవ్వుకుంటారు.) మరల ఇట్లనిరి. "మా ప్రకటణ గురించి మమ్ము నిదర్శనము నడుగుట ప్రతి సత్యాన్వేషుని బాధ్యత. (చాలా మంచి విషయం, ఆధారమును అడుగవలెను, ఇందుకు ప్రతి ఒక్కరికి హక్కు ఉండును) అందుకు మేము ప్రవక్తలు చూపినదే చూపింతుము." మరల వారిట్లనిరి. " ఖుర్‌ఆన్, అహదీస్ వ్రాతపూర్వక ఆధారాలు, విజ్ఞతతో కూడిన నిదర్శనములను, అనగా ఒక సంస్కర్త కోసం ఎదురు చూచు నేటి కాల పరిస్థితులు. మరల అల్లాహ్ తాలా నా హస్తమున బహిర్గతపరచిన సంకేతములను నేను ఒక క్రమ పద్దతిలో రచించితిని." మరల వారిట్లనిరి. "నేనొక క్రమ పద్దతిలో సంకేతములను పొందుపర్చితిని. అందులో సమారు 150 సంకేతములు గలవు. వాటికి ఒక్కరి నుండి సుమారు కోటి మంది వరకు సాక్షులుగా ఉన్నారు. అవివేకపు మాటలు మాట్లాడుట ఉత్తముని లక్షము కాదు. అందుకే అతడు న్యాయమూర్తిగా అవతరించునని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. ( అనగా మసీహ్ మౌవూద్ అవతరించినచో ఒక న్యాయ నిర్ణేతగా అవతరించును). అతని తీర్మాణమును స్వీకరించుము. (అతడు తీర్మాణం చేయును, కావున అతని తీర్మాణంను స్వీకరించుము.) హృదయములో చెడు ఆలోచనలు గలవారు స్వీకరించుటకు సిద్ధముగా ఉండరు కావున వారు రకరకాల వ్యర్థ సంభాషణలు, నిందారోపణలు చేస్తుంటారు. కాని అల్లాహ్ తాలా తన వాగ్దానము మేరకు శక్తివంతమైన నిదర్శనములతో నా సత్యమును బహిర్గతము చేయునని వారు గుర్తుంచుకోవలెను. ఒకవేళ నేను అసత్యమాడినచో అతడు తక్షణమే నన్ను నాశనం చేయునని నేను నమ్ముచున్నాను. వాస్తవానికి నేను చేయు వ్యాపారము అతని వ్యాపారమే. నేను అతని వైపు నుండే వచ్చాను. నన్ను తిరస్కరించుట అతన్ని తిరస్కరించినట్లు అగును. అందుకే అతడేస్వయముగా నా నిజాయితిని నిరూపించును."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 34-35, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మసీహ్ మౌవూద్‌ను తిరస్కరించడమనగా, అల్లాహ్ తాలా మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరస్కరించు స్థాయికి చేర్చునని తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ ఇట్లనిరి.

"నన్ను తిరస్కరించడం, నన్ను తిరస్కరించినట్లు కాదు. నిజానికి అది అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లగుదురు. ఎందుకనగా నన్ను తిరస్కరించు వారు నాన్ను తిరస్కరించుటకు ముందుగా మఆజల్లాహ్ అల్లాహ్‌ను అసత్యుడని బావించినట్లగును. అంతర్గతముగా, బాహ్యముగా అలజడులు అధికమవ్వటాన్ని కూడ వారు చూస్తూనే ఉంటారు. అయినా కూడ అల్లాహ్ తాలా తన వాగ్దానము **ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్ర,వ ఇన్నా లహు ల హాఫిజూన్** (అల్ హజర్:10)ను చేసినప్పటికి వారి సంస్కరణ కోసం ఎలాంటి ఏర్పాటు చేయలేదా?. వాస్తవానికి వారు ఇస్తిక్‌లాఫ్ సూక్తిలో మూసా పరంపర వలే ముహమ్మదియ్య పరంపరలో కూడ ఖలీఫాల పరంపరను ప్రారంభించెదనని వాగ్దానము చేసినాడని వారు నామ మాత్రముగా నమ్ముదురు. కాని మాజ్ అల్లాహ్ అతడు తన వాగ్దానమును పూర్తి చేయలేకపోయాడా?. ప్రస్తుతం ఏ ఖలీఫా కూడ ఈ సమాజంలో లేడా?. ఇంతటితోనే ఆగకుండా వారు ఆ తరువాత ఒక్కడుగు ముందుకేసి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ మూసా అలైహిస్సలాంతో పోల్చడం జరిగిందనే విషయం కూడ సరైనది కాదని నమ్మవలసి వస్తుంది. మఆజ్ అల్లాహ్. ఎందుకనగా ఈ పరంపర యొక్క మొదటి మరియు చివరి పోలికల ప్రకారం ఏ విధముగానైతే మూసా పరంపరలో పద్నాలుగవ శతాబ్దంలో మసీహ్ అవతరించాడో అదే విధముగా ఈ పద్నాలుగవ శతాబ్దములో ఈ సమాజంలో కూడ ఒక మసీహ్ అవతరించి ఉండ వలసింది. అలా అవతరించనిచో పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ సూక్తిని **వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హకూ బిహిం** (జుమఅ: 4) కూడ తిరస్కరించవలసి వస్తుంది. ఎందుకనగా ఇందులో కూడ అహ్మద్ యొక్క ప్రతి రూపము అవతరించునని తెలుపడం జరిగింది. ఈ విధముగా చూసినచో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఎన్నో సూక్తులను తిరస్కరించవలసి వస్తుంది. ఇలానే తిరస్కరించుకుంటూ పోయినచో చివరికి అల్ హందు లిల్లాహి నుండి వన్నాస్ వరకు పూర్తి ఖుర్‌ఆన్‌ను అనుమానం వలన వదిలి వేయవలసి వస్తుందని నేను తెల్పుచున్నాను. కావున నన్ను తిరస్కరించడం సాధారణమైన విషయమేనా? అని ఒక్కసారి ఆలోచించండి. ఈ విషయమును నేనే స్వయముగా ప్రకటించడం లేదు. దేవునిపై ప్రమాణం చేసి తెలుపుచున్నాను. నన్ను విడిచి పెట్టువాడు, నన్ను తిరస్కరించిన వాడగును, పైగా అతడు మాట పూర్వకముగా కాకపోయినను, ఆచరణ పూర్వకముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పూర్తిగా తిరస్కరించిన వాడగును మరియు అల్లాహ్‌ను వీడిన వాడగును. నాకు అందిన ఒక సువర్తవాణిలో కూడ ఈ విషయంను గూర్చి సంకేతము గలదు. (అల్లాహ్ తాలా వారికి ఒక దైవవాణి ద్వారా ఇలా తెలిపెను.) **అంత మిన్ని వ అనా మిన్‌కా"** మరల వారిట్లు తెల్పిరి." నిస్సందేహముగా నన్ను తిరస్కరించినచో దేవుడిని తిరస్కరించినట్లు అగును. నన్ను స్వీకరించినచో దేవుడిని బలపర్చినట్లు అగును. అతని ఉనికిపై గట్టి విశ్వాసంను కల్గిన వారగుదురు. మరల తెల్పునదేమనగా నా తిరస్కరణ కేవలం నా తిరస్కరణయే అనబడదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లు అగును. కావున నన్ను తిరస్కరించుటకు, వ్యతిరేకించుటకు ముందుకు వచ్చేవారు ఒక్కక్షణం నిండు మనస్సుతో ఆలోచించి అతడు ఎవరిని తిరస్కరిస్తున్నాడో? తెలుపమని తన హృదయంను ఫత్వా జారి చేయమనండి."

మసీహ్ మౌవూద్‌ను తిరస్కరించడం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లు అవుతుందని, అందుకు గల కారణం ఏమిటి? అనే విషయాన్ని మిక్కిలి వివరిస్తూ వారిట్లు తెల్పిరి.

"ఎందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లు అవుతుంది?." (అనగా మసీహ్ మౌవూద్‌ను తిరస్కరించడం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లు ఎందుకు అవుతుంది?.) ఈ విషయాన్ని వివరిస్తూ వారిట్లు తెల్పిరి. "ఏ విధముగా అనగా, ప్రతి శతాబ్దం ఆరంభములో ఒక సంస్కర్త అవతరించునని వారు(స) చేసిన వాగ్దానము మఆజల్లాహ్ అసత్యమయ్యేను. అటులనే వారు **ఇమామకుమ్ మిన్‌కుమ్** అని తెలిపిరి. మఆజల్లాహ్ అది కూడ అసత్యమయ్యేను. క్రైస్తవుల కుట్రల సందర్భమున ఒక మసీహ్, మహ్ది అవతరించునని వారు(స) శుభవార్తనందించిరి. (నన్ను తిరస్కరించినచో) మఆజల్లాహ్ అది కూడ అసత్యమగును. ఎందుకనగా కుట్రలు కొనసాగుచున్నాయి, కాని అవతరించవలసిన ఇమామ్ మాత్రం అవతరించలేదు. ఇలాంటి విషయములను ఒకరు అంగీకరించినచో అతడు ఆచరణాత్మకముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరస్కరించిన వాడగునా? కాదా?." మరల ఇట్లనిరి. " మరల నేను మీకు తెల్పునదేమనగా, నన్ను తిరస్కరించడం సాధరణమైన విషయమేమి కాదు. నన్ను అవిశ్వాసుడని ప్రకటించుటకు ముందు స్వయముగా అతడు అవిశ్వాసుడు కావలెను. నన్ను అధార్మికుడు, మార్గభ్రష్టుడు అనడంలో ఆలస్యం కావచ్చును. కాని స్వయముగా అతడు తన అధార్మికతను, మార్గ భ్రష్టత్వమును స్వీకరించవలసి యుండును. నన్ను ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లను వదిలిపెట్టినవాడు అని ప్రకటించుటకు ముందు ప్రకటించేవాడు స్వయముగా ఖుర్‌ఆన్‌ను మరియు అహదీస్‌లను విడిచి పెట్టవలసి ఉంటుంది. చివరికి అతడే విడిచి పెట్టును."(అనగా నేను విడనాడను కాని నన్ను అలా నిందించినవారే ముందుగా విడనాడిన వారగుదరు) మరల ఇట్లనిరి. " నేను ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లను దృవీకరించువాడను, దృవీకరించ బడువాడను. నేను దుర్మార్గుడను కాదు, నేను మార్గదర్శకున్ని. నేను అవిశ్వాసుడను కాదు. విశ్వాసులలో మొదటి వాడనని అల్లాహ్ చెప్పిన అన అవ్వలుల్ మోమినీన్‌కు ప్రతిరూపంను. ఇది సత్యమని అల్లాహ్ చెప్పిన తరువాతయే నేను ప్రకటించెదను. అల్లాహ్ తాలాపై నమ్మకము గలవాడు, ఖుర్‌ఆన్ మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యమని నమ్మినవానికి నా ప్రకటనను విని మౌనమును వహించుటయే సరిపడును. కాని హద్దులు దాటు వారికి, అమర్యాదగా ప్రవర్తించువానికి మరి శిక్షేమిటి?. అల్లాహ్ తాలా స్వయముగా వారికి బుద్ధి చెప్పును. ( వారు ఇవన్నింటిని తన వద్దకు ఒక అతిథికి తెల్పుచుండిరి) కావున నా విషయంలో తొందరపడి నిర్ణయము తీసుకొనకుము. కేవలం సద్భావనతో, నిర్మలమైన మనస్సుతో ఆలోచించుము. " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 14-16. ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరొకచోట వారిట్లనిరి:

"వారి హృదయములో లోభితనం, మొండితనం లేనిచో నామాటలను ఆలకించి, నన్ను అనుసరించవలెను. అనంతరం అల్లాహ్ తాలా వారిని అంధాకారములో వదిలివేయునా? లేకా కాంతి వైపు తీసుకవెళ్ళునా? అని చూడుము. సహనము వహిస్తూ సత్యముతో నన్ను అనుసరించువాడు ఎన్నడు నాశనము కాడని నా నమ్మకము. పైగా అతడు ఎన్నడు అంతరించికాని జీవితం నుండి భాగమును పొందును." ( అనగా ఈ ప్రపంచములో అతడు గౌరవమును పొందును, పరలోకములో కూడ అతనిపై అల్లాహ్ తాలా తన అనుగ్రహములను కురిపించును.)

మరల వారిట్లు తెల్పిరి. "నిష్కపట హృదయము, దైవభీతి గలవారి ముందు రెండవ రాకడ గురించి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఇచ్చిన తీర్పును ప్రవేశపెట్టుచున్నాను. యూదుల ప్రశ్న (మసీహ్ కంటే ముందు ఏలియా (ప్రవక్త అవతరించవలెను) కు మసీహ్ ఇచ్చిన సమాధానము సరియైనదా? కాదా? ఎవరైనా నాకు అర్థమయ్యేటట్లు చెప్పండి. యూదులు తమ గ్రంథాన్ని చూపించి ఇందులోని మలాకి ప్రవక్త ప్రవచనాలలో ముందు ఏలియా వచ్చునని లిఖించబడి ఉన్నదిగాని, ఏలియాను పోలిన వ్యక్తిని గూర్తి లిఖించబడలేదు కదా? అని ప్రశ్నించిరి. " (అనగా ఏలియ ప్రవక్త స్వయముగా అవతరించును అని ఉంది. పోలికలతో కూడిన వ్యక్తి కాదు. ఏలియను పోలిన వ్యక్తి అవతరించునని ఎక్కడా లిఖించడబడలేదు కదా? అని ప్రశ్నించిరి). మరల వారిట్లు తెల్పిరి: "కాని ఏసుక్రీస్తు మాత్రం రావలసిన యోహన్న ఇతడే, కావలసిన వారు (ఇతనని) స్వీకరించుమని అని సమాధానం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఒక న్యాయబద్ధమైన వ్యక్తి ముందు తీర్మాణం కోసం ఈ వ్యాజ్యమును పెట్టుము. అతడు తుది తీర్పును ఎవరి పక్షమున ఇచ్చునో చూడండి.'' (ఒకవేళ బాహ్యాముగా తిర్మాణం చేయుంచుకోవలసినచో ఏ న్యాయమూర్తి ముందు ఈ సమస్యను ప్రవేశపెట్టము, ఆ తరువాత తుది తీర్పు ఎవరి పక్షమున వచ్చునో చూడుము). "అతడు ఖచ్చితముగా యూదులకు అనుగుణముగానే తీర్పునిచ్చును." (ఎందుకనగా బాహ్యాముగా వ్రాతపూర్వకముగా పొందుపర్చిన దానికి అనుగుణముగానే అతడు తీర్పునిచ్చును. కాని వీరిట్లు తెల్పిరి. ఈ తీర్పుసరైనది కాదు. ఎందుకగా) " కాని అల్లాహ్‌ను విశ్వసించు ఒక విశ్వాసి మాత్రం దేవుని అవతారులు ఏ రూపంలో అవతరించినను గుర్తించెదరు. పైగా మసీహ్ చెప్పినది, చేసి చూపినదే సరైనదని పూర్తిగా నమ్మును. " మరల ఇట్లనిరి. "ఇప్పుడు కూడ ఆ స్థితియే ఉన్నదా? లేక మరొక స్థితి గలదా?. "(చెప్పండి.) "ఒకవేళ దైవభీతి ఉన్నచో ఈ ప్రకటన అసత్యమని ప్రచారం చేయుటకు శరీరం జలకరించును. విచారకరము! బాధకరమైన విషయమేమనగా ఫిర్‌అవూన్ జాతిలో ఉన్నటువంటి ఒక వ్యక్తికి ఉన్నంత విశ్వాసం కూడ వీరికి లేకుండా పోయినదే!. అతడు ఇలా సమాధానం ఇచ్చెను ఒకవేళ ఇతడు అసత్యుడే అయినచో దేవుడే స్వయముగా నశించును. నా విషయంలో కూడ నిష్పాపరతతో ఆలోచించినచో ఇలాంటి సమాధానమే ఇచ్చేవారు. ఆపై దేవుడు నా పరంపరకు సహాయ సహకారములను అందించుచున్నాడా? లేకా నా పరంపరను నాశనం చేయుచున్నాడా? అని పరిశీలన దృష్టితో చూసేవారు." (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 30-31, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఒక చిన్న నగరము నుండి వెలువడినీ సందేశము నేడు అల్లాహ్ తాలా కృపానుసారము 210 దేశాలలో వ్యాపించినది. ఇదే వారి సత్యమునకు నిదర్శనము. 30,40 సం॥ తరువాత కూడ అహ్మదియ్యత్ సందేశము చేరుతుందో చేరదో తెలియని సుదూర ప్రాంతాలకు కూడ సందేశము అందడమే కాకుండా, ఇంతటి దృఢ విశ్వాసము గల వారిని అల్లాహ్ తాలా ఎలా పుట్టించెను ? అని ఆశ్చర్యము కలుగుతుంది. ఒక సంఘటన తెలుపుతాను.

ఆఫ్రికా ఖండములో బేనిన్ అను ఒక చిన్న దేశం గలదు. అందులో 2012వ సం॥లో జమాఅత్ స్థిరపడెను. అక్కడి ఒక గ్రామములో ఇబ్రాహీమ్ గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. అంతకు ముందు వీరు సాధారణ ముస్లింలు, చాలా ధార్మిక విజ్ఞానము గలవారు. అహ్మదియ్యత్ స్వీకరించిన తరువాత వారు వినయ, విధేయతలో చాలా


అభివృద్ధి చెందిరి. తమ బంధువులకు, సోదరులకు అహ్మదియ్య సందేశము అందించడం ప్రారంభించిరి. ఇతడు తన ప్రచారంతో మమ్ములను మా పురాతన ధర్మము నుండి దూరం చేయుచున్నాడని భావించిన అతని సోదరుడు అతని ప్రచారం పట్ల ఆగ్రహానికి గురై తన సోదరునితో జగడమాడడం ప్రారంభించెను. అయినను వారు ప్రచారము చేస్తూనే ఉన్నారు. ప్రజలకు అహ్మదియ్యత్ మరియు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను గూర్చి పరిచయం చేస్తూనే ఉన్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు వారి కృషి వలన చుట్టు ప్రక్కల గల మూడు గ్రామాలలోని ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఇతడు అహ్మదియ్యత్‌ను వ్యాపింపజేస్తూనే ఉన్నాడు. కావున ఇతడికి తగిన శాస్తి ఇతనిని హతమార్చడమేనని భావించిన వారి సోదరుడు తన మిత్రునితో కలసి వీరిని హతమార్చుటకు ప్రణాళిక రచించెను. ఇబ్రాహీం గారిట్లు తెల్పిరి. ఆ సమయంలో నేను ఒక స్వప్నములో ఇట్లు చూసితిని. నా పెద్ద సోదరుడు, అతని మిత్రుడు కలసి ఒక గుంత త్రవ్వి అందులో దేనినో పాతిపెట్టుచుండిరి. మరల ఇబ్రహీం గారిట్లు అనిరి. స్వప్నము తరువాత మూడు రోజులకు వారి పెద్ద సోదరుని మిత్రుడు అకస్మాత్తుగా అనారోగ్యమునకు గురి అయ్యి అతి తొందరలోనే మరణించెను. అందుకు వీరి పెద్ద సోదరుడు నా అహ్మదియ్య సోదరుడు నా మిత్రునిపై మంత్ర తంత్రాలు చేసినాడని ఆరోపణలు చేయడం మొదలు పెట్టెను. మరల ఇబ్రహీం గారిట్లు తెల్పిరి. కొన్ని రోజుల తరువాత నేను మరొక స్వప్నమును చూశాను. నా సోదరుడు ఒక చెట్టు ప్రక్కన నిలిచి తనను తాను కొలుచు కొంటున్నాడు. ఎవరైనా చనిపోతే అతనికి సమాధి త్రవ్వుటకు ఒక చెట్టు కొమ్మతో భౌతికకాయాన్ని కొలిచే ఆచారము ఆ ప్రాంతములో గలదు. కొన్ని రోజుల తరువాత గర్భవతిగా ఉన్న వారి పెద్ద సోదరుని భార్య అకస్మాత్తుగా అనారోగ్యమునకు గురి అయ్యి రెండు రోజులలోనే మృతి చెందినది. అంతేగాకా అతని పిల్లలందరు ఆనారోగ్యమునకు గురి అవుచుండిరి. అయినా కూడ అతనిపై ఏలాంటి ప్రభావం పడలేదు. అతని సోదరుడు మాత్రం ఇతడు మంత్రాలు చేసే వ్యక్తి అని ఆరోపణలు చేయుచు అక్కడి స్థానిక చీఫ్‌కు ఫిర్యాదు చేసి సహాయమును కోరెను. అందుకు ఆ చీఫ్ నీవు కొన్ని డబ్బులు తీసుకొనిరా! నీ సమస్యకు పరిష్కారమును చూపెదనని సలహా ఇచ్చెను. ఫలితముగా వారి సోదరుడు నగదు చెల్లించెను. ఇబ్రాహీమ్ గారిని చీఫ్ పిలిచి నీవు ఇదేమి చేస్తున్నావు?. అని కోపగించుకొనెను. నీవు ఈ క్రొత్త మతమునెందుకు అవలంభించావు. దీనిని వెంటనే వీడుము. ప్రాయశ్చిత్తము చేసుకొనుము. లేనిచో రేపటి సూర్యోదమును నీవు చూడవని, రేపటి రోజు నీవు చూడవని హెచ్చరించెను. అందుకు ఇబ్రాహీమ్ గారిట్లు సమాధానమిచ్చిరి. నేను ఈ మతమును సత్యమైనదని భావించి స్వీకరించాను. కనుక దానిని నేను వీడిచిపెట్టలేను. ఇక మరణం విషయమునకు వచ్చినచో జననం, మరణం అల్లాహ్ చేతిలో ఉన్నది. అందుకు ఆ చీఫ్ ఈ ప్రాంతానికి దేవుడిని నేనే. నాకిష్టమొచ్చినట్లు నేను చేస్తాను. నేను ఏమి తీర్మాణం చేయబోతున్నానో నీకు బాగా తెలుసు. రేపటి వరకు నీవు చనిపోదువని నేను ఒకరి గురించి తెల్పినచో అతడు తప్పక చనిపోవును అని హెచ్చరించెను. కాని అందుకు ఇబ్రాహీం గారు మిమ్ములను నమ్మేవారిని గురించి మీరు శాసించవచ్చును. కాని ఈ విషయంలో నేను మిక్కిలి మాట్లాడదలచుకోలేదు. కాని నేను ఆ మతమును వీడదలచుకోలేదు. ఎందుకనగా ఇదే నిజమైన, సత్యమైన ఇస్లాం ధర్మం అని సమాధానమిచ్చెను. ఇది విన్న తరువాత ఆ చీఫ్‌కు చాలా కోపం వచ్చింది. ఇతన్ని గదిలో బంధించమని అతడు తన వారిని ఆదేశించెను. వారు ఇబ్రహీం గారిని బలవంతముగా తీసుకొని వెళ్ళుచుండగా మీరు ఈ వ్యవహారంలో తల దూర్చకండి, మీరు ఈ వ్యవహారమును ఇక్కడే వదలివేయండి, నన్ను బంధించకుము, వదలివేయుమని వారిని ఇబ్రహీం గారు హెచ్చరించిరి. మొత్తనికి అక్కడి వారు చాలా అత్యాశపరులు. అందుకే కొంత నగదును తీసుకొని ఇబ్రహీం గారిని విడిచిపెట్టిరి. మరుసటి రోజు ఆ చీఫ్ సూర్యుని కిరణాలు చూడడానికి ముందే చీఫ్‌కు పక్షవాత రోగము వచ్చెనని, అతడు కదలలేని స్థితిలో ఉన్నాడని వార్త తెల్లవారె సరికి గ్రామ నలు దిక్కులకు వ్యాపించింది. రెండు మూడు రోజుల తరువాతనే అతడు మృతి చెందెను. దీనిని చూసి ఇబ్రహీం గారి సోదరుడు మా మధ్యసంది కుదర్చమని తమ కుటుంబ పెద్దలతో మనవి చేసుకొనెను. మరల వారి పెద్ద సోదరుడు నాకెవరితో వివాదము లేదు. మేము నిశ్చయముగా సంధినే కోరుకుంటాము, ఇదే నిజమైన ఇస్లాం సందేశమని తన అబిప్రాయమును వెల్లడించెను. ఆ చీఫ్ మరణించిన తరువాత ఈ సంకేతము ఆ ప్రాంతములో చాలా ప్రభావమును చూపెను. దీనిని గూర్చి అనేకులు చర్చించుకోసాగిరి. అహ్మదియ్యత్ సత్యము ఋజువయ్యేను. ఇలాంటి ఎన్నో సంకేతములు నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపనలో వెలువడుచున్నవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నేను అల్లాహ్‌పై ప్రమాణము చేసి చెబుతున్నాను. నా సత్యము కొరకు వేలాది సంకేతములు బహిర్గతమైనవి. అగుచున్నవి. భవిష్యత్తులో కూడ అగును. " (నిలిపివేయబడ్డాయని కాదు. వారిట్లు తెల్పిరి. రాభోవు రోజులలో కూడ వెలువడును.) "ఒకవేళ ఇది మానవ కల్పితమైనచో ఇందుకు ఇంతటి సహాయ సహకారములు ఏనాడు అందేవి కావు." ( హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22,పుట 48) ఇది అల్లాహ్ తాలా ప్రణాళిక అయినందునే అతని సహాయ సహకారములు అందుచున్నవి.

మరొక సందర్భములో సంస్కర్త యొక్క ఆవశ్యకత, మసీహ్ మౌవూద్ అవసరమును గూర్చి తెల్పుచూ ఇట్లనిరి:

"ఏ విధముగానైతే ప్రతి పంట కోతకు ఒక సమయం ఉంటుందో అదే విధముగా దుర్మార్గులను వేరు చేయుటకు కూడ ఒక సమయం ఉంటుంది." (ప్రపంచములో వ్యాపించిన అలజడులు, అల్లరులను అంతమొందించు సమయం ఆసన్నమైనది). మరల వారిట్లనిరి. "సజ్జనులను అవమానించడంలో, హేళన చేయడంలో

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

MUJEEB


హద్దులు దాటిపోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు (వారిట్లు తెల్పిరి, నవూజు బిల్లాహ్) ఈగలకు , దోమలకు ఇచ్చినంత గౌరవ మర్యాదలను కూడ ఇవ్వడం లేదు. ప్రజలు కీటాకాలను చూసి కూడ భయపడుతుంటారు. చీమల నుండి కూడ జాగ్రత పడుతుంటాడు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించుదానికి ఏ మాత్రం భయపడడం లేదు. **కజ్జబు బి ఆయాతినా** అను సూక్తికి అనుగుణముగా నిలుస్తున్నారు. ఎంతగా వారి నోరు తెరుచుకుంటుందో అంతగా తెరుస్తున్నారు. నోరు తెరచి దౌర్జన్యము, దూషణలకు పాల్పడుచునారు. కావున అల్లాహ్ తాలా వీటిని దూరం చేయవలసిన సమయం నిజముగా ఆసన్నమైనది. ఇలాంటి సమయంలోనే అతడు ఎల్లప్పుడు ఒక వ్యక్తిని అవతరింపజేస్తాడు. అతడు దేవుని గౌరవ, ప్రతిష్టల పట్ల చాలా పౌరుషంను ప్రదర్శిస్తాడు. ఇలాంటి వారికి అంతర్గతమైన సహాయ సహకారములు అందుతుంటాయి. వాస్తవానికి అల్లాహ్ తాలా స్వయముగా తానే అన్ని చక్కదిద్దుతాడు. కాని అతడు అవతరింపజేయుటలో ఒక సాంప్రదాయమును పూర్తి చేసిన వాడగును. **వలన్ తజిదా లి సున్నతిల్లాహి తబ్దీలా"**. కావున అల్లాహ్ తాలా తన సాంప్రదాయం ప్రకారం నన్ను అవతరింపజేయు సమయం ఇప్పుడు ఆసన్నమైనది.".

మరల వారిట్లు తెల్పిరి: " దేవుని గత ధర్మపుటలను క్షుణ్ణముగా పరిశీలించినచో తెలియునదేమనగా, ఏదేని విషయం హద్దులు దాటి పోయినప్పుడు ఆకాశంలో ఏర్పాట్లు ప్రారంభమగును. ఇది ఏర్పాట్లు చేసుకునే సమయము ఆసన్నమైనదనుగకు ఇది ఒక సంకేతము. సమయాను కూలముగా, అవసరానికి అనుగుణముగా రావడమే ప్రవక్తల, , సందేశహరుల, ధార్మిక సహాయకుల స్వచ్చతకు ఒక గొప్ప నిదర్శనం. ఆకాశంలో ఏర్పాట్లు చేయు సమయం ఇది కాదా?, అని ప్రజలను ప్రమాణం చేసి చెప్పమనుము. (ఇదే ఆ సమయం కాదని ప్రమాణం చేసి చెప్పండి?. అనివారు ప్రజలను అడుగుచున్నారు. ఇది ఆ సమయమే. నేడు కూడ అనేకులు మాకొక సంస్కర్త కావలెనని కోరుకుంటున్నారు. పాకిస్తాన్ మౌల్వీలు కూడ ఒక సంస్కర్త రాక కోసం ఎదురు చూస్తున్నారు, కాని మసీహ్ మౌవూద్‌ను మాత్రం తిరస్కరిస్తున్నారు.) మరల వారిట్లనిరి. కాని గుర్తుంచుకోవలసి నదేమనగా అల్లాహ్ తాలా స్వయముగా తానే అన్ని ఏర్పాట్లను చేయును. మేము మా జమాఅత్ సభ్యులు అందరు గదులలో కూర్చున్నను అతని కార్యము కొనసాగుతూనే ఉండును. దజ్జాల్ క్షీణదశకు చేరుకొనును. **తిల్‌కల్ అయ్యాము నుదావిలుహా బైయినన్నాసి."** (ఈ విధముగానే రోజులు మారుతుంటాయి). మరల ఇట్లనిరి. "దాని ఎదుగుదలయే దాని క్షీణదశ సమయం ఆసన్నమేనదని సాక్షమిస్తుంది." ( ఏదేని పనిలో ఎవరైన దాని అంతిమ ఎదుగుదలకు చేరుకున్నచో, ఆకరి స్థాయికి చేరుకున్నచో, నేనే అందరికి యజమానినని, అభివృద్ధి యంతయు తనతోనే ముడిపడియున్నదని భావించెదరు, అప్పుడే వారు ఆ శిఖర స్థాయి నుండి ఒక్కసారిగా క్రిందిస్థాయికి పడిపోవుదురు. అదే విధముగా నేడు ఆధిపత్య దోరణి గల వారి శక్తులు కూడ క్షిణదశకు చేరుకోబోవుచున్నాయి. వారు ఇస్లాం ధర్మమునకు వ్యతిరేకులే అయినను, లేదా అహ్మదియ్యత్‌కు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌కు వ్యతిరేకులు అయినను క్షిణించును). మరల ఇట్లనిరి. " ఒక రోజు తప్పక క్రిందివైపు మొగ్గునని దాని ఎదుగుదలయే సాక్షమిస్తున్నది. " ( చివరి అంచుల వరకు ఎదిగినది, కావున ఇకపై నేలకు వంగునని దాని బాహ్య స్థితులు తెల్పుచున్నాయి.) " దాని జనసాంద్రతయే దాని వినాశనమునకు కారణమగును." (వారు శక్తిలోను, జనాబ సంఖ్యలోను అధికముగా ఉన్నారని భావించెదరు. కాని వాటి వలనే చివరికి వారికి వినాశం వాటిల్లునని త్వరలోనే గ్రహించెదరు). "చల్లని గాలి వీస్తున్నది. అల్లాహ్ తాలా కార్యములు నెమ్మదిగా పరిపూర్ణ స్థాయికి చేరుకొనును." (మంచిది, సంకేతములు బహిర్గతమవుచున్నాయి. దైవకార్యములు నెమ్మదిగా కొనసాగుతుంటాయి. ఇన్షా అల్లాహ్ అవి పూర్తి స్థాయికి చురుకొనును.). మరల వారిట్లనిరి. "ఒకవేళ మా వద్ద ఎలాంటి ఆధారము లేకున్నను శిలువను ముక్కలు ముక్కలు చేయుటకు మసీహ్ ఇంత వరకు ఎందుకు అవతరించలేదని నేటి కాలంను క్షుణ్ణముగా ఆధ్యాయణం చేస్తూ ముసల్మానులు పిచ్చివారి వలే నలువైపుల తిరుగుతూ అన్వేషణ ప్రారంభించవలసింది. అంతేగాని అతనిని తమ వివాదములను పరిష్కరించుటకు పిలువవలసింది కాదు." (ఇస్లాంకు ఒక పౌరుషం గలదు. ఇస్లాంపై వచ్చు ఆరోపణలను ఖండించుటకు పిలవాలి, మసీహ్‌ని అన్వేషించాలి, అంతేగాని తమ స్వీయ సమస్యల పరిష్కారానికి మాత్రం పిలవకుండ ఉండవలసింది.) మరల ఇట్లనిరి. "ఎందుకనగా అతని ప్రధాన కర్తవ్యము శిలువను ముక్కలు ముక్కలు చేయడం. అదే నేటి కాలపు ఆవశ్యకత." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 396-398, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అదే విధముగా మరొక చోట వారిట్లు తెల్పిరి." నాస్తికత్వం కూడ అధికముగా వ్యాపించుచున్నది. దానిని ఖండించుటకు కూడ నేను వచ్చాను. "(మల్ఫూజాత్ సంపుటి7,పుట 28, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లు తెల్పిరి. " అందుకే వారికి మసీహ్ మౌవూద్ అని నామకరణం చేయడం జరిగింది. ఒకవేళ ముల్లాలకు మానవజాతి శ్రేయస్సు, ప్రయోజనం దృష్టియందున్నచో మాతో ప్రవర్తినట్లుగా వారు ఏ మాత్రం ప్రవర్తించేవారు కాదు. మాకు వ్యతిరేకముగా ఫత్వా జారి చేసి, ఇప్పటి వరకు వారు ఏమి సాధించారో ఒక్కసారి ఆలోచించుకోవాలి. దేవుడు స్వయముగా ఇది కావాలని ఆదేశించినచో దానిని అడ్డుకొను వారు ఎవరు ఉన్నారు. " (ఫత్వా జారి చేసినందున వారికి ఎలాంటి ప్రయోజనం కల్గింది. జమాఅత్ రోజు రోజుకు అభివృద్ధి చెందుతూనే ఉంది. ఎందుకనగా అల్లాహ్ తాలా ఇది కావాలని ఆశించినప్పుడు అది పూర్తి అవుతూనే ఉంటుంది. దానిని ఎవరు ఆపలేరు).

మరల వారిట్లనిరి: " మనకు వ్యతిరేకముగా ఉన్నవారు కూడ ఒక రకముగా వీరు మన సేవకులు, పనివారే. ఎందుకనగా ఏదో ఒక రకముగా వారు మన సందేశమును తూర్పు నుండి పడమరలకు చేరవేస్తున్నారు." ( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 398, ముద్రణ


| ఇమామ్ వాఖ్యము. | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు : ముహమ్మద్ నజీర్ అహ్మద్,
అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

| ఇమామ్ వాఖ్యము. | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు : మహ్మూద్ అహ్మద్ బాబు,
అమీర్ జిల్లా మహబూబ్ నగర్ (తెలంగాణ)

1985, ప్రచురణ ఇంగ్లాండ్)

వ్యతిరేకించేవారు వాస్తవానికి వారి వ్యతిరేకతల వలన అహ్మదియ్య సందేశమును మరియు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ఇతరుల వరకు వ్యాపింపజేస్తున్నారు. ఎందుకనగా ఇలా కూడ ప్రజలకు తెలుస్తుంది. ఫలాన మౌల్వీ వ్యతిరేకించడం వలన, ఫలాన ప్రాంతములో మీకు వ్యతిరేకముగా కుట్రలు జరుగుచున్నందున మాలో ఒక అన్వేషపు కోరిక కల్గిందని అనేకులు లేఖలు వ్రాస్తుంటారు, సంప్రదింపులు జరుపుతుంటారు. నేడు ఇంటర్‌నెట్ ద్వారా కూడ అన్ని ప్రాంతాల వారికి జమాఅత్ లెటరెచర్లు అందుబాటులో ఉన్నాయి. అనేక విషయాలను గూర్చి తెలుసుకోవచ్చును. భేదభావాలను కూడ అధ్యాయణం చేయవచ్చు. ఆ విధముగా వాస్తవాలను ఆధ్యాయణం చేసిన తరువాత మేము జమాఅత్‌ను స్వీకరించుచున్నామని కూడ వ్రాస్తుంటారు. ఈ విధముగా కూడ మౌల్వీల వ్యతిరేకత ప్రచార అస్త్రముగా పనిచేస్తుంది.

మేము ఇప్పటికే ఇస్లాం బోధనలను అనుసరిస్తున్నాము, ఇప్పటికే ఇన్ని వర్గములున్నవి. మరో క్రొత్త వర్గమును సృష్టించుకోవలసిన అవసరమేమిటి? మీ సంస్థలో ఎందుకు ప్రవేశించాలి? అని కొందరు వేసే ప్రశ్నలకు సమాధానమిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. కొన్ని సందర్భాలలో మన అహ్మదీయులు కూడ ఆరోపణలు చేయువారి ముందు మౌనంగా ఉంటారు. వారికి ఏమి సమాధానం ఇవ్వాలో తెలియక ఆ కాలంలో మరియు నేడు కూడ ఇలా నిశబ్దమును వహించేవారు ఉన్నారు.

వారిట్లనిరి: " ఈ జమాఅత్ అవసరం ఎందుకు వచ్చింది? అని ఆరోపించేవారు అనేకులు ఉన్నారు. మేము నమాజ్‌లు సల్పడంలేదా?, ఉపవాసదీక్షను కొనసాగించడం లేదా? అని ప్రశ్నిస్తుంటారు. ఇలా వారు తమను తాము మోసము చేసుకొనుచున్నారు. కొందరు అమాయకులు ఇటువంటి వారి మాటలు విని మోసపోయే అవకాశము ఎక్కువగా ఉందనడంలో అతిశయోక్తి లేదు. పైగా వారితో కలసి మనము నమాజ్ చదువుచున్నప్పుడు, ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్నప్పుడు, దేవున్ని స్మరించుకున్నప్పుడు ఇలాంటి ఒక క్రొత్త అలజడి సృష్టించవలసిన అవసరం ఎందుకు వచ్చింది.? అని అడుగుతుంటారు."( ఒక క్రొత్త వర్గమును ఏర్పాటు చేశారు, ఎందుకు ఇలా అలజడలు సృష్టిస్తున్నారు. మేము నమాజ్‌లు సల్పుచున్నాము, ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్నాము. అలాంటప్పుడు మీ లాంటి క్రొత్త వర్గములో చేరవలసిన అవసరం ఎందుకు వచ్చినదని ప్రశ్నిస్తుంటారు). వారిట్లనిరి. " ఇలాంటి మాటలు అవివేకము, అజ్ఞానము వలన వచ్చునని గుర్తుంచుకొనుము. ఇది నా పని కాదు. ఒకవేళ ఒక అలజడి ఏర్పడినచో దానిని అల్లాహ్‌యే సృష్టించాడు. ఎందుకనగా ఈ జమాఅత్‌ను అల్లాహ్‌యే స్థాపించెను, నేను ఈ జమాఅత్‌ను స్థాపించలేదు." ( నేను స్థాపించలేదు, అల్లాహ్ తాలాయే స్థాపించెను) "ఎందుకనగా విశ్వాసము బలహీనమగుచు తుదకు విశ్వాస శక్తియే కనుమరుగయ్యే స్థాయికి దిగజారింది. కావున ఈ జమాఅత్ ద్వారా నిజమైన విశ్వాస స్ఫూర్తిని మరల నింపాలని అల్లాహ్ తాలా సంకల్పించెను. కనుక ఇలాంటి స్థితిలో అలాంటి వారి విమర్శ నిరాధారమైనది, నిష్ప్రయోజన మైనదగును. ఇలాంటి అనుమానంలు ఏ మాత్రం కూడ ఎవరి హృదయాలలో కలుగకూడదు. ఒకవేళ పూర్తి శ్రద్ధతో గమనించినచో ఇలాంటి అనుమానములు రేకెత్తవు. శ్రద్ధగా ఆలోచించనప్పుడే ఇలాంటి అనుమానములు రేకెత్తును. కొందరు బాహ్య స్థితులను చూసి ఇతర ముస్లిములు కూడ ఉన్నారు కదా? అని అంటూ ఉంటారు. ఇలాంటి అనుమానముల వలన త్వరగా మానవులు నాశనమైపోతుంటారు." మరల ఇట్లనిరి. " ఇలాంటి వారి కొన్ని లేఖలను కూడ నేను చదివాను. చూడడానికి వారు మన జమాఅత్‌లో ఉన్నారు."(బైఅత్ చేశారు). " ఇతర ముసల్మానులు నమాజ్‌లు సల్పుచున్నారు, కలిమాను చదువుతారు, ఉపవాస దీక్షను పాటిస్తున్నారు, సత్కార్యములు చేయుచున్నారు, సజ్జనులుగా కనిపిస్తున్నారు, అయినా కూడ మరో క్రొత్త జమాఅత్ అవసరం ఎందుకు వచ్చింది? అని అనేకులు వారిని ప్రశ్నిస్తున్నట్లు వారు లేఖలలో వ్రాస్తుంటారు." వారిట్లనిరి. "వీరు నిస్సందేహముగా మా బైఅత్‌లో చేరి ఇలాంటి అనుమానములను, ఆరోపణలను విని ఏ విధముగా సమాధానం ఇవ్వాలో తెలియక లేఖలు వ్రాస్తుంటారు. ఇలాంటి వారి లేఖలు చదివిన తరువాత వీరు మా అవతరణ లక్ష్యమును, ఉద్దేశమును అర్థం చేసుకోలేదని వారిపై విచారం, దయ కల్గుతుంది. ఆచరణ పరంగా వారు మనవలే ఇస్లాం సిద్దాంతాలను పాటిస్తున్నారు కదా!, ఇస్లాం బాధ్యతలను నెరవేర్చుచున్నారు కదా! అని ఇలాంటి వారు చూస్తుంటారు. కాని వాస్తవమైన స్ఫూర్తి వారిలో లేదు." (కేవలం ఆచరముగా మాత్రమే చేయకూడదు. బాహటంగా కూడ చేయకూడదు. వాస్తవానికి నిజాయితితో కూడిన ఆరాధనలు చేయవలెను. ఆపై ఇతర బాధ్యతలు కూడ నెరవేర్చవలెను.) "అందుకే ఇలాంటి మాటలు, అనుమానములు మంత్రమువలే ప్రభావం చూపును." (అనుమానం రేకెత్తినప్పుడు, ఇతరులు మాట్లాడే మాటలు మంత్రము వలే ప్రభావితం చేస్తాయి.). " మానవుని పాపముల నుండి కాపాడునట్టి స్వచ్ఛమైన విశ్వాసమును మేము వారిలో కల్పించుటకు వచ్చామని అలాంటి సమయంలో వారు ఆలోచించరు. ఈ ఆచారములను, సాంప్రదాయాలను అనుసరించు వారిలో ఈ స్వచ్ఛమైన విశ్వాసం లేదు. వారి దృష్టి బాహ్యంపై గలదు కాని, వాస్తవంపై కాదు. వారి చేతులలో పొట్టు ఉన్నది కాని, సారం లేదు." (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 237-239, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్). మొత్తానికి ముస్లింలు నిస్సందేహముగా బాహ్యముగా ఆచరించుచున్నారు. కాని వారిలో అంకితభావం లేదు. దైవభీతి లేదు.

ముస్లిములనబడు వారి కర్మలు సత్కర్మలైనచో వారికి సత్ఫలితములు ఎందుకు కలగడం లేదు? అనే విషయమును ప్రస్తావిస్తూ మరొక సందర్భంలో ఇట్లనిరి.

వారిట్లనిరి: "ఆ ప్రజలు" ( అనగా కొందరు ముసల్మానులు) " మేము **లా ఇలాహ్ ఇల్లల్లాహ్** ను ఉచ్ఛరిస్తాము, నమాజ్‌లు సల్పుతాము, రమజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తాము. జకాత్ కూడ చెల్లిస్తాము అని ఆలోచిస్తారు కాని, ఇస్లాంకు విరుద్ధముగా మనలో ఏ అంశం ఉన్నది అనే విషయాన్ని మాత్రం వారు ఆలోచించడం లేదు." (అనగా అహ్మదియేతర ముసల్మానులు, ఇతర ముసల్మానులు మేము ప్రతీది ఇస్లాంనకు అనుగుణముగానే చేస్తున్నాము. మేము మీతో కలసి ఇంకా ఇస్లాం వాస్తవాన్ని మంచిగా అర్థం చేసుకోవలసిన పని ఏమైన ఉన్నదా? ఎందుకనగా మేము లా ఇలాహ్ ఇల్లల్లాహు ను పఠిస్తాము, నమాజ్‌లను సల్పుతాము, ఉపవాసములను కొనసాగిస్తాము, జకాత్ కూడ చెల్లిస్తున్నాము. వారిట్లనిరి ఇవే సర్వం కాదు.) మరల ఇట్లనిరి. " నేను తెల్పునదేమనగా వారి కర్మలు సత్కార్యపు ప్రామాణికమునకు అనుగుణముగా లేవు. అవి కేవలం ఒక పొట్టువలె యున్నవి. సారం అందులో ఏమియు లేదు. ఒకవేళ వారి దృష్టిలో అవే సత్కార్యాములైనచో మరి ఎందుకు మంచి ఫలితాలు వారికి అందడం లేదు?. అన్నిరకాల సమస్యలనుండి, కల్పితాల నుండి దూరముగా ఉన్నప్పుడే అవి సత్కార్యములు అనబడును. కాని వారిలో ఈ విషయమెక్కడ ఉన్నది?. ఒక వ్యక్తి విశ్వాసుడై యుండి, నిష్టాపరతను

పాటిస్తూ, సత్కార్యాములు చేయువాడైనచో వారు సత్యవంతుల వర్గమునకు శత్రువుగా ఎందుకు మారును?. వాస్తవానికి వీరు మనలను విచ్చలవిడి గలవారని, నాస్తికులని అంటూ ఉంటారు, వీరికి ఏ మాత్రం దేవుని భయం లేదు. అల్లాహ్ తాలాయే నన్ను అవతరింపజేశాడని నేను అల్లాహ్ ప్రమాణముగా తెల్పుచున్నాను. ఒకవేళ అల్లాహ్ తాలా వైభవము అతని హృదయంలో ఏ మాత్రం ఉన్నను అతడు తిరస్కరించేవాడు కాదు. పైగా దేవుని వైభవమును తగ్గించు వారమవుచున్నామా? అని అతడు భీతిల్లేవాడు. వారిలో అల్లాహ్‌పై స్వచ్ఛమైన విశ్వాసం, నమ్మకం ఉన్నప్పుడే ఇది వారిలో సాధ్యమగును. వారు ప్రళయకాల దినము నుండి భీతిల్లేవారు. **లా తఖ్ఫు మా లైస లక బిహీ ఇల్మ్** కు అనుగుణముగా నడుచుకునేవారు. " (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 343, ఎడిషన్ ప్రచురణ ఇంగ్లాండ్). అనగా మీకు తెలియని విషయాలను గూర్చి మాట్లాడకుము.

అంతర్గత, బాహ్యాంతర వివాదములు, దాడుల నుండి ఇస్లాంను రక్షించుటయే మసీహ్ మౌవూద్ ఆగమన ఉద్దేశమని. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ వార్త అందించిరని తెల్పుచూ వారిట్లనిరి.

"చివరి కాలములో రెండు రకాల కుట్రలు ఏర్పడునని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వార్తనందించిరి. ఒకటి అంతర్గతమైనది. రెండవది బహిర్గతమైనది. ముస్లిములు సత్యమైన మార్గదర్శనమును అవలంభించక పోవడం, షైతానీ ప్రభావితములకు గురి కావడం అంతర్గత కుట్ర అనబడును. (వారిలో సత్కార్యమనేది ఏది ఉండదు.) మధ్యం సేవించడం, వ్యభిచారం చేయడం, జూదమాడడం వంటి అన్ని రకాల చెడులు వారిలో ఉండును. అల్లాహ్ తాలా పరిమితులను వారు దాటిపోవుదురు. దైవారాధనకు ప్రాముఖ్యత నివ్వరు. నమాజ్‌లను, ఉపవాస దీక్షలను వదిలివేయుదురు. దైవాదేశాలను అవమానించెదరు. పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను హాస్యప్రదం చేయుదురు. ( ఇది ముసల్మానుల అంతర్గత కుట్రలు, వారి కర్మలు పూర్తిగా చెడిపోవును. ముసల్మానులలో అనేకులు ఈ విధముగానే ఉందురు. ముసల్మానులు పరస్పరం ఒకరు మరొకరిపై ఏవి ధముగా దౌర్జన్యం చేసుకుంటున్నారో ముస్లిం దేశాలను చూసినచో మనక కనిపించును) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఉనికిపై నిందారోపణలు చేయుట బయటి కుట్ర అనబడును. ( నేడు ఇది కూడ చాలా తీవ్రమైనది.) అన్ని రకాల దాడులతో ఇస్లాంను కించపరచడం, అవమానించడం, ఇస్లాం నామమును చెరపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. మసీహ్ దైవత్వమును ఒప్పించుటకు , అతని శిలువ శాపమును విశ్వసింపజేయుటకు అన్ని రకాల ప్రయత్నములు, కుయుక్తులకు పాల్పడుదురు. మొత్తానికి ఆ కాలంలో తలెత్తు అంతర్గత, బహిర్గత కుట్రలను తుద ముట్టించుటకు నీ సమాజంలోనే ఒక వ్యక్తిని అవతరింప జేయుదునని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు శుభవార్తను అందించడం జరిగింది.

### ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

అతడు బహిరంగ కుట్రలైన మసీహ్ సిద్ధాంతమును రద్దుచేయును. అందుకే అతడు మసీహ్ ఇబ్నే మరియం అనబడును. అదే విధముగా వారు అంతర్గత వివాదములను రూపుమాపుచూ దైవదాసులను సత్య మార్గంపై నడిపించును అందుకే వారు మహ్దీ అని పిలువబడుదురు. ఈ శుభవార్తను గూర్చియే వ ఆఖరీన మిన్ హుం లో సూచన గలదు.

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 444-445, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్.)

మనము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించితిమి. కనుక అల్లాహ్ తాలాతో మన బంధము దైవభీతి ప్రమాణము ఇతర ముస్లిముల కంటే ఎక్కువగా ఉండవలెను. వారు పేర్కొన కర్మల స్థితి మన కర్మల స్థితి ఒకటై ఉండకూడదు. మన కర్మల స్థితి ఇతరుల కంటే మెరుగ్గా ఉండవలెను. మన కర్మలు సదా అల్లాహ్ తాలా ప్రీతి ప్రకారము, సత్యమై ఉండవలెను. ఈ విషయమును గూర్చి వారిట్లనిరి.

"మానవుడు బైఅత్ చేసి ఈ జమాఅత్ సత్యమైనదని విశ్వసించినచో సరిపోదు." (సత్యాన్ని స్వీకరించినచో సరిపోదు) "ఇలా విశ్వసించడం వలన అతని శుభములు చేకూరును. సత్కార్యములు చేయనంత వరకు కేవలం విశ్వసించినంత మాత్రమున అల్లాహ్ ఆనందించడు. ఈ జమాఅత్‌లో చేరినందున పవిత్రుడిగా మారుటకు ప్రయత్నించుము, ధార్మికుడిగా మారుము, అన్ని రకాల చెడుల నుండి రక్షించుకొనుము. ఈ సమయాన్ని దుఆలతో గడుపుము. రాత్రింభవళు ళ్ళ విలపించుము. పరీక్ష కాలం వచ్చినచో దేవుని ఆగ్రహం కూడ అధికమగును. అలాంటి సమయంలో దుఆలు, విలపించుట, ధానధర్మాలు వంటివి చేసిచూపుము. తమ నాలుకలను మృదువుగా చేసుకొనుము. అస్తగ్ఫిరుల్లాహ్ పఠించడంను తమ దినచర్యగా మలుచుకొనుము. నమాజ్‌లలో దుఆల చేయుము. సామేత ఇలా కలదు. కష్టపడుతూ ఎవరు చనిపోరు. కేవలం అంగీకరించినంత మాత్రమున మానవునికి అది ఎలాంటి ప్రయోజనం చేకూర్చదు. ఒకవేళ మానవుడు విశ్వసించిన తరువాత దానిని నిర్లక్ష్యం చేసినచో అది కూడ ఎలాంటి ప్రయోజనంను చేకూర్చదు. ఆ తరువాత బైఅత్ వలన ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆందోళన చెందడం కూడ నిష్ప్రయోజనమే. అల్లాహ్ తాలా కేవలం మాటలతో సంతృప్తి చెందడు."

సత్కార్యములు అనగా ఏమిటి? అనే విషయాన్ని వివరిస్తూ మరల ఇలా తెల్పిరి.

"సత్కార్మలేమిటి? పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా విశ్వాసముతో పాటు సత్కర్మలను ప్రస్తావించెను. ఎలాంటి పీడనము లేని కర్మను సత్కర్మ అందురు. మానవుని కర్మలకు దొంగలు పడునని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. ఆ దొంగలెవరు?." (ఎలాంటి దొంగలు పడతారు?.) "అవి ప్రదర్శన, (మానవుడు ఇతరకు చూపించుటకు

### ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ

హ్రజత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ ఉమ్మడి రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాద్

చేయు పనులు) గర్వము. (గర్వమనగా ఒక పని చేసి మనస్సులోనే సంతోషపడడం.) అతనితో చోటుచేసుకునే వివిధ చెడులు, పాపములు వంటి వలన కర్మలు కూడ వృథా అగును. సత్కర్మ అనగా దౌర్జన్యము, గర్వము, ప్రదర్శన అహంకారము, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడాలనే ఆలోచనలు కూడ రాకుండ చూసుకోవడం. పరలోకములో కూడ సత్కర్మల వలన మానవుడు రక్షించబడినట్లే ప్రపంచములో కూడ రక్షించబడును. ( అనగా పరలోకములో కూడ సత్కర్మల వలన మానవుడు రక్షించబడును. సత్కార్యములు చేసినచో అల్లాహ్ తాలా రాజీ పడును. బహుమానములతో సత్కరించబడును. ఇదే విధముగా ప్రపంచములో కూడ సత్కార్యములు ప్రాపంచిక ఇబ్బందులు, కష్టముల నుండి మానవుడిని రక్షించును.) కుటుంబములో ఒక్క వ్యక్తి సత్కర్మలు చేసినా అందరు రక్షించబడదురు. కావున మీలో సత్కార్యముల ఆలోచనలు ఉద్భవించనంత వరకు కేవలం విశ్వసించడం వలన ఎలాంటి ప్రయోజనం లేదు. ఒక వైద్యుడు మందులను వ్రాసి ఇచ్చినచో దాని అర్థం వాటిని కొనుగోలు చేసి క్రమం తప్పకుండా వాడాలి. ఒకవేళ అతడు మందులను వాడకుండానే, ఆ చిట్టిని అలాగే దాచి పెట్టినచో అతనికి ఎలాంటి ప్రయోజనం చేకూరును.

ఇప్పుడు పశ్చత్తాపం ప్రకటించారు. ఈ పశ్చాత్తాపముతో మీరు ఎంత వరకు తమను తాము పవిత్రులుగా చేసుకుంటారో అల్లాహ్ తాలా చూడదలచెను. నేటి కాలంలో అల్లాహ్ తాలా ధార్మికత ఆధారముగా వేరు చేయాలని చూస్తున్నాడు. చాలా మంది దేవున్ని నిందిస్తుంటారు కాని తమ మనో భావాలను సరి చూసుకోవడం లేదు. మానవుని మనస్సే దౌర్జన్యం చేస్తుంది. అంతేగాని దేవుడు మాత్రం కరుణా ప్రపూర్ణుడు, దయామయుడు. కొందరికి వారి చేయు తప్పిదములు తెలిసిపోతుంటాయి. మరి కొందరికి వారు చేయు తప్పిదములు కూడ తెలియకుండా ఉంటాయి. అందుకే అల్లాహ్ తాలా సదా ఇస్తిఘ్ఫార్ చేస్తుండవలెనని ప్రేరేపించెను. మానవుడు అన్ని పాపముల నుండి అవి బాహ్యాంతర పాపములైనను, అంతరంగిక పాపములైనను, అతనికి తెలిసినా తెలియక పోయినా చెయ్యి, నాలుక, కాలు, ముక్కు , కన్ను అన్నింటికి చెందిన పాపముల నుండి ఇస్తాఘ్ఫార్ చేస్తుండవలెను. (అనగా శరీరంలోని ఏ భాగము కూడ, ఏ పని కూడ, ఏ వస్తువుతో నైనను పాపములు జరుగకుండా చూసుకోవలెను. శరీరములోని ప్రతి అవయవము పాపము నుండి దూరముండవలెనని ప్రార్థన చేయగలరు. ) ఈ రోజులలో ఆదమ్ అలైహిస్సలాం ప్రార్థన చేయవలెను. అదేమనగా, **రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇన్ లమ్ తఘ్ఫిర్లనా వతర్‌హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్.** ఈ ప్రార్థన ఆరంభములోనే స్వీకరించబడెను. నిర్లక్ష్యముగా జీవితము గడపకుము. నిర్లక్ష్యముతో జీవితము గడపనివారు శక్తికి మించిన ఆపదలో పడరు.(అనగా దైవభీతితో జీవితం కొనసాగించువారు ఎలాంటి ఆపదలలో, సమస్యలలో చిక్కుకపోరు). దైవాదేశము వెలువడనిదే ఏ ఆపద సంభవించదు. **రబ్బికుల్లి షైయిన్ ఖాదిముక రబ్బి ఫఅఫ్జుని వన్‌సుర్‌ని వర్‌హమ్‌ని** అనే ఈ ప్రార్థన అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా నాకు నేర్పేను. సాధనాలతో పనులు చక్క బడినను, సాధన రహితముగా పనులు చక్కబడినను సర్వము అల్లాహ్ ఆజ్ఞతోనే జరుగుతుంది అనేది మా విశ్వాసం. (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 274-276, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

అల్లాహ్ తాలా ఏదేని మాధ్యమమును ఏర్పాటు చేసినను, చేయకున్నను దేవుని చేతిలో అన్ని శక్తులు గలవు. అందుకే ఈ రెండు దుఆలను పదే పదే పఠించవలెను, వాటి వైపు శ్రద్ధ చూపవలెను, వాటిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించవలెను.

కావున ప్రతి అహ్మదీయుడు, మనలో ప్రతి ఒక్కరు మనం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినచో ఆ విశ్వాసపు హక్కును, బైఅత్ హక్కును నెరవేర్చుచున్నామా? లేదా?అని పరిశీలన చేసుకోవలెను. మనలో చాలా మంది పూర్తిగా నమాజ్‌లు కూడ చదవడం లేదని, నమాజ్‌ల వైపు శ్రద్ధయే లేదని, కొందరికి అస్తఘ్ఫిరుల్లాహ్ పఠనం వైపు ఏమాత్రం ఆసక్తి లేదని, ఒకరు మరొకరి హక్కులను నెరవేర్చుకొనుట వైపు ఆసక్తి చూపడం లేదనే విషయాలు నా దృష్టిలోకి వచ్చాయి. ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగుచున్నచో మనం సత్కార్యములు చేయువారమని, మనం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ వాగ్దానంను నెరవేర్చు వారమని మనం ఎలా చెప్పుకోగలం. ఇతరు వారి(అ)ని విశ్వసించకుండా పాపాత్ములైనారు, ఎవరైతే వారి (అ)ను స్వీకరించలేదో, తిరస్కరించారో వారు పాపాత్ములు అనబడుదురు. అలాంటప్పుడు మనం విశ్వసించి కూడ మనలో మార్పును కల్పించుకోనట్లేయితే, మనం చేసిన వాగ్దానంను నెరవేర్చలేక పోవుచున్నచో మనం కూడ పాపాత్ముల మగుదుము.

కావున ఎంతో శ్రద్ధతో మనం మనలను పరిశీలించుకోవలెను. మనం కేవలం నామ మాత్రముగా మసీహ్ మౌవూద్ దినోత్సవంను జరుపుకొను వారలము గాకుండా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించిన హక్కును నెరవేర్చు వారముగా అల్లాహ్ తాలా మనలను తీర్చిదిద్దుగాకా!, అన్నిరకాల అంతర్గత, బహిర్గత అలజడల నుండి తమను తాము రక్షించుకొను వారలగుదుము గాకా!. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు మనలను తన అభయంలో ఉంచుకొనును గాకా!, అన్నికష్టాల నుండి సమస్యల నుండి కాపాడుగాకా!. (ఆమీన్).

నేడు ఒక శుభవార్తతో కూడిన ప్రకటణ చేయుడం జరుగుతుంది. ఖాదియాన్ నుండి వెలువడే అల్ హకమ్ వార పత్రిక మరల నేటి నుండి పున:ప్రారంభించడం జరుగుతుంది. గతంలో రెండవసారి 1934లో ప్రారంభించినప్పుడు కొన్ని కారణాల వలన మూసివేయడం జరిగింది. కాని నేడు ఆంగ్ల బాషలో లండన్ నుండి మరల ప్రారంభించడం జరుగుతుంది. ఈ రోజు మసీహ్ మౌవూద్ దినోత్సవం. ఈ పత్రిక హ్రజత్ మసీహ్ మౌవూద్ కాలంనకు చెందినది. ప్రస్తుతం తక్కువ పేజిలలో ప్రచురించబడుచున్నను, ఇంటర్‌నెట్‌లో మాత్రం పూర్తి సంచిక అందుబాటులో ఉండును. జుమా ప్రసంగం వెంటనే అల్ హకమ్. ఆర్గ్ లో లభించును. అదే విధముగా మొబైల్ ఫోన్ , ట్యాబ్‌లెట్‌లో అల్ హకమ్ అనే ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని చదువవచ్చు. నేటి సంచిక మసీహ్ మౌవూద్ నెంబర్‌తో ప్రచురించడం జరిగింది. ప్రతి శుక్రవారం క్రొత్త సంచిక అప్‌లోడ్ చేయబడును. తక్కువ సంఖ్యలో ప్రచురించబడుచున్నను ప్రజలు ఈ పత్రిక నుండి ప్రయోజనం పొందవచ్చును. నేడు ప్రారంభించిన ఈ పత్రిక శాశ్వతముగా కొనసాగునది కావలెను. ఇది ఆంగ్లములో ప్రచురించబడు చున్నందున ముఖ్యముగా ఆంగ్ల భాష ప్రియులు దీని ద్వారా ప్రయోజనం పొంద వచ్చును. (ఇన్షా అల్లాహ్ తాలాహ్).

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

# " చందాల ప్రామాణికం మరియు వసియ్యత్ వ్యవస్థ ప్రాధాన్యత, శుభములు"

**ఉపన్యాసకులు:** కే. తారీఖ్ అహ్మద్, అధ్యకులు అహ్మదియ్య జమాఅత్ జాతియ్య యువకుల సంస్థ, ఖాదియాన్.

**సందర్భం:** వార్షిక బహిరంగా సభ 2018, ఖాదియాన్.

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُلْهِكُمْ اَمْوَالُكُمْ وَلَآ اَوْلَادُكُمْ عَنْ ذِكْرِ اللّٰهِ ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ۝ وَاَنْفِقُوْا مِنْ مَّا رَزَقْنٰكُمْ مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ اَحَدَكُمُ الْمَوْتُ فَيَقُوْلَ رَبِّ لَوْلَآ اَخَّرْتَنِيْٓ اِلٰٓى اَجَلٍ قَرِيْبٍ ۙ فَاَصَّدَّقَ وَاَكُنْ مِّنَ الصّٰلِحِيْنَ ۝

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి.

" ఇంతటి శుభకరమైన సమయమిది. ప్రాణాలు అర్పించమని ఎవ్వరిని అడుగడం లేదు. నేటి కాలం ధన త్యాగంను అర్పించు కాలమేగాని ప్రాణాలు అర్పించుకాలం కాదు. అది కూడ శక్తి సామార్థ్యలకు అనుగుణముగా మత్రమే." ( అల్ హఖమ్ ఖాదియాన్ జులై 10, 1903)

కిస్తియే నూహ్‌లో మరల ఇట్లనిరి.

" ప్రతి వ్యక్తి యొక్క స్వచ్ఛత అతని సేవాదృక్పథంతో గుర్తించ బడుతుంది. ప్రియులారా! ధర్మానికి మరియు ధార్మిక లక్ష్యసాధనకు కృషి చేయు సమయమది. దీనిని అవకాశముగా భావించుము. ఈ అవకాశము మరెన్నడు రాదు." (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 83)

శ్రోతలారా! నేటి ఈ శుభప్రదమైన జల్సాలో " చందాల ప్రామాణికం మరియు వసియ్యత్ వ్యవస్థ ప్రాధాన్యత, శుభములు" అనే అంశంపై మీ ముందు ప్రసంగించమని ఈ భవదీయుడిని ఆదేశించడమైనది.

శ్రోతలారా! నేనిప్పుడు మీ ముందు చదివి వినిపించిన అల్ మునాఫికూన్ అధ్యాయపు 10,11వ సూక్తుల అనువాదంను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబెహ్ రహ్మహుల్లాహ్ తాలా అనువాదంను అనుసరించి ఈ విధముగా గలదు.

" ఓ విశ్వాసులారా! మిమ్ములను మీ ఆస్తిపాస్తులు , మీ సంతానము అల్లాహ్ స్తుతి నుండి మైమరుపించరాదు. ఇట్లు చేసిన వారే నష్టపడువారు.

మేము మీకిచ్చిన దానిలో నుండి మీలో ఒకరికి మరణమాసన్నము గాక మునుపే ఖర్చు చేయుడు.(లేనిచో) అతడు ఇట్లనవచ్చును. ఓ నా ప్రభువు! నీవు నాకు కొంత కాలము వరకు సడలింపు నొసంగియుండినచో నేను తప్పక దాన ధర్మములు చేయువాడను, సన్మార్గులలోని వాడనై వుండును గదా!.

శ్రోతలారా! అల్లాహ్ తాలా ఈ సూక్తులలో ఒక గొప్ప విషయమును విడమర్చి తెలిపెను. మానవుడు ఈ లోకంను విడుచు సమయం ఆసన్నమైనప్పుడు " మరి కొన్ని రోజుల జీవితం లభించినచో ఎంత బాగుండును. నేను నిర్మోహమాటంగా దైవ మార్గంలో నాకు ప్రీతి పాత్రులైన వాటిని ఖర్చు చేసేవాడిని కదా?" అని అతనిలో తప్పకుండా ఆలోచనలు, ఆందోళనలు కల్గును. అంతేగాకా తన వద్ద ఉన్నదంతయు దైవ మార్గములో ఖర్చు చేయాలని ఆలోచించును. ఏదో ఒక విధముగా దేవుని ప్రీతిని పొందాలని ప్రయత్నించును.

ఇక్కడ ఉద్భవించు ముఖ్య ప్రశ్న ఏమిటనగా?, మానవునికి చివరి క్షణాలలోనే దైవ మార్గంలో ఖర్చు చేయాలనే ఆలోచన ఎందుకు వస్తుంది?. అందులో గల ఆంతర్యమేమిటి?. దైవానుగ్రహం పొందుటకు శ్రేష్టమైన ఉత్తమమైన విధానం అల్లాహ్ మార్గంలో తన సంపదను త్యాగము చేయడమే అనే విషయం ఆసమయంలోనే అతనికి అకస్మాత్తుగా ఎందుకు గుర్తుకు వస్తుంది?. మానవుని ఈ స్థితిని వర్ణించుచు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ క్రింది పదాలలో ఈ విధముగా తెల్పినారు.

హజ్రత్ అబూహురైరహ్ కథనము ప్రకారం, ఒక వ్యక్తి నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఓ దైవ ప్రవక్తా! ఏ ధాన ధర్మాలతో అధిక పుణ్య ఫలము లభిస్తుంది? అని వేడుకోగా, హుజూర్ (స) " ఒకవైపు నీవు ఆరోగ్యముగా ఉండి సంపాధిస్తూండగా, మరోవైపు ఆ సంపధానను కూడబెట్టుకోవాలనే ఆకాంక్ష కలుగుచుండగా, ఖర్చు చేయుటకు పేదరికపు భయం ఒకవైపు, సంపన్నుడివి కావాలనే ఆకాంక్ష మరొకవైపు నీలో కదులుచుండగా చేయునట్టి ధానధర్మాలు (అధిక పుణ్యఫలములనిచ్చును). అంతేగాని (ధాన ధర్మాలు చేయు సమయంలో) ఒకవైపు నిర్లక్ష్యం వహిస్తూ ఉండగా మరోవైపు ప్రాణం కంఠం మీదికి వచ్చినప్పుడు ఫలాన కొరకు ఇది, ఫలాన కొరకు అది అని పంపకాలు చేయకూడదు. ఎందుకనగా ఆ సమయంలో అది వారిదే అవుతుంది." అని సమాధానమిచ్చిరి. (సహి బుఖారి, కితాబుల్ జకాత్)

వైభవోపేతుడైన అల్లాహ్ తాలా తన దాసుల మనస్థత్వంను గూర్చి పూర్తిగా తెలిసియున్నాడు. అందుకే తన దాసుల చివరి కోరికలను తీర్చుటకై ఎంతో సానుభూతితో ఈ అవకాశమును కల్పించెను.

فَمَنْ تَابَ مِنْ بَعْدِ ظُلْمِهٖ وَاَصْلَحَ فَاِنَّ اللّٰهَ يَتُوْبُ عَلَيْهِ ۗ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ يُعَذِّبُ مَنْ يَّشَآءُ وَيَغْفِرُ لِمَنْ يَّشَآءُ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝

అనువాదం:-"అనగా అల్లాహ్‌ను విశ్వసించి, ప్రళయ దినమును విశ్వసించి, అల్లాహ్ వారికి ప్రసాదించిన దానిలో నుండి ఖర్చు చేసినచో వారికి ఏమి కష్టము కలిగేడిది?. అల్లాహ్ వారిని బాగుగా ఎరుగును.

నిశ్చయముగా అల్లాహ్ అణువుమాత్రమైనను అన్యాయము చేయడు. ఒక మంచి పని జరిగినచో దానినతడు పెంచును. తమ వైపు నుండి కూడ మహా ప్రసాదము అనుగ్రహించును.

పుణ్యమును అందిపుచ్చుకొను వారే అదృష్టవంతులు. నేడు అల్లాహ్ వారికి ఆరోగ్యమును ప్రసాదించాడు, శక్తినిచ్చాడు. అందుకే అతడు నేడే తన ఆర్థిక వ్యవహారాలను సరిచేసుకుంటాడు. ఫలితముగా అతని చివరి క్షణాలు సఫలీకృతమొందును. అలా కానిచో పవిత్ర ఖుర్ఆన్ తెల్పిన విధముగా మృత్యుఅంచులకు చేరుకొని ధనత్యాగాల గురించి చింతన చెందడం అతనికి నష్టాన్ని మిగులుస్తుంది. ఫలితముగా వారు తమను తామే నాశనం చేసుకున్న వారగుదురు.

శ్రోతలారా! అల్లాహ్ తాలా స్వయముగా తన పవిత్ర గ్రంథములో అన్నిటికన్న ముఖ్యమైన అంశం ఆరాధనతో పాటు ధన త్యాగమునకు చెందిన జకాత్ ఆదేశమును కూడ జోడించి ప్రస్తావించడం జరిగింది. దీని ద్వారనే మనకు ధన త్యాగ ప్రాధాన్యత అర్థమవుతుంది. అనగా నమాజ్ కొరకు ఎంతటి ప్రాధాన్యత నివ్వడం జరిగిందో అంతే ప్రాధాన్యత దైవమార్గములో చేయు ఖర్చుకు నివ్వడం జరిగింది. పవిత్ర ఖుర్ఆన్‌లో ధన త్యాగమును గూర్చి రెండు విధాలుగా వివరించడం జరిగింది. మొదటిది తప్పని మరియు విధిగావించబడిన చందాలు. రెండవది ప్రోత్సహాక చందాలు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విధిగావించబడిన చందాను అనగా జకాత్‌ను ఇస్లాం ధర్మపు ప్రాథమిక స్థూపంగా నిర్ధారించారు. జకాత్ కాకుండా ధార్మిక అవసరాల దృష్ట్యా అల్లాహ్ తాలా ప్రవక్త పిలుపును స్వీకరిస్తూ ఉత్సాహంతో ధన త్యాగములు చేయువారే వాస్తవానికి ఆరాధనల హక్కు చెల్లించు వారగుదురు మరియు దైవానుగ్రహమును పొందువారగుదురు.

దైవ మార్గములో ధన త్యాగము చేయుమని పిలుపునిచ్చి, ప్రోత్సహించిన ప్రతి ప్రవక్త పిలుపును వారి వారి కాలంలో వారి వారి అనుచరులు స్వీకరించి చూపారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అనుచరులు వారి(స) పిలుపును స్వీకరించిన వైభవోపేతమైన ఉదాహరణల విధానంను గుర్తుచేసుకున్నచో నేటి కాలంలోనే గాకుండా ప్రళయకాలం వరకు మనలో ఉత్తేజం పొంగిపోర్లును.

హజ్రత్ నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ద్వారా "ఇస్లాం విశ్వవ్యాప్త విజయం ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ కాలంలోనే సిద్దించును" అనే విషయం మనకు తెలుస్తుంది. ఈ అద్భుత కార్యము కొరకు నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన నుండి ధన త్యాగమును ఆశించారు. కావున జకాత్ వంటి నిర్దిష్ట చందాలతో పాటు వారు(అ) వసియ్యత్ అనే వ్యవస్థ ద్వారా ఆస్తుల నుండి , ఆదాయాల నుండి ఒక నికర ప్రమాణంలో ధన త్యాగము చేయమని ప్రోత్సహించిరి. ఆ వ్యవస్థలో భాగస్వాములైన పావనులకు వారు (అ) స్వర్గపు శుభవార్త నందించిరి. అదే విధముగా వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములు కాని అహ్మదీ స్త్రీ, పురుషులు ఈ లక్ష్యం కొరకు తమ ఆదాయం నుండి 1/16 భాగం (అనగా చందా ఆమ్)ను చెల్లించవలెనని, ఆపై వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములు కావడం కొరకు ప్రయత్నించాలని, అందుకు దుఆలు కూడ చేయాలని, ఫలితముగా దుఆల శుభములతో వసియ్యత్ వ్యవస్తలో చేరు భాగ్యము లభించునని వారు (అ) తెల్పిరి.

ప్రామాణిక చందాలను సకాలంలో చెల్లించడం ద్వారా కలుగు శుభాల వలన అల్లాహ్ తాలా వసియ్యత్ వ్యవస్థలో చేరు భాగ్యమును ప్రసాదించును.

కావున నేను నా ఉపన్యాసంలో క్రమబద్ధముగా, ప్రామాణిక చందా మరియు వసియ్యత్ వ్యవస్థ యొక్క ప్రాధాన్యత, శుభములను గూర్చి కొన్ని వినతులను నేను మీ ముందు వినిపించెదను.

అహ్మదియ్య జమాఅత్ సభ్యులైన స్త్రీ, పురుషులు జకాత్‌ను చెల్లించిన తరువాత దైవానుగ్రహమును పొందుటకు మరియు జమాఅత్ ప్రయోజనాల కొరకు తమ ఆధాయం నుండి 1/16 భాగంను చెల్లించుటను తప్పనిసరి అని భావించెదరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నికర చందాల ప్రాధాన్యతలను గూర్చి ఈ విధముగా తెల్పినారు.

" ఈ జమాఅత్‌లో ప్రవేశించుటకు అచంచల ధైర్యము కల్గియున్న వారు మరియు భవిష్యత్తులో ఎదురయ్యే ధార్మిక కష్టాలను దూరం చేయుటకై తమ వంతు ప్రయత్నముగా సాధ్యమైనంత వరకు క్రమం తప్పకుండా ప్రతి నెల తమ ధనముతో సహాయ సహకారములు అందిచుదునని స్వచ్ఛతతో, సత్యతతో కూడిన ఒక ప్రమాణం చేయువారు మాత్రమే అర్హులు."

ప్రామాణిక చందాను చెల్లించాలనే ఒక ఉత్సాహం, ఉత్తేజం మనస్సులో కలుగుటకుఈ చిట్కాను తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఈ చిట్కాను అర్థం చేసుకోకపోవడం వలనే మానవునిలో పిసినారితనం, ధనత్యాగము పట్ల అయిష్టత వంటివి కలుగుతాయి. ఆ చిట్కాను గూర్చి తెల్పుచూ పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా పదే పదే ఈ విధముగా బోధించెను. అన్ఫిఖూ మిమ్మా రజక్‌నాకుం (బఖ్రహ్: 255) అనగా మేము ప్రసాదించిన దానిలో నుండే ఖర్చు చేయుము. ఈ సూక్తి విశ్లేషణను ఈ కొద్ది సమయంలోనే ప్రస్తావించడం ఇక్కడ సాధ్యం కాదు. కావున ఈ కాలపు ఇమాం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వాక్యాలనే ఇక్కడ చదివి వినిపించెదను.

వారిట్లు తెల్పిరి. " ఇక్కడ తెలియునదేమనగా, మీరు రెండింటిని ఒకేసారి ప్రేమించలేరు. మీరు ధనాన్ని , అల్లాహ్‌ను ఒకేసారి ప్రేమించడం సమంజసం కాదు. కేవలం ఒకే దానిని ప్రేమించవచ్చును. కావున మీలో దేవున్ని ప్రేమించువారే అదృష్టవంతులు. ఒకవేళ మీలో ఒకరు దేవున్ని ప్రేమించి అతని మార్గములో ఖర్చు చేసినచో ఇతరుల కన్న అధికముగా అతని ధనములో వృద్ధి కలుగునని నేను నిశ్చయముగా విశ్వసించెదను. ఎందుకనగా ధనము తానంతట తానుగా రాదు. దేవుని సంకల్పముతో వచ్చును." ( మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3, పుట 497)

కావున ఈ చిట్కాను అర్థం చేసుకోవడం నేటి కాలపు అత్యంత ఆవశ్యకత.

శ్రోతలారా! గౌరవ సంరక్షకుడైన అల్లాహ్ వ్యవహారం తన దాసులతో విచిత్రముగా ఉండును. తానే స్వయముగా సిరి సంపదలను అనుగ్రహించును, మరల తానే ఆ సంపదలో నుండి కొద్ది మొత్తమును తన మార్గములో ఖర్చు చేయమని ఆదేశించును. అలా చేసినచో ఆపై అధికముగా అనుగ్రహించునని వాగ్దానం కూడ చేయుచున్నాడు.

దైవమార్గములో ఖర్చు చేయమని తన దాసులను ఆదేశించిన ప్రతిచోట **యస్అలూనక మాజా యున్ఫికూన ఖులిల్ అఫ్వ** (బఖ్రహ్: 220) అని ఆదేశించెను. అనగా వారు నీతో ఏమి ఖర్చు చేయవలెను? అని ప్రశ్నించెదరు. నీవు వారితో "మిగులు భాగంలో నుండి" అని సమాధానమివ్వుము. కాని అల్లాహ్ తాలా అనుగ్రహించు ప్రస్తావన వచ్చినప్పుడు మాత్రం **వల్లాహు యర్‌జుఖు మయ్ యషాఉ బిఘైరి హిసాబ్** (బఖ్రహ్: 213) అని ప్రకటించెను. అనగా అల్లాహ్

కోరుకున్న వారికి లెక్కపెట్టనంతగా అనుగ్రహించును.

ఇక్కడ చూసినచో అల్లాహ్ అనుగ్రహించునప్పుడు అమితముగా అనుగ్రహించును. కాని తన మార్గములో ఖర్చు చేయుమని ఆదేశించినప్పుడు ఒక ప్రామాణికంను నిర్ణయించెను. ఈ నిర్ణయింపునే ఇస్లాం ఆర్థిక వ్యవస్థలో షరఅ (కొలమాణం) అని పిలుస్తారు. ఇలాంటి పరిస్థితులలో తన శక్తి సామర్థ్యములకు ఎన్నో రెట్లు మించి, నిజమైన అనుగ్రహుడి దయానుగ్రాలతో సంపాధించుకున్న దానిలో నుండి మరల కొద్ది మొత్తంను తిరిగి అతనికే ఇచ్చుటలో వెనుక ముందు ఆడుచూ, సర్వజ్ఞానుడైన అల్లాహ్ నుండి తన సంపాధనను దాచుకునే వారి కంటే ఎక్కువ దుర దృష్టవంతుడు మరెవరైన ఉందురా?.

ఈ క్రమంలోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు తెల్పిరి.

" ఒకవేళ ఎవరికైన నేను ఇంత మొత్తంలో పన్ను చెల్లించాలి, ఒకవేళ నేను ఈ పన్నులో ఇంత తగ్గించి చెల్లించినచో నాకు ఇంత మిగులును అనే ఆలోచన వచ్చినచో అది తప్పుకాదు. ఇలాంటి ఆలోచన కల్గినందున అల్లాహ్ తాలా వారిని బంధించడు. కాని ఆ ఆలోచనను ఆచరణలో పెట్టి పన్నులలో కోతలు విధిస్తూ, ప్రభుత్వానికి నష్టం కల్గించినచో లేదా నిజాన్ని వెల్లడించనిచో, చందాలలో తన ఆధాయమును తగ్గించి వ్రాయించినచో అల్లాహ్ తాలా వారిని పట్టుకొనును. నెమ్మది నెమ్మదిగా వారి ఆధాయం కూడ తగ్గిపోవును, చివరికి అల్లాహ్ సన్నిధిలో చేయు తాగ్యానికి మరియు ప్రభుత్వ హక్కును చెల్లించు విషయంలో వారు వ్రాయించిన దానికి అనుగుణమైన స్థాయికే వారి ఆధాయం చేరుకొనును. ఇలాంటి వారి ఉదాహరణలు, ఇలాంటి అనుభవాలు అనేకముగా గలవు. ఇది శిక్షించబడునట్టి పాపం. " (జుమా ప్రసంగం అక్టోబర్ 26, 2018)

అదే విధముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాహు తాలా ఇలా తెల్పిరి.

"నా జీవితపు అనుభవమేమనగా, ధన త్యాగాలలో దేవునితో స్పష్టమైన వ్యవహారమును నడుచుకోనని వారు, నిష్కాపరతతో తన సంపాధనలో నుండి అల్లాహ్ మరియు అతని ధర్మపు భాగమును వేరు చేయని వారు ఇతర వ్యవహారములలో కూడ చెల్లాచెదురవుదురు. ఇంట్లో మనశాంతి లభించదు. వ్యాపారంలో నష్టం వాటిల్లును. పిల్లల పెంపకంలో క్రమశిక్షణ ఉండదు. ఒక విధముగా చెప్పదలచినచో అట్టి మానవుల జీవితంలో నుండి శుభములే మాయమవును. " (మాలి నిజాం భాగం 1, పుట 96)

శ్రోతలారా! దైవ మార్గంలో పూర్తి సంకల్ప శుద్ధితో ప్రామాణిక చందాను చెల్లించు వారికి అల్లాహ్ తాలా ఏ విధముగా అనుగ్రహిస్తాడు అనే విశ్వాసభరిత ఘటణను సమయస్ఫూర్తిగా ఇక్కడ ప్రస్తావించడం ఆసక్తిరహితము కాదు. హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మార్చి 26. 2010నాటి తమ జుమ ప్రసంగంలో ఈ విధముగా తెల్పినారు.

"అయివరి కోస్ట్‌లో గల బస్సం నగరానికి చెందిన ఒక నూతన అహ్మది గౌ॥ యాగో అలిడో గారికి జమాఅత్ ఆర్థిక వ్యవస్థకు అనుగుణముగా చందాల ప్రామాణికమును, క్రమమును తెలుపడం జరిగింది. మరుసటి రోజు వారు స్వయముగా తన నెల జీతంలో నుండి ప్రామాణికానుసారం చందా ఆమ్, చందా వఖ్ఫే జదీద్, చందా తహ్‌రీకే జదీద్ చెల్లించుటకు వచ్చిరి. అన్ని చందాలు కలసి సుమారు 50 ఫౌండ్లు అయినాయి. ఇది వారి కొరకు చాలా పెద్ద మొత్తం. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత వారు చెల్లించిన మొదటి చందా ఇది. తెల్పువారు మరల ఇట్లు తెల్పిరి. ఆ అహ్మదీయుని చందాకు మన ముఅల్లిమ్ గారు రశీద్‌లు ఇస్తుండగానే వారికి వారి ఒక మిత్రుని నుండి ఫోన్ వచ్చింది. అందులో అతని మిత్రుడు రెండు సంవత్సరాల క్రితం నేను నీ వద్ద తీసుకున్న అప్పును రేపు వచ్చి తీసుకోగలవు అనేది ఆ ఫోన్ సారంశం. అలీడో గారు ఆశ్చర్యముతో ఇలా తెల్పిరి. నా మిత్రుడు నా నుండి అప్పు తీసుకొని వ్యవహరిస్తున్న విధానంను చూసినచో ఇతడు నాకు నా ధనమును తిరిగి ఇస్తాడని ఊహించలేదు. ఇది కేవలం చందా చెల్లించడం వలనే జరిగిన అద్భుతం. కేవలం ఇచ్చిన అప్పు తిరిగి రావడమే కాకుండా తనకు పదోన్నతి కల్గినట్లుగా మరియు 50% జీతంను పెంచుతున్నట్లుగా ప్రభుత్వం నుండి ఒక లేఖ కూడ అందినది. కావున వారికి తన పెరిగిన జీతం చేతికి అందగానే చందాల ప్రామాణికానుసారం తన చందాలను రెట్టింపు చేసినారు. ప్రస్తుతం వారు తమ నెలసరి చందాలను చెల్లించడమే కాకుండా మస్జిద్‌ను అందముగా తీర్చిదిద్దడం కోసం తన వంతుగా చాలా ఖర్చు చేయుచున్నారు. పైగా దైవ మార్గంలో ధన త్యాగము చేయడం వలన అల్లాహ్ తాలా కురిపించే అనుగ్రహపు వర్షం వలనే ఇదంతయు సాధ్యమైనదని అందరికి వారు చెబుతుంటారు.

చూడండి!. అల్లాహ్ తాలా నూతనంగా అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారికి కూడ **మిన్ హైసు లా యహతసిబు** (అత్తలాఖ్:4) దృశ్యంను చూపించడమే కాకుండా **ఫయుజాఇఫుహు లహూ అజ్అఫన్ కసీరతన్** (బఖ్రహ్:246) వాగ్దానం ప్రకారం వెను వెంటనే తిరిగి ఇచ్చివేయుచున్నాడు.

శ్రోతలారా! ప్రామాణిక చందాను చెల్లించడమనేది అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల విధేయత చూపడమ నబడును. ప్రామాణికముగా చందా చెల్లించు విషయంలో కొన్ని సార్లు బలహీన మనస్థత్వం గలవారి మదిలో నేను చాలా ఖర్చు చేశాననే ఆలోచన కల్గుతుంది. మనము దేనినైతే ఖర్చు అని భావించెదమో దానిని అల్లాహ్ ఖర్చుగా భావించనని, మీరు నా ప్రీతి కొరకు, నేను తెల్పిన లక్ష్య సాధన కొరకు మీరు చేయు ఖర్చు వాస్తవానికి ఖర్చు అనబడదు. అది మీ ఖాతాలోనే జమ చేయబడునని, మీకు అవసరం ఉన్నప్పుడు దానిని తిరిగి ఇచ్చివేయుదునని అల్లాహ్ తెల్పుచున్నాడు.

హదీసే ఖుద్‌సిలో ఈ విధముగా గలదు. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారముగా అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. " ఓ ఆధమ్ సంతానమా!, మీరు మీ కోశగారాన్ని నా వద్ద జమా చేసి నిశ్చింతగా ఉండండి. దానికి నిప్పు అంటుకొనునని భయపడకుము, నీటిలో మునిగిపోవునని భయపడకుము, దొంగలు ఎత్తుకెళ్ళుతారని భయపడకుము. నా వద్ద దాచుకున్న నీ కోశగారాన్ని నీకు అత్యవసరమైనప్పుడు నేను నీకు తిరిగి ఇచ్చెదను." (కంజులే ఆమాల్, సంపుటి 6, పుట 352, హదీస్ 16021).

శ్రోతలారా! మనం దైవమార్గములో ఎంత ధనమును ఖర్చు చేయుచున్నము అనే దానికి ఎలాంటి ప్రాముఖ్యత లేదు, ఒకవేళ ప్రాముఖ్యత ఉన్నచో అది కేవలం అల్లాహ్ అవతారపుషుని పట్ల విధేయతను చూపుతూ మనం దైవమార్గంలో ప్రామాణికముగా చందాను చెల్లించుచున్నామా? లేదా? అనేదానికి ప్రాముఖ్యత గలదు. ఒక ధనవంతుడు లక్షల రూపాయలను దైవమార్గంలోఖర్చు చేస్తూ ఉండవచ్చును. కాని ఒకవేళ అతని చందా ప్రామాణిక రహితముగా ఉన్నచో ఒక పేదవాడు చాలా తక్కువగా చెల్లించు చందా, అది కూడ విధేయతను ప్రదర్శిస్తూ ప్రామాణికముగా తన ఆధాయం నుండి దైవమార్గంలో చెల్లించినచో అట్టి చందాకు ధనవంతుని చందా కన్న ఎక్కువ పుణ్యం లభించును. దేవునికి ధనము అవసరం లేదు. కాని అతడు కేవలం మీ హృదయ

సంకల్పమును పరీక్షించును. అతడు విధేయత స్ఫూర్తి, అంకితభావంను చూసే అనుగ్రహించుతాడు.

నేడు ప్రపంచములో ధనవంతులు, పేదవారు తమ సంపదను రెండు రెట్లు, మూడు రెట్లు పెంచుకోవడం కోసం ఆకర్శించు, అత్యాశ చూపు ప్రకటణలను చూసి ఫైనాన్స్ కంపనీలలో పెట్టుబడిగా పెట్టుచున్నారు. అలా అనేక మంది తమ అసలు సంపదనే చేజార్చుకుంటున్నారు. కాని ధార్మిక జమాఅత్‌లు ఎల్లప్పుడు తమ సంపదను దైవాదేశం మేరకు ఖర్చుచేస్తూ, దేవుని ప్రీతిని పొందుటకు ప్రయత్నిస్తుంటాయి. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి.

“దైవ మార్గములో మీ ప్రాణాలను, ధనమును అంకితం చేయమని నేను మన జమాఅత్ సభ్యులను ఎల్లప్పుడు కోరుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ విధముగానే కోరుకునేవారు. కాని ప్రతి కాలంలో ఈ ప్రామాణికం మార్పుచెందుతూ పోతుంది. మొదటి రోజు సభ్యులు ఈ ఆహ్వానాన్ని స్వీకరించి తమ ప్రాణాలను , ధనమును అంకితము చేయుటకు ముందుకు వచ్చారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి అంకిత భావాలను స్వీకరించి, మీరు నమాజ్‌లు సల్పండి, ఉపవాసములు ఉండండి, ఇస్లాం, అహ్మదియ్యత్‌ను వ్యాపింప జేయండి, తమ సంపాదనలో నుండి దైవ మార్గంలో ఖర్చు చేయుటకు కొంత మొత్తాన్ని అది రూపాయి గాని పైసల కన్న తక్కువ గాని సమర్పించండి అని వారికి హితభోధ చేసిరి. దీనిని ఆలకించిన ప్రజలకు ఆశ్చర్యము కల్గింది. ఇది చాలా సులువైన పని అని భావించారు. ఇలాంటప్పుడు రండి! మీ ప్రాణాలను, ధనమును అంకితము చేయండని మమ్ములను ఎందుకు పిలిచారని ఆలోచించసాగారు. కొంత కాలం గడిచిన తరువాత మీ ప్రాణాలను, ధనమును అంకితం చేయు సమయం ఆసన్నమైనదని మళ్ళి ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ప్రజలు మరల తమ ప్రాణాలను, ధనమును తీసుకొని చేరుకొనిరి. అప్పుడు మీరు ఒక రూపాయికి ఒక పైస చొప్పున చందా ఇవ్వండని ఆదేశించడం జరిగింది. కొంత కాలం గడిచిపోయిన తరువాత మరల కేంద్రము నుండి మీ ప్రాణాలను, మీ ధనమును ధార్మిక సేవ కొరకు అంకితము చేయండి అని మరల ప్రకటించడం జరిగింది. ఈ ప్రకటణలు ఈ విధముగానే పెరుగుతూ పోయాయి. పైసల కన్న క్రింది స్థాయి నుండి పైస వరకు చందాల ప్రామాణికం చేరుకుంది. ఆ తరువాత రెండు పైసలకు చేరుకుంది. ఆ తరువాత రెండు పైసలు కాదు మూడు పైసలు చెల్లించండి అని ఆదేశించడం జరిగింది. ఆ తరువాత నాలుగు పైసలు. ఆ తరువాత మీ ఆస్తులను, సంపాదనలను అంకితం చేయండని, వసియ్యత్ చేయండని ఆదేశించడం జరిగింది. వసియ్యత్ ప్రామాణికం తక్కువగా 10వ వంతు నిర్ణయించడం జరిగింది. ఆ తరువాత 10వ వంతు చాలా తక్కువగా ఉంది కావున 9వ వంతు వసియ్యత్ చేయండని, అల్లాహ్ తాలా అనుగ్రహించు వారు ఇంతకు మించి కూడ వసియ్యత్ చేయండి అని ఆదేశించడం జరిగింది. అల్లాహ్ ఎవరికైతే నచ్చజెప్పునో, ఆలోచించే జ్ఞానం ఉన్నవారు ఒక సమాజం సజీవంగా ఉండుటకు చేయవలసిన త్యాగస్ఫూర్తికి మనం అడుగడుగున దగ్గరవుచున్నామనే గ్రహించుచుండిరి...... హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వచ్ఛమైన ఉపదేశములు వెలువడి చాలా కాలమైనందున మీపై ఆవహించిన అలసత్వం వలన మీలో అనేకులు నేడు ధనాన్ని త్యాగము చేయడమనగా ఒక్క రూపాయికి ఒక్క అణ లేదా ఒక్కటిన్నర అణ చందా చెల్లించడమని, ప్రాణ త్యాగమనగా వారానికోసారి లేదా నెలకోసారి ఒక గంట లేదా గంటన్నర సమయాన్ని వెచ్చించడమని భావించసాగారు. వాస్తవానికి ఆ సమయం ఒక అణ లేదా ఒకటిన్నర అణ చందా చెల్లించడం, తమ సమయంలో నుండి గంట లేదా గంటన్నర సమయాన్ని వెచ్చించడం కాకుండ తమ సంపదనంతయు, తమ ప్రాణాలన్నింటిని దైవమార్గములో ఖర్చు చేయు సమయమై ఉండవచ్చును. ... నేటి సమయం అణ లేదా ఒకటిన్నర అణ చెల్లించడం కాదు, మీ ధనము, మీ సంపద మొత్తంను ఒక్క క్షణంలో పూర్తిగా అంకితం చేయడమే నిజమైన అంకితం. ” (అల్ ఫజల్, ఎప్రిల్ 10, 1962. 1946 నాటి మజ్లిస్ ముషావరత్‌లో ప్రసంగం)

కావున కాలం ఏ స్థాయిలో ధన త్యాగాన్ని ఆశించునో అందుకు అనుగుణముగా ఖలీఫాల ఆదేశములు ఉండును. మనము లబ్బైక్ అంటూ మన ప్రాణాలను, ధనమును దైవ మార్గములో ఖర్చు చేయుచూ ఉండవలెను.

ఇప్పుడు ఈ భవదీయుడు ఈ ఉపన్యాసం యొక్క రెండవ శీర్షిక అనగా వసియ్యత్ వ్యవస్థ మరియు శుభములు పై ప్రసంగించును.

శ్రోతలారా! దైవశాసనం ప్రకారం నేడు ప్రపంచ శ్రేయస్సు అహ్మదియ్యత్‌తో ముడిపడి యున్నది. ఏ వ్యవస్థనైతే అంతర్జాతీయ స్థాయిలో నడిపించాలని ప్రయత్నించెదరో ఆ వ్యవస్థలో ప్రపంచము మొత్తమును నడిపించు ఒక సంపూర్ణ ప్రణాళిక తప్పక ఉండాలి. ఆ నూతన వ్యవస్థనే నేడు “వసియ్యత్ వ్యవస్థగా” చెప్పుకోవచ్చును. ఈ క్రమంలోనే హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (రజి) ఆ వ్యవస్థ వాస్తవమును విశదీకరిస్తూ ఇలా తెల్పిరి.

“నేటి కాలపు అవసరాలను పూర్తి చేయుటకు ఇస్లామి సిద్ధాంతాలను అనుసరించి ఒక స్కీంను తయారు చేసి ప్రపంచంలో ఉన్న సమస్యలన్నింటిని అంతం చేయడం ఖాతముల్ ఖుల్ఫా బాధ్యత. ఇస్లామీ స్కీం సిద్ధాంతాలు ఇలా ఉండును. మానవులందరి అవసరాలను తీర్చవలెను. కాని ఈ బాధ్యతను నెరవేర్చునప్పుడు వ్యక్తిగత, కుటుంబ జీవనపు సున్నిత భావాలు దెబ్బతినకుండా చూడాలి. ఈ పనిని ధనవంతులకు ప్రేరణ కల్పించి పూర్తి చేయాలి కాని బలవంతముతో చేపట్టకూడదు. ఈ వ్యవస్థ జాతీయ స్థాయికి చెందిన కాకుండా అంతర్జాతీయ స్థాయికి చెందినదై ఉండాలి. దేవుని అవతార పురుషుడు ఈ నూతన వ్యవస్థకు 1905లో అల్ వసీయ్యత్ నామముతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఒకవేళ ఇస్లాం ప్రభుత్వం ప్రపంచం మొత్తానికి అన్నం పెట్టదలచినచో, ప్రపంచీకులకు దుస్తువులు దరింపజేయ దలచినచో, ప్రపంచ ప్రజలకు గృహాలను నిర్మించి ఇవ్వదలచినచో, అనారోగ్య ప్రపంచీకులకు స్వస్థత చేకూర్చుటకు, ప్రపంచ అజ్ఞానాన్ని దూరం చేయుటకు విద్యను నేర్పించుటకు, నిశ్చయముగా గతంలో ఉన్న ప్రభుత్వాల వద్ద కన్న ఎక్కువ ధనము ఉండవలెను. ఈ కాలంలో స్వచ్ఛమైన స్వర్గంను ఆశించు ప్రియులకు ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశానుసారం తమ సంతోషంతో తమ సంపాదనలో నుండి తక్కువగా 10వ వంతు, ఎక్కువగా 3వ వంతు వరకు వసియ్యత్ చేయమని ఆదేశించిరి. మొత్తానికి ఒక నూతన వ్యవస్థకు శంకుస్థాపన 1910లో రష్యా చేయలేదు. ప్రస్తుత యుద్ధం తరువాత ఇకపై రాభోవు రోజులలో కూడ యూరప్ చేయలేదు. ప్రపంచీకులకు సౌకర్యవంతమైన జీవితంను కల్పించుటకు, ప్రతి మానవుని జీవితంను సుఖమయముగా తీర్చిదిద్దుటకు, ధార్మిక రక్షణ చేపట్టుటకు ఒక నూతన వ్యవస్థను 1905లో ఖాదియాన్‌లో ప్రారంభించడం జరిగింది. నేడు ప్రపంచానికి మరే విధమైన నూతన వ్యవస్థ అవసరం ఉండదు.” (మాలి నిజాం, పుట 40, 41)

శ్రోతలారా! ఇంతటి శుభప్రదమైన వ్యవస్థలో భాగస్వాములగు అవకాశంను అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో మనకు కల్పించడం మన సుకృతమనబడును. ఒకవైపు మనము మేము అల్లాహ్ సహాయకులమని వాగ్దానము చేయుచూ ఇంతటి శ్రేష్టమైన వ్యవస్థలో పాల్గొనకుండా తమ వాగ్దానమునే అసత్యమని ఆచరణాత్మకముగా చూపినచో మనకంటే దురదృష్టవంతుడు మరొకరు ఉండునా?. వసియ్యత్ వ్యవస్థలో పాల్గొనడం ఎంత ముఖ్యమో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఉపదేశములను ద్వారా మనకు ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. వారిట్లనిరి:

"ఈ వ్యవస్థలో భాగస్వాములై, దేవుని ప్రతేక అనుగ్రహమును పొందుటలోనే ఒక విశ్వాసి విశ్వాసం పరీక్షించ బడుతుంది. కేవలం దాంబికులే ఈ వ్యవస్థ నుండి దూరముగా ఉంటారు. ఎవరిపై బలవంతం లేదు. కాని దీని ద్వారానే విశ్వాసానికి పరీక్షించడం జరుగుతుంది. ఒకవేళ మీరు స్వర్గాన్ని పొందాలనుకున్నచో మీరు ఈ త్యాగాన్ని తప్పకుండా చేయవలసి ఉంటుంది. ఒకవేళ మీరు స్వర్గాన్ని పొందాలనే ఆకాంక్షను కల్గి లేకున్నచో మీరు మీ ధనమును మీ వద్దనే దాచుకొనుము, మీ ధనముతో మాకు ఎలాంటి అవసరం లేదు." (మాలి నిజాం :42)

మరల వారు జమాఅత్ సభ్యులను ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. " వసియ్యత్ వ్యవస్థ పూర్తి అయినచో కేవలం ప్రచార కార్యక్రమాలే కాకుండా ఇస్లాం ఆకాంక్ష మేరకు ప్రతి మానవుని అవసరమును తీర్చుటకు ప్రయత్నించబడును. ప్రపంచం నుండి దు:ఖాన్ని, పేదరికాన్ని దూరం చేయబడును. ఇన్షా అల్లాహ్. అనాథలు యాచించరు, వితంతువులు ఇతరుల ముందు చేతులు చాపరు, నిరాశ్రయులు ఆందోళనకు గురికారు, ఎందుకనగా వసియ్యత్ పిల్లలకు తల్లి వంటింది, యువతకు తండ్రి వంటింది, మహిళలకు సౌభాగ్యము వంటింది. ఎలాంటి ఒత్తిడి లేకుండా కేవలం మనస్ఫూర్తిగా, ప్రేమతో ఒకసోదరుని ద్వారా మరొక సోదరునికి సహాయ మందించబడును. అతని చందా వృధా కాదు. ప్రతి చందా దారుడు దేవుని నుండి ప్రతిఫలం పొందును. ధనవంతులు నష్టపోరు, పేదవారు నష్టపోరు, ఒక జాతి మరొక జాతితో పోరాడదు, పైగా దాని ఉపకారం ప్రపంచం మొత్తం వ్యాపించును. కావున మీరు త్వరత్వరగా వసియ్యత్ వ్యవస్థలో పాల్గొనుము. ఫలితముగా ఈ నూతన వ్యవస్థను ఆచరణలోకి తీసుకరావచ్చును. ఫలితముగా ప్రపంచ నలుమూలలో ఇస్లాం మరియు అహ్మదియ్య పతాకంను ఎగరవేయు ఆ శుభదినములు కూడ త్వరగా వచ్చును. ఈ సందర్భముగా వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నేను అభినందనలు తెల్పుచున్నాను. ఇప్పటి వరకు ఈ వ్యవస్థలో భాగస్వాములు కాని వారందరు కూడ ఇందులో భాగాస్వాములు కావాలని, ధార్మిక, ప్రాపాంచిక శుభములను పొందాలని వారిని గూర్చి నేను అల్లాహ్ తాలాతో దుఆ చేయుచున్నాను. " (మాలి నిజాం, 42)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " ఇవి కేవలం ఆచరణయోగ్యం కాని విషయాలని మీరు భావించకుము. ఇది ఆ భూమ్యాకాశముల చక్రవర్తి అయినా సర్వాధికారి సంకల్పం. " ఈ ఉత్తేజ పూర్వక పదాలతో వసియ్యత్ వ్యవస్థ వైభవము, ఘనత మన కన్నుల ముందు తేట తెల్లమవుతుంది. ఈ పవిత్ర వ్యవస్థకు శ్రీకారం చుట్టే ముందు ఈ క్రింది పదాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పెన్నులో నుండి వెలువడ్డాయి. నేటికి 113 సంవత్సరాలు పూర్తి కావడం వలన ప్రత్యేకించి ఐదవ ఉత్తరాధికారి శుభప్రదమైన కాలంలో వసియ్యత్ వ్యవస్థ అంతర్జాతీయ్య స్థాయిలో వ్యాపించడమును చూసి హృదయము అల్లాహ్ కృతజ్ఞతలతో నిండిపోవుచున్నది. కావున ఈ వైభవోపేతమైన వసియ్యత్ వ్యవస్థకు శ్రీకారం చుట్టబడిన ఈ భారతదేశంలో నివసిస్తున్న మనం ఎంత వరకు మన వాగ్దానాలను నెరవేర్చుచున్నామో పరిశీలన చేసుకోవలసి యున్నది. అంతేగాకా వర్తమాన ఖలీఫాగారి పిలుపును స్వీకరిస్తూ ఈ భవిష్యవాణిని పూర్తిచేయుటలో భాగస్వాములం కావలసి యున్నది. మరల వారిట్లనిరి. " ఈ వసియ్యత్‌లో భాగ స్వాములవడం వలన ఎవరి ధనము శాశ్వతముగా సహాయకారిగా నిలుచునో వారికి శాశ్వత పుణ్యఫలములు చేకూరును. ప్రళయకాలం వరకు కొనసాగు ధానంగా లెక్కించబడును."

ఈ సందర్భమును పురస్కరించుకొని ఈ భవదీయుడు మీ దృష్టిని ఇటువైపు మళ్ళించాలని భావిస్తున్నాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వసియ్యత్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భమును పురస్కరించుకొని అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ సభ్యులకు ఒక సందేశమునిస్తూ తమ ఆకాంక్షను ఈ విధముగా వెల్లడించిరి.

" నేను తెల్పినట్లుగా ఈ వ్యవస్థలో అందరు మనస్ఫూర్తిగా భాగస్వాముల కావలెను. ఇందులో భాగస్వాములైన వారు తమ భార్య పిల్లలను, బంధూ మిత్రులను భాగస్వాములను చేయుటకు ప్రయత్నించుము. అల్లాహ్‌పంపిన మసీహ్ పిలుపును స్వీకరిస్తూ ఉన్నతమైన త్యాగస్ఫూర్తిని ప్రదర్శించుము. నేను నా ఈ ఆకాంక్షను గతంలో కూడ మీ ముందు ప్రస్తావించాను. 2008లో ఖిలాఫత్ అహ్మదియ్యకు 100 సంవత్సరాలు నిండును, ఇన్షాఅల్లాహ్. కావున ప్రపంచములో ఉన్న అన్ని దేశాల, అన్ని ప్రాంతాలలో ఉన్న అహ్మదియ్య సభ్యులలో చందా చెల్లించువారిలో 50% సభ్యులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ వైభవోపేతమైన వ్యవస్థలో భాగస్వాములు కావలెను. ఇది జమాఅత్ సభ్యుల నుండి అల్లాహ్ తాలా ఒక చిన్న బహుమానమగును. ఈ బహుమానంను ఖిలాఫత్‌కు 100 సంవత్సరములు పూర్తి అయిన సందర్భమున అల్లాహ్ తాలా సన్నిధిలో కృతజ్ఞతతో సమర్పించు వారమగుదుము."

మరల ఇట్లనిరి. "వసియ్యత్ వ్యవస్థకు ఖిలాఫత్ వ్యవస్థకు ఒక గొప్ప అనుబంధము గలదు. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమ మరణ వార్త వలన జమాఅత్ క్రమశిక్షణ విషయంలో ఆందోళన కలుగగా, వారు త్యాగమమైన ఈ ఆర్థిక వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. అంతేగాకా నా మరణ వార్త వలన మీరు ఆందోళన చెందకుము, ఎందుకనగా అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను వృధాకానివ్వడు. పైగా రెండవ అద్భుత శక్తి హస్తము మీ అందరిని అంటిపెట్టుకొని యుండును అని జమాఅత్ సభ్యులకు శుభవార్త నందించారు. కావున అల్ వసియ్యత్ సంచికలో ఖిలాఫత్ వ్యవస్థను గూర్చి భవిష్యవాణి చేయడం ఈ రెండు వ్యవస్థలకు ఒక గొప్ప అనుబంధము ఉన్నదని నిరూపిస్తుంది. ఏ విధముగానైతే వసియ్యత్ వ్యవస్థలో పాల్గొని మానవుడు తనలో ధార్మికతను ఉన్నత స్థాయికి పెంచుకొనునో అదే విధముగా అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క విధేయత నాముము గల కానిని తన మెడపై పెట్టుకున్నచో అతనికి ఆధ్యాత్మిక జీవితం లభించును. ఆర్థిక వ్యవస్థ కూడ శుభప్రదమైన ఖిలాఫత్ వ్యవస్థ నీడలోనే పటిష్టమగును. అందుకే ఖిలాఫత్ వ్యవస్థ పటిష్టముగా ఉన్నంత వరకు జమాఅత్ సభ్యుల ఆర్థిక త్యాగాల స్ఫూర్తి కూడ పెరుగుతూనే ఉంటుంది. ధర్మము కూడ ప్రగతి ప్రథంలో ముందుకు వెళ్ళుతుంది. నేను మీ అందరి కోసం దుఆ చేయుచున్నాను. అల్లాహ్ తాలా మీ అందరిని ఈ రెండు వ్యవస్థలతో ముడివేయును గాకా!, ఇప్పటి వరకు వసియ్యత్ వ్యవస్థలో భాగస్వామ్యము కాని వారికి అనుగ్రహం కల్పించు గాకా!

వారు కూడ ఈ వ్యవస్థలో భాగస్వాములై ధార్మిక, ప్రాపంచిక శుభములతో నిండిపోవుదురు గాకా!. ప్రతి అహ్మదీయునికి ఖిలాఫత్ పట్ల పూర్తి స్వచ్ఛతను, విధేయతను కనబర్చు భాగ్యమును కల్పించుగాకా!. ఖిలాఫత్ పటిష్టతకు ఎల్లప్పుడు ప్రయత్నించు వారగుదురు గాకా!, తమ అన్ని రకాల అభివృద్ధి కొరకు ఖిలాఫత్ త్రాడును గట్టిగా పట్టుకొనును గాకా!, అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి తమ బాధ్యతలను అర్థం చేసుకొని, వాటిని నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!, అందరిని తమ ప్రీతికనుగుణమైన మార్గములో నడిపించుతూ మనందరికి మంచి అదృష్టమును కల్పించుగాకా! (ఆమీన్).

ఈ వ్యవస్థలో భాగస్వాములగు వారికి లభించే శుభములను గూర్చి ఎంతో సంక్షిప్త పదాలలో హత్రజ్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి. " స్వర్గ జీవితమును పొందెదరు." ఈ పదాలు ప్రళయకాలం నాడు స్వర్గమును పొందెదరని లేదా అనుగ్రహించబడుననే వాగ్దానము లేదా వ్యాపారానికి సంబంధించినవి కావు. ఈ వ్యవస్తలో పాల్గొనడం వలన ఈ ప్రపంచములోనే స్వర్గమును తలపించు జీవితం వారికి లభించును. పవిత్ర ఖుర్ఆన్ మనకు ఈ విషయాన్ని ఈ విధముగా తెల్పుతుంది. ఒకవేళ ఎవరికైన ఈ జీవితంలో స్వర్గపు మాధుర్యం లభించనిచో ప్రళయకాలం నాడు కూడ అతడు ఈ అనుగ్రహం నుండి దూరం చేయబడును. వీటిన్నింటిని గూర్చి తెలిసి కూడ ఎవరైన ఈ ప్రపంచంలో స్వర్గపు జీవితంను పొందాలని ఆశించని వారు ఎవరైన ఉంటారా?. ఈ అదృష్టము నుండి దూరముండాలని కోరుకొను దురదృష్టవంతుడె వరుంటారు?. అల్లాహ్ తాలా ఎవరిని కూడ దూరముంచడు గాకా!.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వసియ్యత్ వ్యవస్థ ప్రాధాన్యత, శుభములను గూర్చి సాధ్యమైనంత వరకు అందరికి తెలియజేస్తూ అందులో భాగస్వాములు కావలెనని ప్రోత్సహించడం జరిగింది. ఈ ఉపదేశపు పూర్తి హక్కును వారు నెరవేర్చారు. వారు (అ) వీటన్నింటిని ఎంతో ఉద్వేగంతో, ప్రేమతో వెల్లడించారు. అల్ వసియ్యత్ సంచికలో చివరి పదాలు వారు (అ) ఈ విధముగా లిఖించారు.

"ప్రపంచాన్ని ప్రేమిస్తూ నా ఈ ఆదేశాన్ని ప్రక్కన పెట్టువారు ఎందరో ఉంటారు. కాని వారు త్వరగా ప్రపంచం నుండి దూరం చేయబడుదురు. అప్పుడు చివరి క్షణాలలో ఇలా అందురు. **హాజ మ వఅదుర్రహ్మాను వ సదఖల్ ముర్‌సలూన్. వస్సలాము అలా మనిత్తబల్ హుదా** "

ఈ కాలపు ఇమామం హస్తములపై బైఅత్ ప్రతిజ్ఞను చేసినప్పటికి వారి ఈ ఆదేశమును లెక్క చేయని వారిపై ఎంతటి దు:ఖమును, బాధను వెల్లడించారు వారు. ఏ అహ్మదియుడు కూడ ఇలా దురదృష్టవంతుడు కాకుండా అల్లాహ్ కాపాడును గాకా!.

అల్లాహ్ తాలా మనందరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆకాంక్షను అర్థం చేసుకొని ఈ శుభప్రదమైన వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములగు భాగ్యమును, అదృష్టమును ప్రసాధించు గాకా!. (ఆమీన్)

వసియ్యత్ వ్యవస్థ ఆధారముగా ఏర్పాటు చేయబడిన బెహస్తి మక్బరాహ్ కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడు సార్లు ఎంతో ఉద్వేగంతో, బాధతో దుఆలు చేసిన ప్రాధాన్యత కూడ గలదు.

"నేను దుఆ చేయుచున్నాను. అల్లాహ్ తాలా ఇందులో శుభములను కల్గించుగాకా!, దీనిని బహెస్తి మక్బర (స్వర్గ సమాధుల నిలయం) గా మార్చును గాకా!, స్వచ్ఛతతో ధర్మమునకు ప్రపంచముపై ప్రాధన్యత నిచ్చిన, ప్రపంచమును వీడి, దేవునికి అంకితమై తమలో ఒక పవిత్ర మార్పును ఏర్పర్చుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల వలే విధేయతను, స్వచ్ఛతను ప్రదర్శించు జమాఅత్ సభ్యులకు స్వప్న నిలయంగా నిలుచును గాకా!, ఆమీన్ యా రబ్బుల్ ఆలమీన్. మరల దుఆ చేయుచున్నాను. ఓ నా సర్వాధికారి అయిన దైవమా! ఈ నేలను ప్రస్తుతం నీవారిగా మారిన సత్పుర్షుల, వారి వ్యాపారంలో ప్రపంచ మలినము లేనివారి కొరకు సమాధుల స్థావరంగా మార్చుము. ఆమీన్ యా రబ్బుల్ ఆలమీన్.

నేను మూడవసారి దుఆ చేయుచున్నాను. ఓనా సర్వాధికారి అయినా కరుణామయుడా! ఓనా క్షమాప్రపూర్ణుడా!, నీ ఈ అవతారుని పట్ల నిజమైన విశ్వాసంను కల్గియున్న వారి, ఎలాంటి దాంబికము, స్వార్థం, అనుమానం లేని వారి, విశ్వాసపు, విధేయత హక్కును అనుసరించు వారి, నీ కొరకు నీమార్గంలో తమ మనస్సును, ప్రాణాలు అంకితం చేయువారి, నీవు ప్రీతి చెందినవారి, పూర్తిగా నీ ప్రేమలో లీనమైన వారి, నీ అవతారుని పట్ల విధేయతను చూపుతూ పూర్తి గౌరవంను, విశ్వాస పటిష్టతతో అభిమానిస్తూ అంకితభావంను కల్గిన వారి సమాధుల స్థావరంగా మార్చుము. (ఆమీన్). (అల్ వసియ్యత్ : 17-19)

అల్లాహ్ తాలా మనందరికి సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆకాంక్షన నుసరించి విధేయత ప్రామాణికమును ప్రదర్శించు భాగ్యమును కల్పించుగాకా! ఫలితముగా మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు నిజమైన వారసులమగుదుము గాకా! ఆమీన్ వ ఆఖరీద్దావాన అనిల్ హంద్‌లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
HYDARABAD, TELANGANA.
Mobile:98663 58609,75693 58609.
email: javidashu123@gmail.com

## హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపణ, దైవ నిదర్శనముల ఆధారముగా

**ఉపన్యాసం : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్.**

**అనువాదము: –** అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్తలు మాత్రమే ఎల్లప్పుడు విజయము పొందెదరని అల్లాహ్ నిర్ధారించెను. నిశ్చయముగా అతడు సర్వశక్తి మంతుడు, సర్వాధికారి.

(ముజాదిలా:23)

దైవ సజ్జనులు ఇతరులపై విజయము సాదించెదరు ,
నా కోసం దైవం నుండి ఈ నిదర్శనము వచ్చును,
దేవుడు మిమ్ములను నాశనం చేయును, నాకు గౌరవం నొసంగును.
ఓ వ్యతిరేకులారా ! ఇప్పుడు ఈ అద్భుతం బహిర్గతము కానున్నది.

ధార్మిక ప్రపంచ చరిత్రను పరిశీలించినచో మనకు తెలియు వాస్తవమేమనగా, ప్రపంచం వినాశనమునకు చేరునప్పుడు, మానవుడు తన ఆరాధ్య దైవమును మరిచి, అధర్మం, అన్యాయము, దౌర్జన్యం, దౌర్భాగ్యపు పనులలో చిక్కినప్పుడు, అలాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం మానవ జాతి సంస్కరణ, మానవ జాతికి తమ వాస్తవమైన ఆరాధ్యదైవమును గూర్చి వివరించుటకు, సృష్టి కర్తతో పటిష్టమైన అనుబంధమును ఏర్పర్చుటకు అల్లాహ్ తాలా తన అవతార పురుషులను అవతరింపజేసినాడు. అల్లాహ్ తాలా తన ప్రవక్తలను ప్రపంచమునకు పంపిన ప్రతీ సారి, ఆ ప్రవక్తలు, అవతారులు అవమానంనకు గురి అవుతూ ఉండేవారు. అంతేగాకుండా వారు (అ) తమ లక్ష్యములను చేరు కోకుండ ఉండుటకు వ్యతిరేకులు, సత్య తిరస్కరులు ఆటంకములు, అవరోధములు కల్పించుటకు తమ పూర్తి శక్తి సామర్థ్యాలను ఖర్చు చేసేవారు. అలాంటి వారిని గూర్చి అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెనుః

يَاحَسْرَةً عَلَى الْعِبَادِ مَا يَأْتِيهِم مِّن رَّسُولٍ إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿يس:٣١﴾

అల్లాహ్ తాలా కూడ తన ప్రవక్తలను, అవతార పురుషులను ఏనాడు ఒంటరిగా, నిస్సహాయులుగా వదిలి వేయకుండా ఎల్లప్పుడూ తన వాగ్దానము ప్రకారం వారికి సహాయ సహకారములు అందించుచూ వారిని విజేయులుగా, ప్రయోజకులుగా తీర్చిదిద్దెనని ధార్మిక ప్రపంచ చరిత్ర కూడ ఇందుకు సాక్ష్య మిచ్చుచున్నది. తన వాగ్దానమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

إِنَّا لَنَنصُرُ رُسُلَنَا وَالَّذِينَ آمَنُوا فِي الْحَيَاةِ الدُّنْيَا وَيَوْمَ يَقُومُ الْأَشْهَادُ ﴿مومن:٥٢﴾

అనగా , మేము తప్పకుండా మా ప్రవక్తలకు, మా ప్రవక్తలను విశ్వసించిన వారికి ఈ ప్రపంచములో , ఆ పరలోకములో ఎల్లవేళల సహాయమును అందించెదము.

మరల ఇట్లు తెలిపెను.

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ . لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ . ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ . فَمَا مِنكُم مِّنْ أَحَدٍ عَنْهُ حَاجِزِينَ. (سورة الحاقه: ٤٥ تا ٤٨)

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ بِآيَاتِهِ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ ﴿سورة الأنعام: ٢٢﴾

ఒకవేళ ఈ ప్రవక్త తెలిసి కూడ మాపై అసత్య ఆరోపణలు చేసినచో మేము అతని కుడి భాగమును పట్టుకొని అతని జీవనాడిని కోసివేయుదుము. అనగా అతనికి మేము అందించు సహాయ సహకారములను నిలిపివేసి, అతని నాశనమునకు తగిన ఏర్పాట్లు చేయుదుము.

తెలిసి కూడ అల్లాహ్ తాలాపై ఆరోపణలు చేయువారి కన్నా లేదా అతని సూక్తులను తిరస్కరించు వారి కన్నా దౌర్భాగ్యులు మరెవరైన ఉందునా?. వాస్తవమేమనగా దౌర్జన్యం చేయవారు విజయమును సాధించలేరు.

పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ సూక్తుల ద్వారా అల్లాహ్ తాలా రెండు నిబంధనలను తెలియజేయడం జరిగినది. మొదటి నిబంధన ఏమిటనగా అతడు తన ప్రవక్తలకు సహాయ సహకారములు అందించును. రెండవ నిబంధన ఏమిటనగా ఎవరైన తెలిసి కూడ అల్లాహ్ తాలాపై ఆరోపణలు చేసినచో, లేదా ఒక కల్పితాన్ని ప్రజల ముందు ప్రస్తావించినను అలాంటి వారికి అల్లాహ్ తాలా తన సహాయ సహకారములను నిలిపివేయును. పైగా వారిని నాశనము చేయును. ప్రపంచమంతటికీ వారు ఒక వినాశన గుర్తుగా మిగిలిపోవుదురు.

ఆ దైవ సాంప్రదాయము మరియు అనాధిగా కొనసాగుచున్న ఈ సృష్టి ధర్మము ప్రకారము హ॥జ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానాలను మనము కూలంకుశంగా పరిశీలించినచో వారి నిజాయితి మనకు సూర్యుని వెలుగు వలె కనిపిస్తుంది. అంతేగాకా వారి విజయాలను వీక్షించినచో వారు దైవ ప్రవక్తలనుటలో ఎవరికి ఎలాంటి సందేహము, సంశయములు కలుగవు.

వారు అవతారులని వాగ్దానం చేసిరి. ఫలితముగా ధార్మిక పండితులు, ధనవంతులు, ఆస్థాన విద్వాంసులు, అన్య ధర్మ పండితులు, అధికార పక్షం, సామాన్య ప్రజానికం ఇలా అందరు వారి(అ)కి వ్యతిరేకముగా పోరాడుటకు సిద్ధపడిరి. ధనవంతులు, సంపన్నులు వారి ధనము, వారి ప్రతిష్టలతో వారి(కి) వ్యతిరేకముగా చర్యలు ప్రారంభించిరి. అన్య ధర్మాల పండితులు కూడ వారికి సహకరించిరి. వారి పట్ల ప్రజలలో విద్వేషమును కల్పించిరి. వారిని విశ్వసించు వారిని పూర్తిగా వెలివేసిరి. వారితో ఉన్న తమ బంధాలను కూడ తెగతెంపులు చేసుకొందుమని భయ భ్రాంతులకు గురి చేసిరి. అన్ని రకాలుగా హింసించే మార్గాలను ఎంచుకోవడమే గాకా, వారిని దూషించే కార్యక్రమములను కూడ చేపట్టిరి. వారి(అ)కి భిన్నముగా మార్గభ్రష్టత్వపు ఆదేశములు జారి చేయించుటకు మక్కా, మదీనాలకు కూడ వెళ్ళిరి. మొత్తానికి తమవారు, ఇతరులు అందరు కూడ వారిని అంతమొందించాలని పూర్తి శక్తి సామర్థ్యాలతో ప్రయత్నించిరి. అంతేగాకా తమ జీవితమునంతయు వారి(అ) వ్యతిరేక కార్యక్రమాలలో ఖర్చు చేసిరి. కాని దేవుని మహత్యము మరొకసారి తన అద్భుత శక్తిని ప్రదర్శించినది. వ్యతిరేకుల తూఫాన్ నుండి సురక్షితముగా, క్షేమముగా విజయవంతముగా వారిని ఒడ్డుకు చేర్చినది. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము మరియు అతని సహాయ సహకారములకు ఒక తేజోవంతమైన నిదర్శనము. ప్రాపంచిక, స్వీయకృత ప్రయత్నాలు ఏ మాత్రం కావు. అల్లాహ్ తాలా సహాయ సహకారముల తేజస్సుతో వారి (అ) నిజాయితి ఉ

దయించే భానుడి వలె దగదగ కాంతులీనెను.

(1) తెలిసి కూడ తనపై ఆరోపణలు చేసేవారికి ఎక్కువ జీవితకాలంను ప్రసాదించునని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తన సాంప్రదాయమును వెల్లడించెను. కాని వారు(అ) తమ దైవ వాణులను ప్రచురించిన పిదప ఈ కాలపు సంస్కర్తనని, మసీహ్ మౌవూద్‌నని వాగ్దానము చేసిన తరువాత కూడ పూర్తిగా 27 సంవత్సరములు జీవించి యుండిరి. ఈ జీవిత కాలంలో అల్లాహ్ తాలా లెక్కించలేనన్ని నిదర్శనాలను ప్రదర్శించి వారి (అ)కి తోడుగా నిల్చిరి.

ఒకవేళ ఒక వ్యక్తి అల్లాహ్‌పై నిందలు వేస్తూ, వినాశనం నుండి కాపాడబడుతు ఇంత కాలం జీవించి యుంటు దేవుని సహాయ సహకారములను పొందినచో నవూజ్ బిల్లాహ్ **"వలౌ తకవ్వల...."** అనేసూక్తిలో పేర్కొనబడిన ప్రామాణికము అసత్యమైనదా?. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వపు వాగ్దానం కూడ అర్థం లేనిదేనా?.

ఒకవేళ అది సత్యము కానిచో, ఈ ప్రమాణికపు ఆధారముగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ దైవవాణులను ప్రచురించిన పిదప కూడ అంత కాలం వినాశనమునకు గురి కాకుండా జీవించి యుండడం, వారు దైవం నుండి అవతరించిన వారేనని నిరూపితమవుతుంది.

ఒకవేళ ఇది మానవ కార్యమే అయినచో ఓ తుచ్ఛుడా!
ఇట్టి అసత్యుడి కొరకు దైవమే చాలుగా!!
ఇలాంటి అసత్యులు భూమి పై ఉన్నచో వారిని
తీసుకురమ్ము ఓ ప్రజలారా !
నాకు చేకూరినట్లుగా మరెవరికైన పదే పదే అతని
సహకారములు చేకూరినచో!!.

(1). వారు(అ) తమ దైవవాణులను ప్రచురించునప్పుడు ప్రపంచములో వారిని గూర్చి ఏ ఒక్కరికి కూడ తెలియదు. కాని వ్యతిరేకులు వ్యతిరేకించినను వారి గౌరవ మర్యాదలు, పేరు ప్రతిష్టలు ఎంతగా ప్రత్యేకతను సంతరించు కున్నాయనగా, చివరికి వారి స్థాయిని చూసి శత్రువులు కూడ వారిని పొగడకుండా ఉ ండలేక పోయిరి. ప్రపంచపు మారు మూల సుదూర ప్రాంతాల వరకు వారి (అ) కీర్తి ప్రతిష్టలు వ్యాపించినవి. వారి కోసం, వారి సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను కూడ త్యాగము చేయుటకు సిద్ధపడు అభిమానులను అల్లాహ్ తాలా వారికి ప్రసాదించెను.

(3) వారి(అ) ని ప్రజలు హతమార్చుటకు కూడ వెనుకాడలేదు. అసత్య వాజ్యములు వారిపై మోపి న్యాయస్థానాలకు వారిని పిలిపించిరి. ఈ దుష్కార్యము కొరకు ముసల్మానులు, హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర ధర్మలకు చెందిన వారు అందరు ఏకమై మూన (అ) యొక్క మసీహ్‌ని సిలువపైకి ఎక్కించినట్లు ఈ ముహమ్మదియ్య మసీహ్‌ను కూడ సిలువపైకి ఎక్కించుటకు ప్రయత్నించిరి. కాని ప్రతి సారి ముహమ్మదియ్య మసీహ్‌యే విజయమును సాధించుచూ వచ్చిరి. అన్ని క్లిష్ట పరిస్థితులలో వారు క్షేమముగా బయటపడిరి. ప్రతి రోజు దేవుని సహాయ సహకారములు అధికమవసాగెను.

(4) వారు (అ) ఇస్లాం వ్యాప్తి కోసం, ఇస్లాం పునరుద్ధరణ కోసం అవతరించబడిరి. ఈ రెండు ఘన కార్యములను పూర్తి చేయుటకు అల్లాహ్ తాలా వారి(అ)కి స్వచ్ఛమైన ఒక సమాజమును అందించెను. ఆ సమాజం ఇస్లాం వ్యాప్తి కోసం ఆర్థిక త్యాగాలు చేయుటలో ఎల్లప్పుడు ముందే ఉంటుంది. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహముతో వారి (అ) అభిమానులు ప్రపంచములోని 209 దేశాలలో ఉన్నారు. సత్య స్వప్నంల ద్వారా, దైవవాణుల ద్వారా, దివ్య దృశ్యంల ద్వారా వేల మందికి వారి (అ) సత్యమును గూర్చి తెలుపబడినది. వ్యతిరేకతలు కొనసాగుచున్నా కూడ వారి (అ) అభిమానుల హృదయాలలో వారి ప్రేమ తటస్థముగానే నిలిచి యున్నది.

(5) వివిధ రకాల వ్యతిరేకతలు, వివిధ రకాల అవరోధాలు, బలహీనతలు, నిస్సహాయ స్థితిలో కూడ వారు (అ) తమ లక్ష్యమును సాధించిరి. అంతేగాకా ప్రపంచమంతయు ఇస్లాం ప్రచారంను వ్యాపింపజేయాలనే ఉత్తేజమును తమ హృదయాలలో కల్గి యున్న ఒక సమాజమును వారు (అ) ఏర్పాటు చేసిరి. గౌరవ మర్యాదల దృష్ట్యా, ఆర్థికపరంగా, కీర్తి ప్రతిష్టల దృష్ట్యా అల్లాహ్ తాలా వారికి ఎల్లప్పుడు సహాయ సహకారములు అందించుతూనే వచ్చాడు.

**వారి(అ)కి దైవ సహాయ సహకారములు, వారి (అ) శత్రువులకు అపజయాలు, వినాశకాలు:**

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు:

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّن قَبْلِكَ فَحَاقَ بِالَّذِينَ سَخِرُوا مِنْهُم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ۔ قُلْ
سِيرُوا فِي الْأَرْضِ ثُمَّ انظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ۔

నీ కన్న ముందు గడిచిన ప్రవక్తలను కూడ వీరు హేళన చేస్తూ, అవమాన పర్చారు. కాని వారిలో ఎవరైతే హేళన చేసేవారో, ఎవరైతే అవమాన పర్చారో వారందరు కూడ చివరికి వాటినే అనుభవించవలసి వచ్చినది. అతని అవతారులను, ప్రవక్తలను ఎదురించినచో వారు నాశనం చేయబడుదురు. ఇతరుల కొరకు ఒక గుణపాఠంగా నిలుచుదురు. ఇది అల్లాహ్ తాలా యొక్క సాంప్రదాయము.

ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారికి ఈ దైవవాణి అందినది.

**ఇన్నీ ముహీనూన్ మన్ అరాద ఇహానతక**

అనగా నిన్ను అవమానించుటకు ప్రయత్నించే వారిని నేను నాశనం చేయుదును.

ఈ సాంప్రదాయమును అనుసరించి, తన వాగ్దానము ప్రకారం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువుల స్థితి ఎంత ఘోరముగా మారినదనగా చూసేవారి గుండెలు కదిలిపోవును, వినేవారు ఆశ్చర్యమునకు లోనగుదురు.

అన్ని చోట్ల నీవే విజయమును ప్రసాదించితివి- దుష్టులను నీవే హతమార్చితివి,

అందరి ప్రయత్నములు విఫలమైనవి- ఫసుబుహానల్లజి అఖ్జల్ హాది

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ అహలే హదీస్ వర్గమునకు చెందిన నాయకుడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి బాల్యం నుండి పరిచయం గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచన బరాహీనే అహ్మదియ్యను గూర్చి ఒక పీఠికను కూడ వ్రాయడం జరిగినది. అందులో అతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సేవలకు సాటి లేదని కూడ కొనియాడిరి. కాని తరువాత కాలంలో వారు (అ) మసీహ్ మరియు మహ్దీగా వాగ్దానం చేయగానే అతడు వ్యతిరేకించసాగెను. చాలా కోపాన్ని ప్రదర్శించెను. అంతేగాకా తాను బరాహీనే అహ్మదియ్యను గూర్చి వ్రాసిన పీఠిక వలనే వారి (అ) హృదయములో ఇలాంటి ఆలోచనలు వచ్చి ఉండవచ్చునని ఆలోచించుకో సాగెను.

పైగా తనకు తాను గొప్ప పండితుడిననే అహం కూడ పెరిగినది. ఆ ఆలోచనతోనే అతడు నేను మిర్జాగారి గౌరవమును పెంచాను. నేను అతని గౌరవమును అగౌరవముగా మార్చుదునని తల బిరుసు తనంతో మాట్లాడెను.

ఈ నిర్ణయముతోనే అతడు తన ఇంటి నుండి బయలు దేరెను. భారతదేశములోని ఒక మూల నుండి మరో మూల వరకు ప్రయాణాలను కొనసాగించెను. రెండు పదుల సంఖ్యలలోని ధార్మిక పండితుల నుండి అవిశ్వాస తీర్మాణం వ్రాయించెను. ఆ అవిశ్వాస తీర్మాణంలో కేవలం మిర్జాగారే కాకుండా వారిని నమ్మిన వారు కూడ అవిశ్వాసులే అని, వారితో మాట్లాడిన వారు కూడ అవిశ్వాసులేనని, వారిని అవిశ్వాసుడిగా భావించని వారు కూడ అవిశ్వాసులేనని తీర్మాణం కూడ వ్రాయించిరి. ఆ తీర్మాణంను భారతదేశపు అన్ని పత్రికలలో ప్రచురింపజేసెను. తాను చేసిన ఈ ప్రయత్నము వలన మిర్జాగారికి అవమానము జరుగునని తలచెను. కాని ఆ తీర్మాణం ప్రచురించిన తరువాత ఎలాంటి బాహ్య చర్యలు తీసుకోకుండానే ముహమ్మద్ ఉస్సేన్ బటాల్వి గౌరవమే క్షీణించసాగెను. చివరికి అతని చేష్టల వలన వారి వర్గీయులే వారిని వదిలించుకొనుటకు ప్రయత్నించిరి.

మౌల్వీ ముహమ్మద్ ఉస్సేన్ బటాల్వీని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి:

"స్టేషన్‌లో తన సామాగ్రి తానే వీపుపై మరియు భుజమున వేసుకొని, చిన్న చిన్న వస్తువులను చేతిలో పట్టుకొని వెల్లుచుండగా నేను చూసాను. ప్రజలు అతనిని ప్రక్కకు నెట్టుకుంటూ ముందుకు వెళ్ళుచుండిరి. అతని గూర్చి పట్టించుకున్న వారే లేరు. ప్రజలలో వారిపై గల నమ్మకం ఎంతగా దిగజారినదనగా, వారికి ఎవరు వంట సామాగ్రిని కూడ అరువుగా ఇచ్చుటకు సిద్ధముగా లేకుండిరి. కుటుంబ సభ్యులే వారితో సంబంధాలను తెంచుకొనిరి. అతని ఒక కుమారుడు ఇస్లాం నుండి మతభ్రష్టుడయ్యెను. మొత్తానికి అన్ని రకాల గౌరవ మర్యాదాలను పోగొట్టుకొని, అనాథగా మిగిలి చివరికి దిక్కులేని మరణంను పొంది ఇతరుల కొరకు ఒక గుణపాఠంగా మిగిలిరి.

అదే విధముగా మౌల్వీ సనాఉల్లాహ్ అమృతసరి, అహలే హదీస్ పత్రికకు చెందిన సంపాదకుడు అహలే హదీస్ వర్గములో ఒక నాయకుడిగా గుర్తింపు పొందిరి. అతడు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించుటలో ఉత్సాహం ప్రదర్శించెను. అందుకు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాను సారముగా,

فَمَنْ حَاجَّكَ فِيهِ مِنْ بَعْدِ مَا جَاءَكَ مِنَ الْعِلْمِ فَقُلْ تَعَالَوْا نَدْعُ أَبْنَاءَنَا وَأَبْنَاءَكُمْ
وَنِسَاءَنَا وَنِسَاءَكُمْ وَأَنْفُسَنَا وَأَنْفُسَكُمْ ثُمَّ نَبْتَهِلْ فَنَجْعَلْ لَعْنَتَ اللَّهِ عَلَى الْكَاذِبِينَ.

అతనిని ముబాహిలా కొరకు ఆహ్వానించెను. కాని ముబాహిలలో తనకు నష్టం వాటిల్లునని గ్రహించిన అతడు, పదే పదే ముబాహిలా కోసం ప్రోత్సహించిన కూడ ముబాహిలాను స్వీకరించలేదు. అందుకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక దుఆను వ్రాసి పంపిరి. ఆ దుఆ ను తన పత్రికలో ప్రచురించమని కూడ కోరిరి. ఆ దుఆలో అసత్యవంతుడు, సత్యవంతుని జీవితంలో మరణించవలెనని ఒక ఆంకాక్షను బహిర్గత పర్చిరి. ఆ దుఆను ప్రచురించుటకు కూడ మౌల్వీ గారు సముఖతను చూపించలేదు. పైగా అది ప్రామాణికము కాదని వాదించసాగిరి. అంతేగాకా అసత్యవంతుడే ఎక్కువ కాలం జీవించునని , ఆ దుఆ విధానం సరైనది కాదని, దేవుని కార్యము కూడ ఇందుకు నిదర్శనమేనని, అందువలనే హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ ముసల్మ కజ్జాబ్ చాలా కాలం వరకు జీవించియే ఉన్నాడని తిరస్కరించెను. అతని ప్రకటణనే ప్రామాణికముగా తీసుకున్న అల్లాహ్ తాలా అతని ప్రామాణికమును అనుసరించే అతనిని శిక్షించెను. ఆ మౌల్వీ కి చాలా కాలం వరకు జీవితంను ప్రసాదించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత కూడ చాలా కాలం వరకు జీవించే యున్నాడు. ఆ విధముగా ఆ మౌల్వీ తన ప్రచురణలతో ముసల్మా కజ్జాబ్‌తో పోలికలు కల్పించుకున్నాడు.

మరల తన శక్తి సామర్థ్యముల వరకు ఒక వర్గం వారు
పోరాడిరి.
అయిన కూడ వారికి ఎలాంటి మార్గము లభించలేదు.
పవిత్రుడు, పావనుడు అతడు. అసత్యకోరులకు సహాయం
అందించడు.
అలా కానిచో నమ్మకమే కనుమరుగు అవును. సత్యవంతులు
సిగ్గుతో తల దించుకొందురు.

మొత్తానికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువులను అవమాన, అగౌరవపర్చి, నామ రూపాలు లేకుండా నాశనం చేసెను. సత్యవంతుని జీవితంలో అసత్యవంతుడు నాశనమగుననే ప్రామాణికమును స్వీకరించిన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలో నే నాశనమైపోయిరి. కాని అసత్యవంతుడు చాలా కాలం జీవించి యుండుననే ప్రామాణికమును స్వీకరించిన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తదుపరి కూడ చాలా కాలం వరకు జీవించే యున్నాడు. ఈ విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంపూర్ణ ప్రతిఛాయ అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువులు సమాప్తం అబూజహల్ మరియు ముసల్మా కజ్జాబ్ వలే ముగిసినది. కావున ఇది యాదృశ్చికం కాదు. ఒకవేళ యాదృశ్చికమే అయినచో వారి వారి ప్రామాణికములకు అనుగుణముగా శిక్ష ఎందుకు విధించబడినది?.

అల్లాహ్ తాలా తన ప్రవక్తల మరియు అవతార పురుషులకు దేవదూతల ద్వారా సహాయ సహకారములు అందించును. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సహాయ సహకారములు అందించుటలో దేవదూతలు కూడ నిమగ్నమైనారు. చిత్ర విచిత్రమైన విధానాల ద్వారా వారి(అ) ని కష్టాల నుండి రక్షించేవారు. ప్రాపంచిక విధి విధానాలను కూడ వారి (అ) సహాయమునకు అనుగుణముగా మార్చేవారు.

ఒకసారి ఎదురైన సంఘటణ ఇలా కలదు. వారు(అ) మరియు ఇతర ధర్మాలకు చెందిన కొందరు వ్యక్తులు ఒక భవనముపై నిద్రించుచుండిరి. అనుకోకుండా వారికి ఒక్కసారిగా మేలుకువ వచ్చినది. భవనము కూలిపోవునని వారు భావించిరి. బాహ్యముగా భవనము కూలిపోవుటకు ఎలాంటి ఆధారాలు కనిపించడం లేవు. భవనము పైకప్పు నుండి కేవలం కర్రను కోయునట్లుగా శబ్దం వస్తున్నది. వెంటనే వారు (అ) తమ తోటి వారందరిని మేల్కొలిపి భవనం కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నది, కావున త్వరగా ఈ భవనమును ఖాళీ చేయవలెనని సూచించిరి. కాని వారు మాత్రం ఇది కేవలం భ్రమ అని, ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని, మరల నిద్రకు ఉపక్రమించిరి. కొద్ది సమయం తరువాత మరల వారిని వారు (అ) మేల్కొలిపి. వెంటనే భవనము ఖాళీ చేయవలెనని ఆదేశించిరి. అందుకు వారందరు మీరు కేవలం మీ భ్రమ వలన ఇతరులను అనవసరముగా ఇబ్బందులకు గురి చేయుచున్నారని తమ అభిప్రాయమును

వెల్లడించిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం తమ వలనే ఇంకా ఆ భవనము కూలిపోకుండా ఉన్నదని అర్థం చేసుకొనిరి. అందుకే ఒకవేళ ముందుగా నేను వెళ్ళినచో ఈ భవనము వెంటనే కూలిపోవును అని తలచి వెంటనే వారు అందరిని ముందుగా భయటికి పంపి, చివరిగా వారు(అ) భయటికి వచ్చిరి. ఈ క్రమములో వారు ముందుగా కేవలం ఒక అడుగు మాత్రమే మెట్లపై పెట్టి, మరో అడుగు తీసి రెండవ మెట్టుపై పెట్టుటకు కాలును భవనపు పై కప్పు నుండి ఎత్తిరి, వెంటనే భయంకరమైన శబ్దం చేస్తు ఒక్కసారిగా భవనపు పై కప్పు క్రిందపడి పోయెను. అక్కడ ఉన్నవారందరు ఆశ్చర్యముతో దిక్కులు చూడసాగిరి. అంతేగాకా తమను ప్రాణాలతో కాపాడినందుకు వారి(అ) కి కృతజ్ఞతలు కూడ తెల్పిరి. పైగా వారి(అ) వలనే తమ ప్రాణాలు నిలిచినాయని భావించుకొనిరి.

కొన్ని సందర్భాలలో వారి(అ) శత్రువులు వారిని హతమార్చుటకు వచ్చేవారు. కాని వారి(అ)ని హతమార్చుటకు వచ్చే వారిని గూర్చి ముందుగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా తెలుపే వాడు లేదా వారి (అ) వ్యవహార శైలితో వారే హతులయ్యేవారు. అనగా వారి సులక్షణాలను చూడగా, వచ్చిన వారి మనసు ప్రాయశ్చిత్తముతో మారిపోయేది. వారి (అ) హస్తములపై బైఅత్ చేసి హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (ర) వలే శత్రుత్వంను వీడి విధేయతను అనుసరించేవారు.

అల్లాహ్ తాలాను సాక్షిగా నిలబెట్టుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వాగ్దానమును ఈ విధముగా బహిర్గతమొనర్చెను. "ఓ నా అత్యున్నత వైభవోపేతుడా!, పావన ప్రియుడా!, సదా జీవనం గలవాడా!, సత్యప్రియులకు మార్గదర్శనం చేయువాడా!. నీ నామము ఎల్లవేళల శుభప్రధమైనది. నీ మహత్తర కార్యములకు ఏనాడు ఆవరోధములు ఉండవు. నీ శక్తి వంతమైన హస్తములు ఎల్లప్పుడు అద్భుత కార్యములను చేసి చూపును. ఈ 14వ శతాబ్దపు కాలంలో నీవే నన్ను ఇలా సంభోదిస్తూ అవతారుడిగా పంపినావు. సిద్ధము కమ్ము!, నేను నిన్ను ఈ కాలంలో ఇస్లాం వైభవమును చాటి చెప్పుటకు, ఇస్లాం స్వచ్ఛతను ప్రపంచములో వ్యాపింప జేయుటకు, విశ్వాసానికి పునరుజ్జీవనము పోసి దానిని పటిష్ట పర్చుటకు ఎన్నుకున్నాను, నా దృష్టిలో నీవు అంగీకరించ బడినవాడవు, నేను నా సింహాసనం వద్ద నిన్ను కీర్తించెదను, నీవు సమయం వృధా చేయబడని మసీహ్ మౌవూద్‌వు, నీవు నా ఆరాధన మరియు మనోరంజకమునకు సమానమైన వాడవు మరియు ప్రజలకు సందేశం అందిచుటకు నిన్ను నేను ఎన్నుకున్నాను, మీ అందరివైపు నేను పంపబడినానని, మీ అందరిలో ప్రథమ విశ్వాసిని నేనే అని ప్రకటించుమని " కూడ తెల్పినావు. అంతేగాకా "నేను నిన్ను ఇతర ధర్మాలపై ఇస్లాం తేజస్సును ప్రదర్శించుటకు, మరియు భూమండలంపై గల సర్వ ధర్మాలలో ఏ ఒక్కటి కూడ శుభములలో, వివేకంలో, బోధనలలో, దైవ సహాయ సహకారములలో, దేవుని అద్భుతమైన, మహత్తరమైన చిహ్నాలు బహిర్గతమవడంలో ఇస్లాంనకు సాటిగా నిలువకుండ ఇస్లాం ఘనతను చాటమని, నీవు నా ఆస్థానంలో పవిత్రుడవని, అందుకే నా కార్యము కొరకు నిన్ను ఎన్నుకున్నానని..." తెల్పినావు.

(అనుబంధము, తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ 5, పుట 324)

మరల వారు ఇట్లు తెల్పిరి: " నా సత్యతను నిరూపించుటకు అతడు ఎన్ని నిదర్శనాలను ప్రదర్శించినాడగా, ఒకవేళ ఈ రోజు వరకు అనగా జులై 16, 1906 వరకు వాటిని ఒక్కొక్కటిగా లెక్కించినచో సుమారుగా మూడు లక్షలకు పైగా ఉండునని దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. ఒకవేళ నేను చేస్తున్న ప్రమాణాన్ని విశ్వసించనిచో నేను వాటి అన్నింటికి సాక్షాధారలను చూపించెదను. కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, అల్లాహ్ తాలా అన్ని వేళలా నన్ను తన వాగ్దానము ప్రకారం శత్రువుల నుండి కాపాడెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, అతడు తన వాగ్దానమును అనుసరించి నా అవసరములను, నా కోరికలను నెరవేర్చెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, అతని వాగ్దానము ప్రకారం " ఇన్ని ముహీనున్ మన్ ఆరాద ఇహానతక" అనుగుణంగా నాపై దాడులు చేయువారిని నాశనం చేస్తు నామరూపాలు లేకుండ చేసెను. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, నాపై కావాలని వాజ్యములను అంటగట్టిన వారిపై అతడు తన భవిష్యవాణుల ద్వారా నాకు విజయమును ప్రసాదించెను. మరి కొన్ని నిదర్శనాలు నా అవతరణ సమయంనకు చెందినవి. ఎందుకనగా ప్రపంచము ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇలాంటి నిదర్శనాలు ఏ అసత్యవంతుడి కోసం బహిర్గతము కాలేదు. మరి కొన్ని నిదర్శనాలు ప్రపంచపు పరిస్థితులను చూసినచో తెలుస్తుంది. అనగా ప్రపంచ పరిస్థితులు కూడ ఒక ఇమాం అవతరణ కొరకు ఎదురు చూస్తున్నట్లు గోచరించును. మరి కొన్ని నిదర్శనములు నా మిత్రుల కోసం నేను చేసిన దుఆలు స్వీకరించబడడం వలన బహిర్గతమైనవి. మరి కొన్ని నిదర్శనాలు నా శత్రువుల కోసం నేను చేసిన శపథపు దుఆల వలన బహిర్గతమైనది. మరి కొన్ని నిదర్శనాలు కొన్ని భయంకరమైన వ్యాధుల నుండి స్వస్థత కోసం చేసిన దుఆల వలన బహిర్గతమైనవి. వారు స్వస్థత చెందుదురని ముందుగానే నాకు తెలుపబడినది. మరి కొన్ని నిదర్శనాలు ఏవిధముగా ఉన్నాయనగా, నా కోసం, నా సత్యతను నిరూపించడం కోసం సాధారణముగా అల్లాహ్ తాలా భూమ్యాకాశముల ద్వారా ప్రదర్శితము చేసెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, నాకు సహకరించుటకు పేరుగాంచిన కవులకు, ఉన్నత కుటుంబీకులకు స్వప్నములు కూడ వచ్చెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని కూడ వారు స్వప్నంలో చూసిరి. అందులో ఆస్థాన పండితుడు, సింధు ప్రాంతములో సుమారు ఒక లక్ష వరకు శిష్యులు గల ఖ్వాజా గులాం ఫరీద్ గారు. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, కొన్ని వేల మంది జనులు వారికి స్వప్నంలో ఇతడు సత్యవంతుడు, ఇతడు దైవం నుండే పంపబడినవాడని చూసినందులకే వారు నా బైఅత్ పరంపరలో చేరిరి. మరి కొందరికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు స్వప్నంలో కనిపించి ప్రపంచము అంతరించిపోవుటకు సిద్ధముగా ఉన్నది. ఇతడు దైవం నుండి చివరి ఉత్తరాధికారి, మసీహ్ మౌవూద్ అని తెలుపడం వలన వారు కూడ నా బైఅత్ పరంపరలో చేరిరి. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, నేను జన్మించుటకు, యుక్త వయస్సుకు చేరుటకు పూర్వమే నా నామమును ప్రస్తావిస్తూ నేనే మసీహ్ మౌవూద్‌నని కూడ ప్రకటించిరి. అందులో నేమతుల్లా వలి, లుధియానా జిల్లా, జమాల్‌పూర్ ప్రాంతానికి చెందిన మియాఁ గులాబ్ షా మొ॥వారు గలరు."

(హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 71-72)

**వ్యతిరేకులు మరియు తిరస్కరించు వారిని గూర్చి**

**వారిట్లు తెల్పిరి:**

" నన్ను అంతమొందించుటకు వారు ఎంచుకోని మార్గమే లేదు, నన్ను బాధ పెట్టుటకు వారు చేయని ప్రయత్నమే లేదు. వారు పెట్టిన శాపనార్థములలో ఇంకా ఏమైన మిగిలినవా?, హత మార్చవలెననే ఫత్వాలు జారిచేయించడంలో ఇంకా ఎవరైనా మిగిలినారా?, నాకు ఇబ్బందులు, దు:ఖములను కలుగజేయుటలో ఏక్కడైనా సున్నితమును ప్రదర్శించారా?, అలాంటప్పుడు మరి ఏ హస్తము నన్ను వీటి అన్నింటి నుండి కాపాడినది?. ఒకవేళ నేను అసత్యుడనే అయినచో దేవుడే స్వయముగా నన్ను అంతరించుటకు ప్రయత్నించును. కాని ప్రజలు ప్రయత్నిస్తున్నా కూడ వారి ప్రయత్నాలను వృధా చేయడు. పవిత్ర ఖురాన్ కూడ అతనికే సాక్ష్యమునివ్వడం, భూమ్యాకాశములు రెండు అతనికి అనుకూలంగా అద్భుతాలు ప్రదర్శించడం, వివేకం అతడే అర్హుడని అంగీకరించడం, అతని మరణం కోసం ఎదురు చూసే వారే, అతని జీవితంలో మరణించడం ఇవే అసత్యవంతుడి లక్షణాలా?. నా వ్యతిరేకతలో ముందున్న నా శత్రువులకు కల్గినట్లుగా, ప్రవక్త కాలం తరువాత ఏనాడు కూడ దైవజనులనబడే వారికి, సత్య ప్రియులనబడే వారికి భిన్నముగా వారి అభిప్రాయాలను వ్యతిరేకించు వ్యక్తికి ఈ విధముగా స్పష్టముగా అపజయము, అవమానము కలగడంను నేను ఎక్కడా చూడలేదు. ఒకవేళ వారు నా గౌరవంపై దాడి చేసినచో చివరికి వారే అగౌరవమునకు గురి అయినారు. ఒకవేళ వారు నా ప్రాణంపై దాడి చేసినా అతని సత్యము, అసత్యమునకు గల ప్రమాణమేమటినగా అతడు మాకన్నుల ముందే మరణించునని ప్రకటించిన వారే నా కన్నుల ముందు మరణించిరి." (తొహఫ గొల్డివియా)

**అహ్మదీయ శత్రువుల వ్యతిరేకత, బాధ పెట్టు విషయాలకు భిన్నముగా దైవ సహాయ సహకారాలు వారి (అ) కి అందినవి. వాటిని గూర్చి వారి(అ) పదాలలో:**

"నా సహాయార్థం దేవుని సంపూర్ణమైన, పవిత్రమైన చిహ్నాలు వర్షం వలె వర్షించాయి. ఒకవేళ పూర్తి అయిన ఆ భవిష్యవాణులన్నింటిని ప్రోగు చేసినచో 60 లక్షల కన్న అధికముగా ఉండును. .......ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ దేవుని సాక్షిగా తెలుపునది ఏమనగా, నా కోసం బహిర్గతమైన ఆ చిహ్నాలన్నియు నా సత్యతను నిరూపించుట కోసమే ప్రదర్శించ బడినాయని తెలుపుచున్నాను. ఒకవేళ వాటికి సాక్ష్యములను సేకరించినచో ప్రపంచములో ఏ చక్రవర్తి వద్ద లేని సైన్యం కన్న అధికముగా నా సాక్ష్యులు ఉండెదరు. "

(ఏజాజ్ అహ్మద్ అనుబంధము నుజూలే మసీహ్)

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: "ఇటువంటి వ్యక్తిని దైవం నాశనం చేయుటకు బదులు, తన శక్తి వంతమైన నిదర్శనాలతో అతనికి సహకరిస్తూ, అతని వాగ్దానాన్ని నిజము చేయుట కోసం ఆకాశంలో సూర్య, చంద్ర గ్రహణాలను భవిష్యవాణులకు అనుగుణముగా గ్రహణంను పట్టించి, ఆ విధముగా భవిష్యవాణి రూపంలో పూర్వపు గ్రంథాలలో అనగా పవిత్ర ఖురాన్, హదీస్‌లలో మరియు వాగ్దానం చేసిన వ్యక్తి రచన అయిన బరాహీనే అహ్మదియ్యాలో కూడ పేర్కొనబడినట్లు పూర్తి చేసి ప్రపంచానికి చూపించి, మరియు సత్యవంతుల వలె శతాబ్దపు సమయానుకూలంగా దాని ప్రారంభములోనే అతనిని అవతరింపజేసి, క్రైస్తవ ధర్మము విజయము పొందు సమయంలో క్రైస్తవ ధర్మపు సిద్ధాంతాలను రద్దుచేయుటకు వచ్చు మసీహ్ మౌవూద్‌గా అతనిని వాగ్దానములతో నిలబెట్టి, అడుగడునా అతనికి సహకరించుచూ, సుమారు 10 లక్షల కన్న ఎక్కువ అతనికి అనుకూలమైన నిదర్శనాలను చూపించి, అతనికి ప్రపంచములో గౌరవమును కల్పించి, అతనిని స్వీకరించు విధముగా భూమండల మంతయు అతని కీర్తి ప్రతీష్టలను వ్యాపింపజేసి, కొన్ని వందల భవిష్యవాణులను అతని హక్కులో పూర్తి చేసి, మసీహ్ మౌవూద్ రాక కోసం ప్రవక్తలు నిర్ధారించిన రోజులలోనే అతనిని జన్మింపజేసి, అతని దుఆలను స్వీకరించి, అతని ప్రసంగాలలో ప్రభావాన్ని కల్పించి, ఈ విధముగా అన్ని రకాలుగా అతనికి సహకరించెను. వాస్తవానికి అతడు అసత్యుడే అయినచో, అనవసరముగా దేవునిపై నిందలు వేసినచో, ఈ విధమైన అనుగ్రహములు, కృపలు నా కన్న ముందుగా అల్లాహ్ తాలా మరే విధముగానైన ఎవరైనా అసత్యవంతుడిపై కురిపించినాడా?." (తజ్‌కిరతు షహాదతైన్)

నేను అల్లాహ్ సాక్షిగా ప్రమాణం చేస్తు తెల్పునది ఏమనగా, నేను దేవుని వైపు నుండే అవతరింప బడినాను. నేను మోసగాడిని కానని, అసత్యవంతుడిని కానని అతనికి నా గూర్చి తెలియును. ఒకవేళ నేను దేవునిపై ప్రమాణం చేసిన కూడ, నా సహకారము కోసం అతడు బహిర్గత పర్చిన నిదర్శనాలను వీక్షించిన పిదప కూడ నన్ను మోసగాడిగా, అసత్యవంతుడిగానే గుర్తించుచున్నచో ఇలాంటి మోసగాడిని, అసత్యంతుడిని చూపించమని నేను దేవుని సాక్షిగా మీకు తెలుపుచున్నాను. అంతేగాకా ప్రతిరోజు అతడు దేవునిపై నిందలు వేసినా కూడ దేవుడు అతనికి సహాయ సహకారములను అందించినట్లుగా కూడ సాక్ష్యమును చూపుము. ఇలాంటి పరిస్థితులలో అతనిని నాశనం చేయాలి. కాని ఇక్కడ అందుకు భిన్నముగా జరుగుచున్నది. మరల నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా, నేను సత్యవంతుడను. నేను అతని వైపు నుండే పంపబడినాను. అయినా కూడ నన్ను మోసగాడని, అసత్యవంతుడని నామకరణం చేయడమైనది. ఇలా నామకరణం చేసి పిలుస్తూ వారు నాపై మోపిన ప్రతి వాజ్యములో వారికి వ్యతిరేకముగా నాకు సహాయమును అందించడం జరిగినది. వాటి నుండి నన్ను కాపాడుతున్నాడు. అంతేగాకా కొన్ని లక్షల జనుల హృదయాలలో నా ప్రేమను నిల్పినాడు. నేను అతనికే నా సత్యతను అంకితము చేస్తున్నాను. ఒకవేళ మీరు సత్యవంతులే అయినచో అల్లాహ్‌పై నిందలు మోపిన వారికి, అల్లాహ్ తాలా సహాయ సహకారములు అందించి, ఇంత కాలం వరకు జీవితంను ప్రసాదించి, అతని ఆకాంక్షలను నెరవేర్చిన అటువంటి ఒక మోసగాడిని చూపుము."

( లెక్చర్ లుధియాన, రూహానీ ఖజాయిన్ సంపుటి 20, )

మరల వారు ఇలా తెల్పిరి:

"తన పుస్తకము ఫైజే రహ్మానిలో నా నాశనం కొరకు శాపపు దుఆ చేసిన మౌల్వీ గులాం దస్తగిరి ఎక్కడున్నాడు?. నన్ను తనకు పోటిగా భావించుకొని అసత్యవంతుడి మరణంను కోరుకున్న అతడు ఎక్కడున్నాడు?. దైవవాణి ద్వారా నా మరణపు సమయమును ప్రకటించి, నాతో ముబాహిలకు సిద్ధపడిన మౌల్వీ చిరాఘ్ దీన్ జమ్మువాలా ఎక్కడున్నాడు?. రాబోవు రమజాన్ మాసము వరకు ఇతడు నాశనమగునని సింహాసనమును అదిష్టించిన నా దేవుడు తన వాణి ద్వారా నాకు సందేషాన్ని అందించినాడని ప్రగాల్భాలు పలుకుచు నా మరణంను గూర్చి ఎంతో జోరుగా ప్రచారం చేసిన, కొన్ని వందల శిష్యులతో ఒక జమాఅత్‌నే ఏర్పాటు చేసుకొని, నా మరణం కోసం అతడు నిర్ధారించిన రమజాన్ మాసములోనే ప్లేగ్

వ్యాధితో మరణించిన ఫకీర్ మిర్జా ఎక్కడున్నాడు?. నాతో ముబాహిలా చేసి, నా మరణ వార్తనే ప్రకటించిన సాదుల్లాహ్ లుధియాన్వి ఎక్కడున్నాడు?. నన్ను ఫిర్అవ్నుగా చిత్రికరిస్తూ, అతని జీవితంలోనే నేను మరణించెదనని, నేను నాశనమగునని, నా గూర్చి ఎన్నో దైవ వాణులను ప్రచురించి, చివరికి నా జీవితంలోనే మరణం పొందిన మౌల్వీ మోహియొద్దీన్ లఖూ వాలా ఎక్కడున్నాడు?. తనను తాను మూసాగా పేర్కొనుచూ, నాకు ఫిర్ఆవ్నుగా నామకరణం చేసి, నా గూర్చి ప్లేగ్ వ్యాధితో అతని జీవితంలోనే మరణించెదనని భవిష్యవాణి చేస్తూ, చివరికి నా జీవితంలోనే తను రచించిన పుస్తకము "మూసా యొక్క కర్ర" పై అపఖ్యాతిని అంటగట్టుకొని ప్లేగ్ వ్యాధితోనే ఎంతో ఈర్ష్యతో మరణించిన బాబూ ఇలాహి బక్ష్ గారు ఎక్కడున్నాడు?. (చష్మా మ ఆరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23)

సహాయకులు లేకుండా లేను నేను, దేవుని సహాయము నాతోనే యున్నది,

విజయమును గూర్చిన శుభవార్తను, తెల్పుచుండెను పదే పదే దైవవాణి.

దేవునికి చెందిన వారిని, రెచ్చగొట్టడం మంచిది కాదు,

హస్తాలను సింహాలపై వేయకు, అవి తారసపడినప్పుడు ఓ మూర్ఖుడా!.

**దేవుని అవతార పురుషుల హక్కులో బహిర్గతమైన సహకార సంకేతాలు, అద్భుతాలు, మహత్యములను గూర్చి వారు (అ) ఇలా తెల్పిరి.**

"వాస్తవానికి అద్భుతాల ఉదాహరణ పౌర్ణమి రాత్రి నాటి వెన్నల వలే ఉండును. అదృష్టము కొద్ది మబ్బులు లేకున్నను, అతడు రేచికటి గలవాడైనచో, రాత్రి వేళలో సరిగా చూడలేకున్నచో అతడు ఆ వెన్నల నుండి ఎలాంటి ప్రయోజనమును పొందలేడు. ప్రళయ కాలం ఏర్పడునట్లుగా ఈ ప్రపంచములో అద్భుతాలు బహిర్గతము కావాలని కోరుకోవడం మాత్రం సరికాదు. ఎందుకనగా అలా ఇంతవరకు ఏ అద్భుతము కూడ బహిర్గతము కాలేదు. ఉ దా॥ రెండు మూడు వందల మంది మృతులు సజీవులుగా మారడం, స్వర్గమును చెందిన ఫలములు వారి వద్ద ఉండడం, నరకంనకు చెందిన నిప్పు రవ్వలను కూడ తన వద్ద ఉండడం, లేదా ఒక పట్టణము నుండి మరో పట్టణము వరకు వలస వెళ్ళడం, అదే విధముగా ఒక ప్రవక్త తన సత్యాన్ని నిరూపించుకోవలసి వచ్చినచో అతని సమాజం ముందుగా వారిని గుర్తించి వీరు మృతులే, కాని ఇప్పుడు సజీవులుగా చేయబడినారు, కావున ఈ ప్రవక్త సత్యవంతుడేనని వాగ్దానం చేసిన వ్యక్తిని గూర్చి ప్రజలు ఉపన్యాసముల ద్వారా, ఉపదేశాల ద్వారా చాటి చెప్పవలెనా?. అలా అయినచో గుర్తుంచుకోండి. ఇలాంటి అద్భుతములు ప్రపంచములో ఎప్పుడు ప్రదర్శితము కాలేదు. ఇక ముందు కూడ ప్రళయ కాలం వరకు ఇలాంటి అద్భుతాలు ఏనాడు ప్రదర్శితము కావు. ఒకవేళ ఎవరైన ఇటు వంటి అద్భుతాలు గతంలో బహిర్గతమైనవని వాదించినచో వారు కేవలం కథలను మాత్రమే వల్లించుచున్నారని, అవి నిరాధారన మైనవని, అతనికి దైవ సాంప్రదాయమును గూర్చి ఎలాంటి అవగాహన లేదని గుర్తించాలి. ఒకవేళ అలాంటి అద్భుతాలు ప్రదర్శితమైనచో ప్రపంచము ప్రపంచములాగే ఉండదు. అన్ని రహస్యములు బహిర్గతమవును. అట్టి స్థితిలో విశ్వసించడం వలన ఒక ఆవగింజకు సమానమైన పుణ్యము కూడ లభించదు."

( బరాహీనే అహ్మదియ్యా, భాగము5, పుట 33)

మరల వారిట్లు తెల్పిరి: "ఓ ప్రజలారా! శ్రద్ధగా ఆలకించండి. భూమ్యాకాశములను సృష్టించిన వాని భవిష్యవాణి ఇది. అతడు నా ద్వారా స్థాపించిన ఈ జమాఅత్‌ను అతడు ప్రపంచ దేశాలన్నింటిలో వ్యాపింపజేయును. అంతేగాకా పోటీ పరంగానైన, ఆధారముగానైన రెండు విధాలుగా ఈ సమాజానికి విజయమును చేకూర్చును. ప్రపంచములో గౌరవించబడే ధర్మముగా కేవలం ఈ ఒక్క ధర్మము మాత్రమే మిగులును. దైవం కూడ ఈ ధర్మమునకు, ఈ పరంపరకు ఎంతో ఉన్నతమైన స్థాయిని, అద్భుత శుభములను అందించును. ఈ సమాజంను అంతమొందించాలని తపన పడే వారి ఉత్సాహమునంతయు నీరు కార్చును. ప్రళయ కాలం వచ్చువరకు ఈ విజయము శాశ్వతముగా ఉండును. ఆ రోజులు తప్పక వచ్చును. కాదు, అవి అతి సమీపంలో నున్నవి." (తజ్‌కిరాతుష్షాహాదతైన్)

(వ ఆఖీరుద్దావాన అనిల్ హంద్ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్)

وآخر دعوانا ان الحمد للہ رب العلمین

## బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదించండి.

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పిరి:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మెరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక హింది, బెంగాళి, తెలుగు, మలయాలం, తమిళం వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన.

ఇట్లు

Tel: +91-1872-224757 Mobile.: +91 94170-20616 e-mail:managerbadrqnd@gmail.com

MANAGER

NAWAB AHMAD

# "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత, సమయానుకూలత, ఆకాశనిదర్శనల వెలుగులో"

**ఉపన్యాసం : మన్సూర్ అహ్మద్ మస్రూర్, బదర్ వార పత్రిక సంపాదకులు, ఖాదియాన్.**

గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రియమైన శ్రోతలారా! అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్ కాతహు. నేటి ఈ శుభప్రదమైన జల్సాలో ఈ భవదీయుడు "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత, సమయాను కూలత, ఆకాశ నిదర్శనల దృష్టా" ఉపన్యసించుటకు మీ ముందు నిలుచున్నాడు.

కాలానుసారం అనే అంశంపై ఈ భవదీయుడు సంక్షిప్తముగా మీ ముందు ఉపన్యసించును.

గౌరవనీయులైన శ్రోతలారా! 14వ శతాబ్దము ఇస్లాం ధర్మము కొరకు ఎంతటి కష్టకాలమనగా ఇంత టి కష్టకాలము గతంలో ఎన్నడు ఏ ధర్మముపై రాలేదు. రెండు రకాలుగా ఇస్లాంకు కష్టాలు ఎదురయ్యాయి. ఒకటి అంతర్గత సమస్య. అనగా ముసల్మానులు ఇస్లాం ధర్మము నుండి పూర్తిగా దూరమవుచుండిరి. రెండవది బహిర్గత సమస్య, అనగా ఇతర ధర్మాల వారు ఇస్లాం ధర్మముపై దాడు చేయుచుండిరి. అంతర్గత సమస్యను చూసినచో ముసల్మానుల సిద్ధాంతాలు, ఆచరణాలు పూర్తి కలుషితమయ్యాయి. నమాజ్, ఉపవాసములు, జకాత్, హజ్‌లతో ఎలాంటి సంబంధం లేనివారుగా ఉన్నారు. అవివేకుల వలే ఖుర్‌ఆన్‌ను వదిలిపెట్టారు. లక్షల మంది ముసల్మానులకు కల్మా కూడ తెలియదు. సిద్ధాంత పరంగా చూసినచో అల్లాహ్ మరియు అతని ప్రవక్తలు, అతని దేవదూతలు, పవిత్ర ఖుర్‌ఆన్‌లను గూర్చి ఎలాంటి సిద్ధాంతాలను ఏర్పర్చుకున్నారనగా వాటి వలన ఇస్లాం రూపమే కనిపించకుండా పోయింది. ఉలమాలు ఇస్లాం వేర్లను బలహీన పర్చుచుండిరి. ప్రజలు జంతువుల వలే వ్యవహరించుచుండిరి. ధనికులు భోగభాగ్యాలలో తూలలాడుచుంటే ప్రజలు మోసాలకు పాల్పడడం ప్రారంభించారు. ముసల్మానుల ప్రత్యేకతగా ఉండే సుగుణాలు వారి నుండి దూరంగా వెళ్ళిపోయాయి. " ప్రజలు ఇస్లాంలోని ఏ పద్ధతిని విడిచిపెట్టారు అనేది ఇక్కడ ప్రశ్నకాదు, ప్రజలలో ఇస్లాంలోని ఏ పద్ధతిని మిగియున్నది అనేది ఇక్కడి ప్రశ్న." (దావతుల్ అమీర్).

ఇక బహిర్గత సమస్యను చూసినచో నలువైపుల నుండి ఇస్లాం ఆరోపణలకు గురి అవుచుండెను. లక్షల ఆరోపణలు ఇస్లాంపై చేయుచుండిరి. కోట్లాది సంఖ్యలో పుస్తకాలను పంపిణి చేయుచుండిరి. ముసల్మానుల దేశాలలో ఒకవైపు అధికారం కోసం పోరాటాలు జరుగుచుండగా, రెండవ వైపు ఇతర దేశాల కుయక్తులకు చిత్తు చిత్తు అవుచుండెను. ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరేకముగా, ప్రభుత్వాలు ప్రజలకు వ్యతిరేకముగా తిరగబడుచూ రక్తాలను ప్రవహింప జేసుకొనుచుండిరి.

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. ఓ సత్యాన్వేషకులారా!. ఈ సమయం ఇస్లాం ధర్మము కొరకు ఆకాశ సహాయ సహకారములందు కొను సమయం కాదా?. ఇప్పటి వరకు ఏ ఏ సమస్యలు ఇస్లాంను చుట్టుముట్టాయో కూడ మీరు తెలుసుకోలేక పోయారా?. ఎంత మంది ఇస్లాంనుండి భ్రష్టత్వం వైపు వెళ్ళుచున్నారో తెలియాదా?. ఎందరు క్రైస్తవులలో చేరిపోయారో?, ఎందరు నాస్తికులుగా మారిపోయారో?, ఎందరు నాశనమైపోయారో?, ఏ స్థాయిలో అన్యారాధన, దురాచారాలు సున్నత్ మరియు ఏకేశ్వర ఆరాధన స్థాయిని అక్రమించాయో తెలియదా?, ఇస్లాంను ఖండిస్తూ ఎన్ని పుస్తకాలు వ్రాసారో, ఎన్ని పుస్తకాలను పంచిపెట్లారో మీకు తెలియదా?, కావున ఇకనైన ఆలోచించి చెప్పండి. ఈ శతాబ్దం ప్రారంభములో బహిర్గత దాడులను ఎదురించుటకు అల్లాహ్ తాలా నుండి ఒక వ్యక్తి రావలసిన కాలం ఇది కాదా?. ఇస్లాంను ఏ ఏ సమస్యలు పీడిస్తున్నాయో ఒక్కసారి తల ఎత్తి చూడండి. నలువైపుల నుండి ఇస్లాం వ్యతిరేకులు ఏ విధముగా బాణాలు సంధిస్తున్నారో చూడండి. కోట్లాది ప్రజలపై ఆ విషం ఎంతటి ప్రభావాన్ని చూపిందో చూడండి. ఈ విజ్ఞాన తుఫాన్‌లు, ఈ తెలివితేటల తూఫాన్‌లు, ఈ తత్వ వేత్తల తూఫాన్‌లు, ఈ ఎత్తుగడుల తుఫాన్‌లు, ఆశలు, అత్యాశలు పెంచే తూఫాన్‌లు. ఈ నాస్తికత్వపు, హేవగింపుల తూఫానులు, ఈ అన్యారాధనలు, దురాచారముల తుఫాన్‌లు అలుముకుంటున్న తుఫానులన్నింటిని ఒక్కసారి కన్నులు ఎత్తి చూడుము. మీకు శక్తి ఉన్నచో గతంలో ఇలాంటి తుఫాన్‌లు అలుముకున్నట్లుగా మీరు ఎక్కడైన నిరూపించగలరా?. (ఆయినా కమాలతే ఇస్లాం. పుట 252).

గౌరవనీయులైన శ్రోతలారా!, ఇలాంటి సమయంలోనే అసత్యవసర సమయంలో ముసల్మానుల మార్గదర్శకుడు, వారిని సన్మార్గంలో నడిపించుటకు ఇమాం మహ్దీ మసీహ్ మౌవూద్ తప్పకుండా అవతరించ వలసిన సమయమిది. ఈ శుభవార్తను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఓ ముసల్మానులారా!, మసీహ్ ఇబ్నే మరియం మీలో అవతరించినప్పుడు మీకు ఎంతటి సంతోషం కలుగును. వారి ద్వారానే ఇస్లాం అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించుననే శుభవార్తను అల్లాహ్ మరియు అతని సందేశహరుడు తన సమాజానికి అందించిరి. ఇస్లాం మహాత్ములందరు 14వ శతాబ్దపు ప్రారంభములో మసీహ్ మౌవూద్ అవతరించునని ఏకాభిప్రాయమును కల్గియుండిరి. అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు, ఈ సమాజపు మహాత్ముల సత్యస్వప్నములను అనుసరించి 14వ శతాబ్దపు ప్రారంభములో , సమయానుసారం, అల్లాహ్‌తాలా ముహమ్మదియ్య సమాజంపై అమితమైన దయాకరుణలను కురిపిస్తూ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారిని ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ రూపంలో అవతరింపజేసెను. వారు (అ) ఇట్లనిరి.

" ఇస్లామీ సిద్ధాంతాలు భేదాభిప్రాయాలు కల్గియున్న కాలంలో నేను అవతరించాను. ఏ సిద్ధాంతము కూడ భేదాభిప్రాయము లేకుండా మిగలలేదు. ...... నా సత్యానికి మరోక ఆధారమును ప్రవేశపెట్టవలసిన అవసరం నాకు రాకుండెను. ఎందుకనగా

సమయానుకూలతే గొప్ప నిదర్శనము. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 495) నేను భూమండలంపై ఉన్న వారందరి కొరకు పంపబడ్డాను. వారు ఆసియాలో ఉన్నవారైనను, అమెరికాలో ఉన్నవారైనను, యూరప్‌లో ఉన్నవారైనను. (తర్యాకుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 515, ) నేను ఈ కాలపు ప్రజలను నావైపు ఆహ్వానించడమే కాకుండా, ఈ కాలమే నన్ను ఆహ్వానించింది. (పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి, 23, పుట 486). ఒకవేళ నీవు విశ్వాసుడవైనచో కృతజ్ఞతలు తెలుపుము. కృతజ్ఞతలతో కూడిన సాష్టాంగములను సల్పుము. ఏ కాలం కొరకు ఎదురు చూస్తూ మీ పూజ్యులైన పెద్దవారు కాలం చెల్లి వెళ్ళిపోయారో, అనేక ఆత్మలు కేవలం ఆశతోనే వెళ్ళిపోయాయి. ఆ కాలాన్ని మీరు పొందారు. ఇప్పుడు మీరు ఆ కాలానికి విలువనిచ్చినను, ఇవ్వకున్నను, దాని నుండి ప్రయోజనమును పొందినను, పొందకున్నను ఆకాలం మీ చేతులో నున్నది. నేను ఈ విషయాన్ని పదే పదే మీకు గుర్తుచేయుదును. దీనిని గుర్తుచేయుటను నేను ఆపలేను. సమయానుకూలంగా మానవ సంస్కరణ కొరకు పంపబడిన వాడిని నేనే. ఫలితముగా ధార్మిక ప్రేమను నూతనోత్తేజంతో మీ మనస్సులో నింపుటకు వచ్చాను. (ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి3, పుట 8)

గౌరవనీయులైన శ్రోతలారా!. ఇప్పుడు నేను నా ఉపన్యాసపు రెండవ అంశం వైపు వచ్చెదను. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత ఆకాశ నిదర్శనాల వెలుగులో. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వయస్సు 40 సంవత్సరాలకు చేరినప్పుడు అల్లాహ్ తాలా వారికి అలైసల్లాహు బికాఫిన్ అబ్దుహు అని దైవవాణిని అందించెను. ఆకాశ సహాయ సహకారాల నిదర్శనంనకు మొదటి దైవవాణి ఇది. ఆ తరువాత వరుసగా ఆకాశ సహాయ సహకారాలకు చెందిన అనేక దైవవాణులు అందినాయి. విజయం, విజయోత్సహపు వాగ్దానాలు అందించబడ్డాయి. ఆ తరువాత అల్లాహ్ తాలా కూడ తన వాగ్దానాల ప్రకారం వారి పూర్తి జీవితమంతయు ఆకాశ సహాయ సహకారములతో సహకరించెను.

ఇప్పుడు నేను ఆకాశ సహాయ సహకారములలో ఒక సహకరమును గూర్చి మీ ముందు ప్రస్తావించెదను. అది సూర్య చంద్ర గ్రహణాలతో కూడిన సంకేతం. సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా భవిష్యవాణి చేసిరి. మన మహ్దీ, సత్యమైన మహ్దీ ప్రకటణ చేసినప్పుడు అతని సత్య నిరూపణ కొరకు అల్లాహ్ తాలా వారి కొరకు సూర్య చంద్ర గ్రహణాల సంకేతమును బహిర్గత పర్చును. అల్లాహ్ తాలా భూమ్యాకాశములను సృష్టించినప్పటి నుండి ఏనాడు కూడ ఏ ప్రకటణ దారుడి కొరకు ఇలాంటి సంకేతమును ప్రదర్శించలేదు. చంద్రునికి దాని నిర్ణయిత తేదిలలో మొదటి తేదినాడు గ్రహణం పట్టును. అదే విధముగా సూర్యునికి దాని నిర్ణయిత తేదిలలో మధ్య తేదినాడు గ్రహణం పట్టును.

గౌరవనీయులైన శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1889లో బైఅత్ పరంపరను ప్రారంభించెను. తద్వారా జమాఅత్‌కు శ్రీకారం చుట్టిరి. ఆ తరువాత ఖచ్చితముగా 5 సంవత్సరాల తరువాత అనగా 1894లో అల్లాహ్ తాలా వారి సత్య నిదర్శన కొరకు సూర్యచంద్రుల గ్రహణ సంకేతములను బహిర్గతం చేసెను. 1894వ సంవత్సరములో ఈ గ్రహణం ఆసియా, యూరప్ మరియు ఆఫ్రికా దేశాలలో కనిపించెను. తరువాత సంవత్సరము అనగా 1895వ సంవత్సరములో అమెరికాలో బహిర్గతమైనది.

శ్రోతలారా! ఆ కాలంలో ప్రజలు ముసల్మానులు నాశనమైపోయారని భావించేవారు. 14వ శతాబ్దము ప్రారంభమైనది. ఇమాం మహ్దీ అవతరించ బోవుచున్నారు. ప్రతి ఇంట్లో ఇమాం మహ్దీ అవతరణను గూర్చి చర్చ కొనసాగుచుండెను. ఈ సంకేతము బహిర్గతము కాగానే వందల మంది సత్యస్వభావికులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరినారు. ఒకవైపు అహ్మదీయులలో, ఖాదియానీలలో ఆనందోత్సవాలు వెల్లువిరుచుచుండెను. మరోవైపు వ్యతిరేకులు ఆందోళన, ఆవేదన చెందుచుండెను. ఉలమాలు ఎంతో కఠినముగా అవమానమునకు గురి అయ్యామని భావించుకొను చుండిరి. మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్‌ను అని ప్రకటించుకొని మైదానంలో నిలబడి యున్నారు. అతని కొరకు సూర్య చంద్ర గ్రహణాలు సంకేతాలు చూపినవి. ఒక వ్యక్తి ఒక మౌల్వీని సూర్య చంద్రుల గ్రహణాల వాస్తవిక హదీస్‌ను గూర్చి అడిగి తెలుసుకొనగా, మౌల్వీ సాహెబ్ ఇలా సమాధానమిచ్చెను. హదీస్ సరైనదే, కాని మిర్జా గులాం అహ్మద్ మాటలకు పడిపోకుము. ఇక ప్రజలు మిర్జా గారిని విశ్వసించడం ప్రారంభించెదరని వ్యతిరేక ఉలమాలందరు ఆందోళన చెందుచుండిరి.

శ్రోతలారా! వ్యతిరేక ఉలమాల వద్ద ఆ హదీస్‌ను అనుమానపు హదీస్‌గా, బలహీన హదీస్‌గా ప్రచారం చేయడం కన్న మరే మార్గము లేకుండెను. ఆపై ఆ హదీస్‌పై ఆరోపణలు సంధించవలెనని భావించుకొనిరి. అందుకే ఈ హదీస్ ఉల్లేఖులు బలహీనులని ఆరోపణ చేయగా, అందుకు సమాధానమిస్తూ హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

ఒకవేళ ఎవరైన గొప్ప హదీస్ పండితుని హదీస్ పుస్తకములో ఈ హదీస్ బలహీనమైనదని నిరూపించినచో వెంటనే నేను వంద రూపాయలను బహుమానంగా మీకు సమర్పించుకుంటాను. మీరు కోరిన చోట ముందుగానే ఈ రూపాయలను న్యాసముగా పెట్టెదను. అలా కానిచో దేవునికి భయపడుము. అంతేగాని మీరు నా మీది కోపంతో దైవానుగ్రహంతో ఉలమాలు పొందుపర్చిన హదీస్‌లను బలహీనమైనవని ప్రచారం చేయకండి. (తోహఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 133-134)

వారు చేసిన రెండవ ఆరోపణ ఏమిటనగా, చంద్రునికి రమజాన్ మాసంలో మొదటి రాత్రి గ్రహణం పట్టలేదు, 13వ రోజు గ్రహణం పట్టినది. అదే విధముగా సూర్యునికి రమజాన్ మాసంలోని 15వ రోజున గ్రహణం పట్టలేదు. 28వ తేదిన గ్రహణం పట్టింది. అందుకు సమాధానమిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. " ప్రపంచం ప్రారంభమైన నాటి నుండి చంద్ర గ్రహణానికి దేవుని చట్టంలో మూడు రాత్రులు మాత్రమే

నిర్ణయించబడినవి. అనగా 13, 14, 15వ రాత్రులు. అదే విధముగా సూర్య గ్రహణానికి మూడు రోజులు అనగా చంద్ర మాసపు 27,28,29వ నాటి పగటి రోజులు మాత్రమే నిర్ణయించ బడ్డాయి. (హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 203) కావున చంద్రునికి గ్రహణం పట్టుటకు మొదటి రాత్రి 13వ రాత్రి అవుతుంది, అదే విధముగా సూర్యునికి గ్రహణం పట్టుటకు మధ్య రోజు అనగా చంద్రమాసం ప్రకారం 28వ రోజు అవుతుంది. (తోహఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 139).

శ్రోతలారా! ఏ విధముగానైతే అబుల్ హఖమ్ అబుల్ జహల్‌గా మారిపోయెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించు ఉలమాలను అల్లాహ్‌తాలా మూర్ఖులుగా మార్చెను. మొదటగా వారు సృష్టిధర్మానికి వ్యతిరేకముగా మొదటి తేది నాటి రాత్రి చంద్రునికి గ్రహణం పట్టాలని కోరెను. రెండవది వారు హదీస్‌లో పేర్కొన్న ఖమర్ అనే పదంపై శ్రద్ధనే చూపలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. హదీస్‌లో హిలాల్ అనే పదం కాకుండా ఖమర్ అనే పదం ఉన్న విషయాన్ని గుర్తించండి. మొదటి మూడు రాత్రులలో కనిపించే చంద్రున్ని నెలవంక(హిలాల్) అంటారు, ఆ తరువాత రోజులలో కనిపించే చంద్రున్ని ఖమర్ (చంద్రుడు) అంటారు. మరల వారు (అ) ఇట్లనిరి.

"ఈ విషయంలో నేటి వరకు అరబ్ వాసులందరు ఏకాభిప్రాయమును కల్గియున్నారు. ఏ దేశవాసులైన ఈ విషయంలో ఎలాంటి భిన్నాభిప్రాయమును కల్గి లేకుండిరి. ఎవరు వ్యతిరేకించలేకుండిరి..... ఒకవేళ మీకు ఏవైన అనుమానం ఉన్నచో ఖామూస్ గ్రంథమును, తాజుల్ ఉరూస్ గ్రంథమును, అరబీల ప్రముఖ గ్రంథమైన సిహాలో, అదే విధముగా ఇతర నిఘంటవులకు చెందిన పుస్తకాలను, శాస్త్రీయ గ్రంథాలను, పద్య, గద్య భాగాలను కూడ చూడండి.... ఒకవేళ ఇందుకు భిన్నముగా మీరు ఆ హదీస్‌ను నిరూపించినచో మేము వెయ్యి రూపాయల బహుమానంను మీకు ఇచ్చెదము. మీరు ప్రవక్తల నాయకుని వాక్కులను, బాషప్రావీణ్యతకే మూలుడైన ఆ మహాత్ముని వాక్యములకు తప్పుడు భావాలను అన్వేషించకుము. ఓ నిస్సహాయులారా! దేవునికి భయపడుము. అ పరిపూర్ణవంతుని కీర్తి ప్రతిష్టలకు భంగం కల్గించకుము. అరబ్ మరియు అరబేతరుల కన్న చాలా అరుదైన ప్రాసను కల్గియున్నది, తూర్పు పడమరలలో ఆమోదయోగ్యమైనది.... మీకు ఏమైంది?. అల్లాహ్ మరియు అతని ప్రవక్త గౌరవం పట్ల శ్రద్ధ చూపడం లేదు. (నూరుల్ హఖ్, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 197)

ప్రపంచము సృష్టించబడినప్పటి నుండి, ఏ ప్రవక్తృత్వ ప్రకటణ దారుడి కొరకు ఇలాంటి సంకేతము బహిర్గతము కాలేదు. ఒకవేళ ఎవరైన ఇలాంటి ఆధారమును చూపినచో వారికి వెయ్యి రూపాయల బహుమానంను అందించెదనని వారు(అ) ప్రకటించిరి. సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" మీరు అందుకు ప్రీతికను ఇతర కాలంలో ఎప్పుడైన సంభవించినట్లు నిరూపించగలరా?, నేను దేవుని నుండి పంపబడినవాడనని ఎవరైన ప్రకటిన చేసినచో అతని కాలంలో రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు ఈ కాలంలో పట్టినట్లు గ్రహణాలు పట్టాయని మీరు ఏ పుస్తకములోనైన చదివినారా?. ఒకవేళ ఎప్పుడైన సంభవించినచో ఆధారాలతో నిరూపించుము. నేను మీకు వెయ్యిరూపాయల నగదు బహుమానంను ఇచ్చెదెను. నిరూపించుము, బహుమానంను పొందుము.... ఒకవేళ మీరు నిరూపించక పోయినచో, నిరూపించలేక పోవుచున్నచో దుష్టుల కొరకు సిద్ధము చేయబడిన నరకాగ్ని నుండి భయపడుము." (నూరుల్ హఖ్, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 211).

శ్రోతలారా! నేను ఇప్పుడు మీ ముందు భవిష్యవాణి రూపంలో ఉన్నటువంటి మరొక వైభవోపేతమైన సహకార నిదర్శనమును ప్రస్తావించెదను. అల్లాహ్ తాలా సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సంకేతములు, మహిమలతో కూడిన భవిష్యవాణులను అనుగ్రహించెను. వారి (అ) సత్యతకు అవి ఒక గొప్ప ఆధారములు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. ప్రవక్తృత్వ సంకేతములలో అతి గొప్ప సంకేతముగా భవిష్యవాణులను పేర్కొనడం జరిగింది...... భవిష్యవాణులకు సమానమైన సంకేతాలు మరొకటి ఉండవు. అందుకే అల్లాహ్ తాలా అవతారులు ఆ భవిష్యవాణుల ద్వారనే గుర్తింపబడాలని ఆశిస్తుంటారు." (లెఖ్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 256)

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వేలాది భవిష్యవాణులను అనుగ్రహించెను. వారు (అ) తమ పుస్తకము తర్యాకుల్ ఖులూబ్‌లో 75, నూజూలుల్ మసీహ్‌లో 150, హఖీఖతుల్ మసీహ్‌లో 208 భవిష్యవాణులను సంకేతాలుగా, మహత్యములుగా, ఆకాశ సహకారములుగా ఉదాహరణ కొరకు పేర్కొనడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" ఒకవేళ మీరు నా పుస్తకం " నుజూలే మసీహ్"ను చదివినచో మీకు తెలియునదేమనగా, దేవుడు సంకేతాలను చూపించడంలో ఎలాంటి తారతమ్యాలను చూపలేదు..... ఏ విధముగానైతే ఈ భూమండలపు ఒక పెద్ద భాగం సముద్రములతో నిండి యున్నదో అదే విధముగా ఈ జమాఅత్ కూడ దేవుని సంకేతాలతో నిండి యున్నది. ఏదో ఒక సంకేతము వెలువడని ఒక్కరోజు కూడ లేదంటే అతిశయోక్తి కాదు." (తజల్లియాతే ఇలాహి, రూహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 411)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి. "ఒక విశ్వాసికి ఒక ఆధారము చాలునని నేను భావిస్తున్నాను. దాని వలనే అతని హృదయం కంపించిపోవును. కాని ఇక్కడ ఒకటి కాదు ఏకంగా కొన్ని వందల సంకేతములు గలవు. నేను లెక్కపెట్టలేనన్ని సంకేతములు గలవని నేను వాగ్దానం చేయుదును." (లెఖ్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 257)

శ్రోతలారా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంకేతాలపై సంకేతాలను చూపించిరి. కాని వ్యతిరేకులు తిరస్కరిస్తూ పోయారు. ముబాహిస పేరుతో మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసరి ఎంతో నిస్సిగ్గుగా మిర్జా గారి భవిష్యవాణులన్ని అసత్యముగా నిరూపించబడ్డాయని అబద్ధమును పలికాడు. ఇవియే గాకా చాలా అబద్దాలు పలుకెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్

అలైహిస్సలాం తమ రచన ఏజాజే అహ్మద్‌లో మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరి మోసపూరిత మాటలకు సమాధానమిస్తూ ఈ విధముగా వ్రాసారు. " ఒకవేళ అతడు తన ప్రకటనలో సత్యవంతుడే అయినచో ఒకసారి ఖాదియాన్‌కు వచ్చి ఒక్క భవిష్యవాణినైన అబద్దమని నిరూపించవలెను. ఇలాంటి ప్రతి భవిష్యవాణికి వంద రూపాయల చొప్పున బహుమానంను మరియు ప్రయాణ చార్జిలను కూడ వారికి ఇవ్వబడును. "(ఏజాజే అహ్మద్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 118) ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా నుజూలే మసీహ్ పుస్తకములో 150 భవిష్యవాణులను నేను పేర్కొన్నాను. అవి అసత్యమని నిరూపించబడినచో 15000 రూపాయలను మౌల్వీ సనా ఉల్లాహ్ అమృత్‌సరికి అందించబడును. ఇంటింటికి తిరిగి యాచించి జీవించవలసిన అవసరం ఇక వారికి ఉండదు. ఇవియే గాకా మేము మరికొన్ని భవిష్యవాణులను కూడ వారి ముందు ప్రవేశపెట్టేదము. మేము ప్రకటించిన విధముగా ప్రతి భవిష్యవాణికి 100 రూపాయలను బహుమానంగా అందించెదము. ప్రస్తుతం ఒక లక్షకు పైగా నా జమాఅత్ సభ్యులు గలరు. ఒకవేళ నేను మౌల్వీ సాహెబ్ కొరకు ఒక్కొక్క రూపాయిని నా సభ్యుల నుండి సేకరించినచో అవి కూడ ఒక లక్షరూపాయలు అవును. ఆ లక్షరూపాయలు కూడ వారికే ఇవ్వబడును. రెండు అణాల కొరకు అతడు ఇంటింటికి తిరిగి యాచించడం దేవుని శాపం కదా!. అతని అనుచరుల సమాధి వస్త్రాల వ్యాపారంతో, వారు చేసే ఉపన్యాసాలకు వచ్చే డబ్బుతో ఇతను జీవిస్తున్నాడు. అలాంటి స్థితిలో ఒక లక్ష రూపాయలు అతనికి లభించడం స్వర్గమయమైన జీవితం పొందడమే కదా!. కాని ఒకవేళ నా ఈ ప్రకటన పట్ల శ్రద్ద చూపకుండా , నిబంధనలను అనుసరించి ఈ భవిష్యవాణులను పరీక్షించుటకు ఖాదియాన్ రాకుండా ఉన్నచో అతడు ముబాహిస సమయంలో నిస్సిగ్గుగా అబద్దమాడుచూ దూషణలు చేసినందుకు అతనిపై శాపగ్రస్తుడగును. "

(ఏజాజ్ అహ్మద్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 132)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి. నా ఏ భవిష్యవాణిని చూసినను అది పూర్తికాకుండా లేదు. ... ఒకవేళ ఎవరైన అన్వేషిస్తూ మరణించినను నా నోటి నుండి వెలువడిన ఏ భవిష్యవాణి కూడ పూర్తిగాకుండా ఉన్నట్లు అతడు నిరూపించలేడు.... నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. కొన్ని వేల భవిష్యవాణులు ఎంతో స్పష్టముగా పూర్తిగావించిన బడిన ఆధారములు గలవు. వాటికి కొన్ని లక్షల మంది సాక్షులు కూడ గలరు. వీటికి సాటిగా గత ప్రవక్తల కాలంలో చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో గాకుండా మరెవరి కాలంలో సాటి దొరకదు. (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 6).

మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా నాతో సంభాషించినట్లుగా, సంబోధించినట్లుగా మరియు గోప్యమైన విషయాలను నాపై బహిర్గమొనర్చినట్లుగా గత 13 వందల సంవత్సరాలుగా ఎవరితో సంభాషించలేదు, సంబోధించలేదు. ఎవరిపై కూడ బహిర్గతపర్చలేదు. నేటి వరకు ఈ అనుగ్రహాన్ని నేనే పొందాను. ఒకవేళ నా ఈ ప్రకటనను ఎవరైన తిరస్కరిస్తున్నచో దానిని నిరూపించవలసిన బాధ్యత వారిపైనే గలదు. (హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 406).

మరల వారిట్లనిరి. ఒకవేళ నాకు వ్యతిరేకముగా ప్రపంచములో ఉన్న జాతులన్ని ఏకమైనను, అల్లాహ్ తాలా ఎవరిపై గోప్యతను బహిర్గతపర్చునో అని పరీక్షించి చూసినను....... ఎవరి కొరకు గొప్ప గొప్ప సంకేతాలను చూపునో అని పోటిపడినచో నిశ్చయముగా నేను గెలుపొందుదనని దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. (హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 181)

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి. "నేను దేవునితో పూర్తి జ్ఞానాన్ని పొంది మీకు తెల్పుచున్నాను. ఒకవేళ ఈ మౌల్వీలందరు, వారి ఆస్థాన విధ్వాంసులందరు, వారి దైవవాణులను పొందు వారందరు ఏకమై దైవవాణిల విషయంలో నాతో పోటి పడినను అల్లాహ్ తాలా వారందరిపై నాకే విజయమును ప్రసాదించును. ఎందుకనగా నేను దేవునిచో పంపబడ్డాను. " ( అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి11, పుట 341).

శ్రోతలారా! నేను మీ ముందు మరొక అరుదైన ఆకాశ సహకరమునకు చెందిన సంకేతమును మీ ముందు ప్రస్తావించెదను. అదే మనగా వారికి అల్లాహ్ తాలా నుండి పవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానము ప్రసాదించబడడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

నేటి నుండి సుమారు 20 సంవత్సరాలకు పూర్వం బరాహీనే అహ్మదియ్యాలో ఈ దైవవాణి పొందువర్చడం జరిగింది. అర్రహుమాన్ అల్లమల్ ఖుర్‌ఆన్. ఈ దైవవాణి ప్రకారముగా అల్లాహ్ తాలా నాకుపవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానాన్ని ప్రసాదించెను.... సముద్రంలో వలే నాలో వాస్తవాలను, సత్యాలను నింపినాడు. ఈ కాలంలో దేవుని పట్ల అవగాహన, దైవుని పట్ల అభిమానం విషయంలో నీకు సమానులుగా మరెవరు లేరని అల్లాహ్ తాలా పదే పదే దైవవాణుల ద్వారా నాకు తెలుపడం జరిగింది. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 502).

మరల వారిట్లు తెల్పిరి. మరొక భవిష్యవాణి, దైవ సంకేత రూపంలో..... అది అర్రహుమాన్ అల్లమల్ ఖుర్‌ఆన్. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ పరిజ్ఞానంను అందించెదనని వాగ్దానం చేసెను. కావున ఆ వాగ్దానమును ఎంత గొప్పగా నెరవేర్చినాడనగా, ఎవరు కూడ ఖుర్‌ఆన్ పరిజ్ఞానంలో నాతో పోటికి నిలబడలేరు. ఈ దేశంలో ఉన్న మౌల్వీలందరిలో ఏ ఒక్కఒక్క మౌల్వి అయినా నాతో ఖుర్‌ఆన్ పరిజ్ఞానంలో పోటిపడినచో, నేను ఒక అధ్యాయము విశ్లేషించెదను, అతడు కూడ ఒక అధ్యాయమును విశ్లేషించవలెను. అప్పుడు అతడు అతి ఘోరంగా ఓడిపోవునని, నాతో పోటిపడలేక పోవుననే వాస్తవాన్ని నేను మీకు చెబుతున్నాను. ఈ కారణం చేతనే పదే పదే ఆహ్వానించినను ఏ ఒక్క మౌల్వీ కూడ ఇటు వైపు శ్రద్ద చూపడం లేదు. కావున న్యాయబద్దత, విశ్వాసం కల్గిన వారికి ఇదొక గొప్ప సంకేతము. (అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 291).

శ్రోతలారా! మౌల్వీ ముహమ్మద్ హుస్సెన్ బటాల్వీ ఎంతో దౌర్జన్యం చేస్తూ, అన్యాయ మార్గమును అవలంభిస్తూ హజ్రత్

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్ఆన్ పరిజ్ఞానంలో, అరబి బాషలో అజ్ఞానుడని ప్రజలలో ప్రచారం చేయడం ప్రారంభించెను. ప్రజలను మోసకారితనం నుండి కాపాడుటకు, ముహమ్మద్ హుస్సైన్ బటాల్వి అబద్ధమును బహిర్గతం చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని ఖుర్ఆన్ విశ్లేషణ పోటీకి ఆహ్వానించిరి. కాని ముహమ్మద్ హుస్సైన్ బటాల్వి అనేక కారణాలను చూపుతూ పనికిమాలిన నిబంధనలను సూచిస్తూ తప్పించుకొనెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రెండవసారి కూడ వారిని పోటీకి ఆహ్వానించిరి. తద్వారా సత్యం బయటపడునని భావించిరి. అందుకోసం హుజూర్ (అ) కరామతే సాధిఖీన్ అనే పుస్తకమును కొన్ని రోజులలోనే రచించి ప్రచురించిరి. అందులో హుజూర్ (అ) ఫాతిహా అధ్యాయపు విశ్లేషణను లిఖించిరి. అదే విధముగా 661 వరసలు గల నాలుగు గద్య భాగాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కీర్తిస్తూ రచించిరి. ఇందుకు సాటిగా విశ్లేషణలు, పద్యములు వ్రాయవలెనని ముహమ్మద్ హుస్సైన్ బటాల్వికి ప్రత్యేకించి, ఇతర మౌల్వీలందరికి సాధారణంగా ఒక నెల రోజుల గడువును ప్రకటించిరి. వారు (అ) ఇట్లు తెల్పిరి.

మూడవ వ్యక్తి తీర్మాణం ద్వారా వీరి విశ్లేషణలు, పద్యాలు... నా పద్యాలు, నా విశ్లేషణల కన్న గొప్పగా ఉన్నవని వెల్లడి అయినాచో నేను వారిలోఎవరైతే ముందుగా వారి పద్యాలను, విశ్లేషణలను ఒక నంచిక రూపంలో ప్రచురించెదరో వారిని నేను వెయ్యిరూపాయల నగదు బహుమానంను ఇచ్చెదను. (కరామాతే సాదిఖీన్, రూహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 49).

మరల వారిట్లనిరి. " తలపై గర్వపు వస్త్రములు పడివున్న మౌల్వీలందరిని, పదే పదే నేను నా విశ్వాసాన్ని ప్రకటించినను నన్ను అవిశ్వాసునిగా, మార్గభ్రష్టుడిగా భావించువారందరిని. తమను తాము సర్వస్వముగా భావించు వారందరిని, ఈ పోటీకి అహ్వానిస్తున్నాను. వారు దిల్లీలో ఉన్నను,.. లఖూఖేల్ ఉన్నను,.. లాహోర్‌లో ఉన్నను, ... మరేదైన నగరంలో ఉన్నను... పోటీలో పాల్గొనండి, వెయ్యి రూపాయలను తీసుకవెళ్ళండి. లేనిచో మీకిది సిగ్గుచేటు. (కరామాతే సాదిఖీన్, రూహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 63).

శ్రోతలారా!. ఆ తరువాత హుజూర్ (అ) లాహోర్ ఒక సమావేశం ఏర్పాటు చేసి అందులో పవిత్ర ఖుర్ఆన్ మజీద్ యొక్క ఏవేని 40 సూక్తులకు అరబి భాషలో విశ్లేషణ చేయాలని పీర్ మెహర్ అలీ గోల్డివి గారికి ప్రత్యేకముగా, ఇతర మౌల్వీలందరిని సాధారణముగా పోటీకి ఆహ్వానించిరి. పీర్ మెహర్ అలి గొల్డివి అనేక కారణాలు చూపుతూ పోటీలో పాల్గొనకుండా పారిపోయాడు. పైగా అతడు పోటీకి సిద్ధముగా ఉన్నాని, పోటీలో పాల్గొంటానని ప్రజలను మభ్యపెట్ట సాగెను.

శ్రోతలారా! పదే పదే తన సత్యాన్ని నిరూపించడం ప్రవక్త బాధ్యత. ఫలితముగా సత్యస్వభావులు, మార్గదర్శనం పొందు భాగ్యం గలవారు మార్గదర్శనం పొందుతారు. ఈ క్రమంలోనే రెండవసారి తన సత్యతను నిరూపించడం కొరకు హుజూర్ (అ) ఫాతిహా అధ్యాయపు విశ్లేషణ కొరకు మరల పోటీకి ఆహ్వానించిరి. అందుకు వారు 70 రోజుల వ్యవధిని నిర్ణయించిరి. ఆపై ఈ వ్యవధిలో మీరు మీ గృహాలలో కూర్చొని విశ్లేషణలు చేసి ప్రచురించండి, నేను కూడ నా గృహములో కూర్చొని విశ్లేషణలు వ్రాసి ప్రచురించెదనని తెలిపిరి. ఈ విషయమును వారిట్లు తెల్పిరి.

"ఈ విశ్లేషణ పోటీలో వారు ప్రపంచములో ఉన్న మౌల్వీలందరితో సహాయంను పొందుటకు పూర్తి అనుమతి గలదు. అరబ్ నుండి భాష ప్రావీణ్యం గలవారిని పిలుచుకోండి, లాహోర్ మరియు అరబ్ ప్రాంతాలలో గల అరబి ప్రొఫెసర్‌లను తమకు సహకరించుటకు ఆహ్వానించుకోండి. ఈ విశ్లేషణ కొరకు డిసెంబర్ 15, 1900 నుండి 70 రోజుల వరకు వ్యవధిని నిర్ణయించ డమైనది.... నాకు పోటీగా విశ్లేషణలు చేసిన తరువాత అరబ్ దేశాలకు చెందిన సాహిత్య, సాంస్కృత వ్యవహారంలో అనుభవజ్ఞులైన ముగ్గురు భాషాప్రజ్ఞులను నిర్ణయించి వారిచే అవి విజ్ఞాన వంతమైనవని ప్రకటింపజేసినచో నేను 500 రూపాయలను నగదు బహుమానంగా సమర్పించుదును. నా పుస్తకాలన్నింటిని కాల్చి బుడిద చేసెదను. వారి హస్తాలపై నేను బైఅత్ చేసేదను. (అర్బయీన్ భాగం 4, రుహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 499).


శ్రోతలారా! వ్యవధిలోపల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏజాజుల్ మసీహ్ నామముతో ఒక పుస్తకమును ఎంతో వివరణాత్మకముగా, విశ్లేషణాత్మకముగా ఫాతిహా అధ్యాయమును రచించి, ప్రచురించిరి. కాని పీర్ మెహర్ అలీ షాకు ఎలాంటి రచనను ప్రచురించే భాగ్యము లభించలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" మొత్తానికి వారి పేరు మెహర్ అలీ కాదు. మొహర్ (దృవీకరించువాడు) అలీ అని నిరూపించబడింది. ఎందుకనగా అతడు వినమ్రతతో, చలనం లేకుండా ఉండడం వలన ఏజాజుల్ మసీహ్ పుస్తకమును దృవీకరించిన వారైనారు." (నూజులూ మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 432).

మరల వారిట్లనిరి. " ఏ దైవం చేతిలో నా ప్రాణాలు గలవో ఆ దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానమును, బోధనలను అర్థం చేసుకోవడంలో అందిరిపై నాకు ఆధిక్యతను ప్రసాదించాడు. ఒకవేళ నాకు వ్యతిరేకముగా నా

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా ,
జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)



వ్యతిరేకులలో నుండి ఏ ఒక్క మౌల్వీ వచ్చినచో, నేను ముందుగా తెల్పినట్లు ఇట్టి పోటీకై నేను వారిని పదే పదే ఆహ్వానించాను. అల్లాహ్ తాలా అతనిని ఓడించును, అవమానపర్చును. కావున నాకు అనుగ్రహించిన ఖుర్‌ఆన్ పరిజ్ఞానం వైభవోపేతుడైన అల్లాహ్ సంకేతములలో ఒక సంకేతము. (సిరాజే మునీర్ , రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 41).

శ్రోతలారా! మున్షీ ఇలాహి భక్ష్ అకౌంటెంట్ లాహెూర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులలో ఒకరు. వినయ, విధేయతలలో ఉన్నత స్థాయిని కల్గినవారు. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1889లో బైఅత్ ద్వారా జమాఅత్‌ను ప్రారంభించినప్పుడు తమ అనుచరులను బైఅత్ కార్యక్రమములో పాల్గొనమని సూచించిరి. అనుకోకుండా ఇలాహి భక్ష్ వ్యతిరేకించెను. అతడు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అగౌరవ పరుస్తూ, తన స్వప్నాలను, దైవవాణులను వినిపించెను. మరల అతడు హుజూర్(అ)తో ఒక స్వప్నంలో నేను మీ బైఅత్ చెందుకు చేయాలని ప్రశ్నించి, మీరే నా బైఅత్ చేయండని మీకు సూచించానని తెలుపెను. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన పురాతన మిత్రున్ని వినాశనం నుండి రక్షించుటకు జరూరతుల్ ఇమాం అనే అద్భుత రచనకు శ్రీకారం చుట్టిరి. వారిట్లనిరి.

ప్రియ మిత్రుడా! మేము విజ్ఞానం, వివేకము, ఆకాశ శుభముల ఆకలి, దప్పికలను కల్గియుంటిమి. ఒక సముద్రమును సేవించినను మా దప్పిక తీరదు. కావున ఒకరు మమ్ములను తమ ఆధీనంలో పెట్టుకోదలచినచో అందుకు సులవైన మార్గమేమనగా వారు బైఅత్ భావమును, దాని తత్వంను, జ్ఞప్తి యందుంచుకొని మాతో బైఅత్ (క్రయ విక్రయములు) కార్యక్రమం జరుపవచ్చును. ఒకవేళ మా వద్ద లేనటువంటి ఆకాశ శుభములు, విజ్ఞానము, వివేకములు అతని వద్ద ఉన్నచో, లేదా మాపై తెరువబడని పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను వారిపై తెరవబడినచో ఆ పుణ్యాత్ములు మమ్ము తమ సేవకులుగా భావించి, విధేయతతో కూడిన మా బైఅత్‌ను తీసుకొని వాటికి బదులుగా వారి వద్ద ఉన్న ఆధ్యాత్మిక పరిజ్ఞానమును, పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను ఆకాశ శుభములను మాకు ఇవ్వండి. నేను ఎవరిని బాధించాలని చూడడం లేదు. మన దైవవాణులను పొందు మిత్రుడు ఒక సమావేశంలో కేవలం ఇఖ్లాస్ అధ్యాయపు వాస్తవాలను, విశ్లేషణలను ప్రస్తావించినచో వాటిని వేల రెట్లు అధికముగా, వివరణాత్మకముగా మేము ప్రస్తావించనిచో మేము వారి శిష్యరికంను స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నాము. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 498).

మరల వారిట్లు తెల్పిరి. నేను ప్రమాణం చేసి చెబుతున్నాను. మన మిత్రులు ఫాజిల్ మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ ఉపన్యసించునప్పుడు ఖుర్‌ఆన్ మజీద్ విజ్ఞానమును, వివేకములను ప్రస్తావిస్తుంటారు. వాటిలో నుండి వెయ్యివ వంతు కూడ నా పూర్వ మిత్రుడు ప్రస్తావించలేదని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 500)

మరల వారిట్లనిరి. మన జమాఅత్‌లో, నా హస్తములపై బైఅత్ చేసిన వారిలో ఒక గొప్ప విద్యావంతుడు, మేథావి గలడు. వారు మౌల్వీ హకీం హాఫిజ్ హాజి హరమైన్ నూరొద్దీన్ గారు. వారు ప్రపంచములో ఉన్నటువంటి ఖుర్‌ఆన్ విశ్లేషణలను తమ గ్రంథాలయంలో పొందుపర్చుకున్నారు. అదే విధముగా వారి మేథస్సులో కూడ అపారమైన ఖుర్‌ఆన్ విజ్ఞానం గలదు. ఒకవేళ నేను మీ బైఅత్ చేయాలని ప్రాధన్యత నిచ్చుచున్నచో ముందుగా వారికి ఖుర్‌ఆన్‌లోని ఒక భాగాన్ని వివేకవంతముగా వారికి నేర్పించుము. ఇతర దైవవాణులను పొందు వారిని వీడి నా బైఅత్ చేయుటకు వీరు పిచ్చివారు కారు." (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 500).

మరల వారిట్లనిరి. ఒకవేళ వారు తమ దైవవాణుల శక్తితో ముందుగా మౌల్వీగారి ముందు ఖుర్‌ఆన్ ప్రజ్ఞాశీలురని నిరూపించుకొని, తన అద్భుతాలను ప్రదర్శించి ఖుర్‌ఆన్ ప్రేమికుడైన నూరొద్దీన్ బైఅత్ తీసుకున్నచో నేను నా జమాఅత్ సభ్యులందరు మీ కొరకు అంకితమైపోతాము. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 501).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. ధార్మిక, ఖుర్‌ఆన్ విజ్ఞాన వివేకములను, అంతర్యములను నేను రచించినంత మాధుర్యముగా, స్పష్టముగా మరొకరు రచించలేరు. ఒకవేళ ఒక ప్రపంచమే నాకు వ్యతిరేకముగా ఈ పోటీలో పాల్గొన్నచో నన్నే విజేయుడిగా పొందును. ప్రజలందరు నాకు వ్యతిరేకముగా నిలచినను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నా పల్లమే భారముగా ఉండును. (అయ్యామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 407).

వ ఆఖరిద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD**

**Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

# అల్లాహ్ వైపు ఆహ్వానితుని వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరితము

**అనువాదం :** అల్లాహ్‌వైపు ఆహ్వానించు, సత్కార్యములు చేయువానికంటే ఉత్తముడు ఎవడు కలడు ? మరియు నేను విధేయులలోని వాడనని అనును. మంచి, చెడు సమానము కాలేవు. నీవు చెడుకు ఉన్నత ప్రవర్తనతో సమాధానమునిమ్ము. తద్వారా ఆ వ్యక్తి, మీ మధ్య గల శత్రుత్వం మాయమై స్నేహితునిగా మారును. (హామీమ్ సజ్దాహ్ 34-36)

(బాధింపబడిననూ) ఈ విధమైన ప్రవర్తన సహన శీలురకు, దైవ కారుణ్యాన్ని పొందిన వారికే ఇది సాధ్యమగును.

అనగా ! నేడు ప్రతీ ఒక్కరిని ఆహ్వానించుటయే మన కార్యము. కావున సత్ స్వభావము కలవారే మోక్షమును పొందును.

గౌరవనీయులైన సభాధ్యక్షులు, శ్రోతలారా ! నేటి ఈ మహాసభలో నా ఉపన్యాస శీర్షిక ఏమనగా "అల్లాహ్‌వైపు ఆహ్వానితుని వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) చరితము"

అల్లాహ్ తాలా ప్రవక్తలను ప్రపంచములో దైవ ఏకత్వ స్థాపనకే అవతరింపజేయును. వారందరూ ప్రజలను ఒకే ఆరాధకునివైపు ఆహ్వానించి మీ దైవం ఒకే దైవమని, ఆయననే ఆరాధించి, ఆయన శక్తులను విశ్వసించమని బోధిస్తారు. మన యజమాని, మార్గదర్శి హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) ఏ స్ఫూర్తి, అంకితభావం, చిత్తశుద్ధితో అల్లాహ్ వైపు ఆహ్వాన మహోన్నత కార్యాన్ని నిర్వర్తించినారు. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) సత్యప్రేమి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఈ మహోన్నత లక్ష్యాన్ని పూరించుటకే అవతరించిరి. వారు కూడా తమ యజమాని (స) వలె అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యాన్ని అద్భుతంగా నెరవేర్చినారు. ఈ కార్యములలోనే తమ జీవితపు చరమాంకం వరకు నిమగ్నమైయున్నారు. తమ రచనల ఉపన్యాసాల, ఉపదేశాల ద్వారా సత్య దైవ విజ్ఞానపు నదిని ప్రవహింపచేసి దైవ ప్రాణులను బహుదైవారాధన, పాపము నుండి విముక్తుల్ని చేసి, సత్య విశ్వాస నిధిని ఇచ్చినారు. మరియు దైవాజ్ఞతో ఈ కార్యాన్ని పరిపూర్ణంగా నిర్వర్తించు మహోన్నతమైన జమాత్‌ను స్థాపించిరి. అల్లాహ్‌వైపు ఆహ్వానించుటయే దీని ముఖ్య విధి.

వారి అవతరణ సమయంలో ప్రపంచము "జహరల్ ఫసాది ఫిల్‌బర్రి వల్ బహర్" అను దృశ్యమును చూపుతున్నది. ఇస్లాం నావ నడి సముద్రములో చిక్కుకుని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. ఈ పరిస్థితుల్లో ఇస్లాం దీన స్థితిని గూర్చి వారి ఆవేదనను ఈ క్రింది పద్యముతో అర్థము చేసుకోవచ్చును.

ఆ ఆవేదన, కలతలే వారిని ఇస్లాం విజయానికై రాత్రులలో అల్లాహ్ ఆస్థానములో మోకరిల్లుటకు ప్రేరేపించెను.

అనగా ! నేను ముహమ్మద్ (స.అ.స) ధర్మ దీన స్థితిని చూడలేను. ఓ నా పరిపాలకుడా నన్ను విజయుడ్ని, సఫలీకృతుడిని చేయుము. ఈ ఆవేదనావస్థలోనే వారు అల్లాహ్‌తో దుఆలు చేయుచూ ప్రచారపు మహోన్నత కార్యాన్ని ప్రారంభించి జీవిత చరమాంకం వరకు కొనసాగించిరి. ఈ ప్రపంచానికి ఆశావహ జీవితాన్ని తెలుపుతూ ఇట్లు సెలవిచ్చిరి : "ఖుదా తాలా ప్రపంచాన్ని ఈ యుగములో అంధకారములో చూచి, సోమరితనం, అవిశ్వాసం, బహుదైవారాధనలో మునిగియుండుటను గమనించి, విశ్వాసము, సత్యము, దైవభీతి, ఉన్నత ప్రవర్తన అంతమగుటను గమనించి నన్ను పంపెను. ఆయన మరలా ప్రపంచములో విజ్ఞాన, ఆచరణ, నైతిక, విశ్వాస సత్యాన్ని స్థాపించుటకై నన్ను అవతరింపజేసెను".

మరలా ఇట్లు తెలిపిరి : "అల్లాహ్ తాలా భూమిపై వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న యూరప్ లేదా ఆసియా పవిత్ర స్వభావము గల ఆత్మలన్నిటిని ఏకత్వ వాదంవైపు పిలిచి తన దాసులను ఒకే ధర్మముపై ఏకం చేయదలిచాడు".

కావున వారు (అ) దైవాజ్ఞతో మార్గభ్రష్టులందరినీ ఏకత్వ ఆస్థానమువైపు ఆహ్వానించిరి. ఈ విషయాన్నే తమరు ఇట్లు తెలిపిరి : "నా సానుభూతికి ముఖ్యోద్దేశం ఏమనగా - నేను ఒక బంగారు గని పొందినాను. నాకు వజ్రముల నిధి జాడ తెలిసినది. అదృష్టవశాత్తు ఆ నిధిలో నాకు ఒక ప్రకాశపు, అమూల్యమైన వైఢూర్యము లభించింది. అది ఎంతటి అమూల్యమైనదనగా దానిని నా ఈ ప్రపంచ సహోదరులందరికీ పంచిననూ ప్రపంచములో నేడు ఎవరి వద్దనైతే అత్యధిక బంగారము కలదో వానికంటే కూడా వీరు ధనికులగుదురు. ఆ వైఢూర్యము ఏమిటి ? సత్యదైవం. ఇంత గొప్ప నిధిని పొందిన నేను నా సహోదరులను దీని నుండి దూరముంచుట భావ్యమేనా ? వీరి అంధకారము, విపత్కర పరిస్థితిపై నా ప్రాణం ఆవేదన చెందుతున్నది. ఆకాశ ధనముతో వీరి ఇల్లు నిండాలని నేను ఆకాంక్షిస్తున్నాను. మరియు సత్యము, విశ్వసనీయత ఆభరణాలతో వీరి ఒడులు పూరింపబడాలని తలుస్తున్నాను. ప్రతీ ప్రాణి తన తోటి ప్రాణుల పట్ల సానుభూతిని కలిగియుండును. కావున అల్లాహ్ వైపు ఆహ్వానించువారు ప్రాణుల పట్ల అత్యధికమైన సానుభూతిని కనబర్చుట సాధరణమే. అందుకే నేను మానవులను అత్యధికంగా ప్రేమిస్తున్నాను" (అర్బయీన్ నెం.1)

ఇంకనూ ఇట్లు తెలిపిరి : "తనకంటూ ఒక దైవం కలదని తెలుసుకోని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. ఆయనే సర్వాధికారి. మన ఖుదాయే మన స్వర్గము. మన అత్యున్నత అనుభూతులన్నీ ఆయనలోనే కలవు. ఎందుకనగా మేము ఆయనను దర్శించినాము. ప్రతీ సౌందర్యాన్ని ఆయనలోనే పొందినాము. ఈ ధనాన్ని సంపాదించుటకు జీవితాన్నే వెచ్చించవలసి వస్తున్నది. ఈ మాణిక్యము కొనదగినదే. అయితే తనను తానే కోల్పోవలసి వచ్చును. ఓ దీనులారా ! మీరీ చెలిమెను చేరండి. అది మీ దాహాన్ని తీరుస్తుంది. ఇది జీవనపు చెలిమా ? మిమ్ము రక్షిస్తుంది. నేనేం చేయను. ఈ శుభవార్తను ఎట్లు మీ హృదయాలలో నిలపను ? ప్రజలు వినుటకు ఏ ఢంకా మోగించి ఇదిగో ఈయనే మీ దేవుడని తెలుపను ? వీరి చెవులు వినుటకు ఏ మందుతో వైద్యము చేయను ?" (రూహానీ ఖజాయిన్ సంపుటి 19, కిష్తీనూహ్ పుట 21, 22).

హుజూర్ (అ.స) ఇస్లాంలోకి వైభవంగా ఆహ్వానిస్తూ ఇట్లు తెలిపిరి :- "నా చేతిలో ఒక జ్యోతి కలదు. నా వద్దకు వచ్చు వ్యక్తి తప్పక ఆ జ్యోతి నుండి లాభాన్ని పొందును. ఎవరైతే సందేహం, సంశయంతో దూరంగా వెళతారో వారు అంధకారంలో పడవేయబడతారు. నేను ఈ కాలపు ఆశ్రయ స్థానాన్ని. నన్ను చేరువారు దొంగల, దోపిడీదారుల, క్రూర మృగాలతో రక్షింపబడతారు. కానీ నా ఆశ్రయం నుండి దూరముండువారికి ప్రతీచోట మరణం పొంచి ఉంది. వారి శవాలకు కూడా రక్షణ లేదు" (రూహానీ ఖజాయిన్ సంపుటి 3, ఫతహ్ ఇస్లామ్ పుట 34)

అనగా ! స్వచ్ఛత, సత్యముతో నావైపు వచ్చుటలోనే మీకు రక్షణ కలదు. అన్ని వైపులా క్రూరమృగాలే కలవు. నేను మాత్రమే ఆశ్రయ స్థానాన్ని.

శ్రోతలారా ! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)కు అల్లాహ్ వైపు ఆహ్వాన కార్య ప్రయాసను అంచనా వేయుట సాధ్యము కాదు. వారి ప్రతి అణువులోనూ ప్రచారము ఉత్సాహము కలదు. ఇది వారి ప్రతి అక్షర, జీవిత ప్రతి అణువులోను కన్పించును.

వారి (అ) పెద్ద కుమారుడు మీర్జా సుల్తాన్ అహ్మద్ ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ (అ)కు బహు దైవారాధనకు వ్యతిరేకంగా గల ఉత్సాహాన్ని ఒకవైపు మరియు ప్రపంచమంతటి ఉత్సాహాన్ని ఒకవైపు ఉంచి తూకము వేసినచో హజ్రత్ (అ.స) గారి ఉత్సాహమే హెచ్చుగా ఉండును. (తారీఖే

అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 114, 115)

మరోచోట ఆవేదనతో హుజూర్ (అ) ఇలా తెలిపిరి : "మా వశమునున్నచో అల్లాహ్ సత్య ధర్మాన్ని వ్యాపింపజేయుటకై ఫకీరుల వలె ప్రతీ ఇల్లు తిరిగి ప్రపంచంలో వ్యాపించిన, వినాశనకర బహు దైవారాధన, అవిశ్వాసం నుండి ప్రజలను రక్షించెదము. అల్లాహ్ తాలా నాకు ఆంగ్ల భాషనే నేర్పినచో నేను స్వయంగా వెళ్ళి ప్రచారం చేస్తూ దానిలోనే జీవితాంతం నిమగ్నమగుదును" (మల్ఫుజాత్ సంపుటి 3, పుట 291, 292)

నా ఉపన్యాసపు ప్రారంభంలో పఠించిన ఆయత్ వెలుగులో సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) పవిత్ర జీవితాన్ని పరిశీలించినచో వారు జాతి, ధర్మం, తెగల తారతమ్యం లేకుండా ప్రతీ ధర్మ వాసులకు సర్వ జాతులకు ప్రచారం చేసి సత్ సందేశాన్ని స్పష్టంగా చేరవేసినారని తెలుస్తుంది. మరియు వారు అత్యంత ప్రేమాభిమానంతో వివేక విజ్ఞానంతో సహనము ఓర్పుతో ప్రతి విరోధికి సమాధానమునిచ్చారు. కావున సందర్భోచితముగా వారి పవిత్ర జీవితం ఆధారంగా అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యముల సంఘటనలను ప్రవేశపెట్టెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) 1891లో లుధియానాలో ఉండగా అక్కడ తీవ్రమైన వ్యతిరేకత ఉండేది. ఈ విపత్కర పరిస్థితుల్లోనూ దైవదూతలు సత్ స్వభావులను దైవ నియమితుని జమాత్లోకి తీసుకొస్తుండిరి. ఆ సమయములో అహ్మదియేతరులు మౌల్వీ గులామ్ నబీ సాహెబ్ అను ప్రముఖ పండితున్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో చర్చించుటకై పోటీగా నిలిపిరి. మౌల్వీ సాహెబ్ లోపలికి వెళ్ళి "తవప్పా" భాగంపై చర్చిస్తుండగానే వారి ఆలోచనలో అద్భుతమైన మార్పు వచ్చింది. శత్రువు ప్రాణ మిత్రుడైనాడు. కాని బయట వేలమంది ఇక మీర్జా పట్టుబడ్డాడని "తౌబాహ్" చేయవలసినదేనని సంతోషముతో నిరీక్షిస్తున్నారు. కానీ మౌల్వీ సాహెబ్ బయటకు ఇలా తన సందేశాన్ని పంపిరి : "నేను సత్యాన్ని గ్రహించినాను. మీతో నాకు సంబంధము లేదు. ఒకవేళ మీరు రక్షింపబడాలన్నచో ఈ ఇమామ్ను విశ్వసించి విధేయులు కండి .... ఈ గులామ్ నబీ (ప్రవక్త విధేయుడు) వీరిని ఎట్లు వదలగలడు ? వీరే మసీహ్ మౌవూద్ మరియు ఇమామ్ మెహ్దీ"(తజ్కిరతుల్ మహ్దీ మొఅల్లిఫ్ పీర్ సిరాజుల్ హక్ నోమానీ (ర) పుట 138, 139)

హజ్రత్ యాకూబ్ అలీ సాహెబ్ ఇర్ఫానీ (ర) తన పుస్తకం హయాత్ అహ్మద్లో ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స), లాలా మలావామిల్ల సంభాషణ, సమావేశాలలో ఇస్లాం ప్రచారమే ముఖ్య ఎజెండాగా ఉండేది. వారు (అ) తన మొట్టమొదటి పరిచయంలోనే ఇస్లాం ప్రచారాన్ని ప్రారంభించిరి. లాలా మలావామిల్ ఇలా తెలిపిరి : ముసల్మానులు ఇషా నమాజ్కు ముందు ఎవరికైనా ఇస్లాం ప్రచారం చేయుట విధియోమోనని నేను భావించాను. ఎందుకనగా మీర్జా సాహెబ్ నమాజ్కు ముందు ఈ విధిని తప్పనిసరిగా చేసేవారు". (హయాత్ అహ్మద్ అజ్యాకూబ్ అలీ ఇర్ఫానీ (ర) సంపుటి 1, భాగం 2, పుట 149).

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పత్రికలలో వ్యాసాల ప్రచురణ, పద్య రచనల, ఉత్తరాల, ప్రకటనల ద్వారా మరియు 80కి పైగా పుస్తక రచనల ద్వారా అల్లాహ్ వైపు ఆహ్వాన అద్భుత కార్యాన్ని నిర్వర్తించినారు.

హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా తెలిపిరి. "వేసవి కాలంలో ఒకసారి హజ్రత్ (అ) సాహెబ్ గారి గదిలో కొందరు యువకులు ఉండగా కీ॥శే॥ మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ (ర.జి) గదిలో చాలా వేడిగా ఉంది. ఫ్యాన్ పెట్టాలని విన్నవించారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి : ఫ్యాన్ పెట్టించవచ్చు. కానీ చల్లని గాలి వల్ల నిద్రలోకి జారుకున్నచో ఈ వ్యాసం ఎలా పూర్తవుతుంది.

అనగా ! కష్టనష్టాలలోనూ, సుఖదుఖాలలోనూ ఇస్లాం ఆహ్వాన కార్యము ఆగరాదు.

శ్రోతలారా ! ప్రపంచమంతా ఇస్లాం ప్రచారం చేయాలని, ఈ దేశంలోనూ ఏకత్వ వాద ప్రచురణ జరగాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) హృదయపూర్వకంగా కాంక్షించారు. హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా పేర్కొన్నారు : ఒకమారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో ఒక గదిలో ఉండగా హుజూర్ ఒక పుస్తక రచనలో నిమగ్నమై ఉన్నారు. అప్పుడు ఒక వ్యక్తి గట్టిగా తలుపును తట్టినాడు. వారు (అ) నాతో ఎవరో, ఎందుకు వచ్చారో కనుక్కోమన్నారు. నేను తలుపు తెరవగానే తలుపు తట్టువారు మౌల్వీ సయ్యద్ అహసన్ అమ్రోహి పంపినారని, తాను ఈ రోజు ఒక అహ్మదియ్యేతర మౌల్వీని వాదనలో ఓడించానను శుభవార్తను హుజూర్కు అందించుటకు పంపినారని తెలిపిరి. హజ్రత్ ముఫ్తీ సాహెబ్ ఈ విషయాన్ని హుజూర్కు విన్నవించగా వారు నవ్వుతు ఇలా అన్నారు. వారి తలుపు తట్టు విధానం, విజయ ప్రకటనతో యూరప్ అంతా ముసల్మాను అయినదా అని నేను భావించితిని.

అమెరికాలో వారి హయాంలోనే అలెగ్జాండర్ రసెల్ వెబ్ సాహెబ్ మొట్టమొదట ఇస్లాం స్వీకరించిరి. అనంతరం ఇస్లాం శత్రువు అలెగ్జాండర్ డూయి, అతని సంస్థ వినాశన సంకేతం నవ ప్రపంచానికి వీరిని సుపరిచితులను చేసింది. హుజూర్ రచనల ఆంగ్ల అనువాదం రియ్యూయు ఆఫ్ రిలీజన్స్ ద్వారా వారి జీవితములోనే తూర్పు, పడమర దేశాలకు అందినాయి. వీటి పట్ల ప్రపంచ మేధావులు, వివేకవంతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రష్యా సంస్కర్త కోంట్ టాల్స్టాయ్ 29 జూన్, 1903లో ఒక పుస్తకం వ్రాసిరి. అందులో వీరి వ్యాసాలలో అద్భుతమైన సత్యాధారిత ఆలోచనలు వ్యక్తం చేయబడ్డాయి అని అంగీకరించిరి.

1893లో సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) దైవ వాణి సహాయంతో స్పష్టమైన అరబీలో "అత్తబ్లీఘ్" అను ఉత్తరం వ్రాసిరి. దీని ద్వారా భారతదేశము, అరబ్, ఇరాన్, టర్కీ, మిసర్ మరియు ఇతర దేశాల గురువత్వము, పీఠాధిపతులు, తపస్వీలకు, సూఫీలకు, మఠాధిపతులకు సత్ సందేశాన్ని పంపినారు. అత్తబ్లీఘ్ను గూర్చి ఒక అరబ్ పండితులు ఇలా అన్నారు. దీనిని చదివి పొందిన అనుభూతి వల్ల తలక్రిందులుగానే ఖాదియాన్ రావాలనుకున్నాను. ప్రముఖ పండితుడు సయ్యద్ ముహమ్మద్ షామీ దీనిని చదవగానే ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణము ఇటువంటి వాక్యములు అరబ్ వారు వ్రాయలేరు. వారు తుదకు దీని ప్రభావంతోనే బైఅత్ చేసినారు.

వారు (అ) అల్లాహ్ వద్దకు హృదయభారం, ఆవేదనతో పిలుచుట వల్ల పవిత్ర ఆత్మలు వారి వద్దకు లాక్కు రాబడ్డాయి. చెట్టు తన ఫలాలతో గుర్తించబడుతుంది. ప్రచార ప్రయత్నం వల్ల వారికి అల్లాహ్ తాలా ఈ ముఖ్య విధిని నిర్వర్తించుటకై తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తూ తుదకు ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడని త్యాగధనులను ప్రసాదించినాడు. కాబూల్ భూమిపై హజ్రత్ సాహెబ్జాదా అబ్దుల్ లతీఫ్ (ర.జి) గారి గొప్ప సహనం, వీరత్వంతో తన రక్తాన్నిచ్చి విశ్వసనీయతను ప్రదర్శించినారు.

హజ్రత్ హాఫిజ్ మౌల్వీ నూరుద్దీన్ భేర్వీ (ర.జి) హుజూర్ (అ) గారు ఇలా వ్రాసిరి. "మీరు అనుమతించినచో నేను ఉద్యోగానికి రాజీనామా చేసి రాత్రింబవళ్ళు మీ సేవలోనే ఉంటాను. లేదా మీరాజ్ఞాపించినచో ఈ బంధాన్ని తెంచుకుని ప్రజలను సత్య ధర్మంవైపు ఆహ్వానించుటకు ప్రపంచంలో తిరుగుతూ ఆ మార్గములోనే నా ప్రాణాన్ని సైతం ఇచ్చెదను.

(ఫతహ్ ఇస్లాం పేజీ నెం.36)

అల్లాహ్ తాలా అనుగ్రహాలను ప్రస్తావిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి. "నేను చిరు విత్తనములా నాటబడినాను. తర్వాత వేల కాళ్ళ క్రింద నలుపబడ్డాను. జడిగాల్పులు, తుఫానులు వచ్చినాయి. ఒక వరదలా నా ఈ చిరు విత్తనాన్ని నాశనం చేయుటకు వచ్చినను ఈ ఆపదలన్నిటి నుండి నేను రక్షింపబడతానని ఎవరు భావిస్తారు. అల్లాహ్ దయ వలన ఈ విత్తనం వృధా కాలేదు. పెరిగి పెద్దదై నేడు ఒక మహా వృక్షమైనది. దీని క్రింద లక్షలమంది సేద తీరుతున్నారు.

అల్లాహ్ దయవల్ల నేడు 212 దేశాలలో ఈ వృక్షపు శాఖలు విస్తరించినాయి.

మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి తన పుస్తకములో మరియు మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్ నా గూర్చి ఒకవేళ ఇతడు అసత్యుడైనచో మనకంటే ముందే మరణించును, ఇతడు మనకన్న ముందు తప్పక మరణించును, ఎందుకనగా ఇతడు అసత్యుడని ఖచ్చితమైన తీర్పును వెల్లడించారు. కాని వారు తమ పుస్తకాలను ప్రచురించి వ్యాపింపజేయగా వారే త్వరగా మరణించారు. అలావారి మరణమే ఎవరు అసత్యులెవరో తీర్మానం చేసింది. అయినా కూడ ఈ ప్రజలు గుణపాఠంను నెర్చుకోవడం లేదు. లఖూఖేకు చెందిన మోహియొద్దీన్ నా మరణంను గూర్చి దైవవాణిని ప్రచురించెను, కాని త్వరలోనే అతడే మరణించెను. ఇదొక గొప్ప నిదర్శనం కాదా!. మౌల్వీ ఇస్మాయిల్ ప్రచురించెను, మరణించెను. మౌల్వీ గులాం దస్తఘీర్ తన పుస్తకములో అతని మరణం కన్న ముందే నేను మరణించెదనని ఎంతో గొప్పగా ప్రచురించాడు, కాని చివరికి అతడే ముందుగా మరణించాడు. ఫాద్రి హమీదుల్లాహ్ పేషావరి నా మరణంను గూర్చి 10 నెలల వ్యవధిని ప్రకటిస్తూ భవిష్యవాణి చేసి ప్రచురించెను, అతడే మరణించెను. లేఖ్రామ్ నా మరణంను గూర్చి మూడు సంవత్సరాల వ్యవదిని ప్రకటించాడు, అతడే మరణించాడు."
(తోహ్ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 45)

**మసీహ్ మౌవూద్ మరణించాలని దుఆ చేసిన వారి మెడకే మరణం చుట్టుకొంది.**

" ప్రవక్త (స) కాలం తరువాత నా శత్రువులకు కాకుండా మరే దైవజనుని, ఏ సత్యప్రియుని వ్యతిరేకులకు ఇంతటి స్పష్టమైన అపజయం, అవమానం లభించినట్లు నేను ఏమాత్రం నమ్మలేను. వారు నా ప్రతిష్టను భంగపర్చుటకు దాడి చేయగా వారే అప్రతిష్టకు గురైనారు. నా ప్రాణాలపై దాడి చేస్తూ అతని సత్యఅసత్యాల ప్రమాణికం వారి కన్న ముందు నేను మరణించడాన్నే ప్రకటించారు, కాని వారే ముందుగా మృత్యువాత పడ్డారు. మౌల్వీ గులాం దస్తఘీర్ పుస్తకం చాలా కాలం క్రితమే ప్రచురించబడింది. అతడు ఎంతటి సహసంతో వ్రాసాడో చూడండి. మా ఇరువురిలో అసత్యవంతుడు ముందుగా మరణించును. కాని అతడే ముందుగా మరణించెను. దీని ద్వారా తెలియునదేమనగా, నా మరణంను ఆశించు వారు, అల్లాహ్‌తాలాతో మా ఇరువురిలో అసత్యవంతునికి ముందుగా మరణ మివ్వమని దుఆ చేసిరి. ఫలితముగా వారే ముందుగా మరణించిరి. ఇలా ఒకరు ఇద్దరు కాదు ఏకంగా ఐదుగురు ఇలా చేశారు. చివరికి ఈ ప్రపంచమును వీడి వెళ్ళారు." (తోహ్ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 46)

**ఒక ప్రపంచాన్ని బానిస వలే అంకితం చేసెను. భూమంచుల వరకు కీర్తిని ప్రసాదించెను.**

అందరి కన్న ముందు మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్ నన్ను వ్యతిరేకిస్తూ మాలో అసత్యవంతుడు ముందుగా మరణించునని ప్రకటించెను. బహుశా అతడు మరణించి 10 సంవత్సరాలు గడిచి ఉంటాయనే వాస్తవం మీకు తెలిసె ఉంటుంది. మట్టిలో ఇప్పుడు అతని ఎముకలు కూడ దొరకవు. ఆ తరువాత పంజాబ్‌లో మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి వ్యతిరేకించెను. తనకు తాను గొప్పవాడినని భావించెను. అతడు కూడ తన పుస్తకములో నన్ను వ్యతిరేకిస్తూ మాలో అసత్యవంతుడు ముందుగా మరణించునని ప్రకటించెను. గులాం దస్తఘీర్ మరణించి చాలా సంవత్సరాలు అవుతుంది. ఆ పుస్తకం ప్రచురించబడింది. అదే విధముగా మౌల్వీ రషీద్ అహ్మద్ గంగూయి వ్యతిరేకించెను. నాకు వ్యతిరేకముగా ఒక ప్రకటనను ప్రచురించెను. అసత్యున్ని శపించెను. కొన్ని రోజులకే అంధుడైనాడు. వారిని చూసి గుణపాఠం నేర్చుకొండి. ఆ తరువాత లఖూఖేకు చెందిన మౌల్వీ గులాం మోహియొద్దీన్ వ్యతిరేకించుటకు నిలబడెను. అతడు కూడ ఇలాంటి దైవవాణిని ప్రచురించెను, చివరికి అతడే తొందరగా ఈ ప్రపంచము నుండి కనుమరుగయ్యేను. ఆ తరువాత అబ్దుల్ హఖ్ ఘజన్వి వ్యతిరేకించెను. తనకు పోటిగా ముబాహిలా చేస్తూ అసత్యున్ని దేవుడు శపించుగాకా! శుభములన్నింటి నుండి దూరం చేయును గాకా! ప్రపంచీకులలో అతనికి ఎలాంటి ఆమోదవు సంకేతములే ఉండకపోవును గాకా!, అని దుఆ చేసెను. ఆ దుఆల ఫలితము ఎలా ఉండెనో, ఇప్పుడు అతడు ఏ స్థితిలో ఉన్నాడో, మేము ఏ స్థాయిలో ఉన్నామో మీరు చూసే ఉంటారు. ఆ ముబాహిలా తరువాత అల్లాహ్ తాలా అన్ని రంగాలలో నాకే ప్రగతిని నొసెంగెను. ఆకాశం నుండి, భూమండలం నుండి గొప్పగొప్ప సంకేతాలను ప్రదర్శించెను. ఒక ప్రపంచాన్నే నావైపు మళ్ళించెను. ముబాహిల జరిగిన సమయంలో కేవలం 40 మంది మిత్రులే నాతో ఉండేవారు. నేడు ఆ మిత్రుల సంఖ్య 70వేలకు చేరింది. నేటి వరకు 2 లక్షల పైబడి ఆర్థిక విజయాలను సాధించాను. ఒక ప్రపంచాన్ని బానిసవలే అంకితం చేసెను. భూమంచుల వరకు నాకు కీర్తిని ప్రసాదించెను. ముందుగా ఖాదియాన్ రమ్ము. అభిమానుల సైన్యం ఏ విధముగా ఇక్కడ గూడారాలను వేసుకొని ఉందో చూడండి. ఆ తరువాత అమృతసర్‌లో అబ్దుల్ హఖ్ ఘజన్వీని ఏ కొట్టు వద్దనో, రోడ్డుపైనో ఏ స్థితిలో నడుస్తున్నడో చూడండి. అప్పుడు వాస్తవం తెలుస్తుంది. దేవుని శక్తి ఎంతో స్పష్టముగా నాకు సహకరించుటకు ఆకాశం నుండి దిగివస్తుంది. కాని వీరు మాత్రం గుర్తు పట్టడం లేదు. ఎంతటి విచారకరం!.
(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 409).

**ఒకవేళ వెయ్యిమంది మౌల్వీలు మసీహ్ మౌవూద్ మరణం కొరకు దుఆ చేసినను, వారందరు నాశనమై పోవుదురు.**

" నా అద్భుతాల వెలువడికి నా శత్రువులలో కొందరు కారకులైనారు. వారు నన్ను తమ వ్యతిరేకిగా భావించి, మాలో అసత్యుడు ముందుగా మరణించాలని దుఆ చేశారు. నేను తెల్పినట్లు మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి, మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్, అదే విధముగా అసత్యున్ని శపించిన వారిలో ముహమ్మద్ హుస్సేన్ గలదు. ఆ తరువాత వారందరు మరణించారు. ఒకవేళ వెయ్యి మంది మౌల్వీలు నన్ను తమ ప్రత్యర్థిగా భావించి, మాలో అసత్యుడు అందరికన్న ముందు మరణించాలని దుఆ చేసినచో తప్పకుండా ఆ మౌల్వీల బృందం మరణించునని గుర్తుంచుకోగలరు. వీరందరు మరణించారు. గర్వితుడైన ఏ మౌల్వీకైన ఈ అద్భుతంలో ఏమైన సంశయం గలదా?."
(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 466).

**ఈ పరంపరకు చెందిన వేలాది శత్రువులు ప్లేగ్ వ్యాదితో మరణించిరి.**

"బహుశా 9 సంవత్సరాలవుతుంది. సిర్రుల్ ఖిలాఫ పుస్తకంలోని 62వ పుటలో వ్యతిరేకులు వినాశనం చెందాలని, ప్లేగ్‌వ్యాది వెలువడాలని దుఆ చేయడం జరిగింది. కావున నేటి వరకు వేలాది వ్యతిరేకులు ప్లేగ్‌వ్యాది మరియు ఇతర విపత్తుల ద్వారా నాశనమైనారు. ఆ దుఆ ఇలా గలదు. "ఓనా ప్రభువా! ప్రతి దుష్టుడిని ప్లేగ్‌వ్యాదికి గురిచేయ్యి, ఏదేని విపత్తుతో నాశనంచెయ్యి, లేదా మరే విధముగానైన శిక్షించుము. బాధల నుండి నాకు విముక్తి కల్గించుము, నా శత్రువును ముక్కలు ముక్కలు చెయ్యి, మట్టిలో కలిపివెయ్యి, మట్టిలో క్రిందికి మీదికి కలుపుము." ఫలితముగా దేశంలో ప్లేగ్‌వ్యాది సోకింది. ఈ జమాఅత్‌ను వ్యతిరేకించు వేలాది శత్రువులు నాశనమైపోయారు. తరువాత సంభవించు వాటిని గూర్చి తెలియదు. కొందరు ఎన్నుకోబడిన మౌల్వీలు అంధులైనారు, మరి కొందరు చెవిటివారైనారు, మరి కొందరు పిచ్చివారైనారు, వారిలో చాలా మంది మరణించారు. ఈ దుఆ ఫలితముగా మౌల్వీ షాదీన్ పిచ్చివాడైనాడు, రషీద్ అహ్మద్ అంధుడైనాడు. ముహమ్మద్ భక్ష్ ప్లేగ్‌వ్యాదితో మరణించెను, లుధియానకు చెందిన ముగ్గురు మౌల్వీలు మరణించెను. ముహమ్మద్ హసన్, గులాం దస్తఘీర్ ఖసూరి, మోహియొద్దీన్ లఖూఖే కూడ నాశనమయ్యేను. అస్ఘర్ అలి ఒక కంటి చూపు పోయెను. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ **అఫ్ఫీర్** దుఆ పరిధిలోకి చేరెను. (నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 534). **సమాప్తం.**